వరుసగా నాలుగో ఏడాది..
వైఎస్సార్ చేయూత
మారుతున్న అక్కచెల్లెమ్మల భవిత...
రాష్ట్రవ్యాప్తంగా 26,98,931 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 5,060.49 కోట్ల ఆర్థిక సాయాన్ని అనకాపల్లి జిల్లా పిసినికాడలో నేడు బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వరుసగా నాలుగో ఏడాది..
వైఎస్సార్ చేయూత
"వైఎస్సార్ చేయూత" క్రింద నేడు అందిస్తున్న రూ. 5,060.49 కోట్లతో కలిపి ఇప్పటివరకు మన ప్రభుత్వం ఈ ఒక్క పథకం ద్వారానే అందించిన మొత్తం సాయం రూ.19,189.60 కోట్లు..
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

7-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 36 పేజీలు: 12 వెల: 6.50

ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తూ, ఈ 58 నెలల్లో మన ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న అక్కచెల్లెమ్మలకు..

వరుసగా నాలుగో ఏడాది..

# వైఎస్సార్ చేయూత

మారుతున్న అక్కచెల్లెమ్మల భవిత...



రాష్ట్రవ్యాప్తంగా మార్చి 7 నుండి 14 రోజుల పాటు పండుగ వాతావరణంలో "వైఎస్సార్ చేయూత" కార్యక్రమం..

రాష్ట్రవ్యాప్తంగా 26,98,931 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 5,060.49 కోట్ల ఆర్థిక సాయాన్ని అనకాపల్లి జిల్లా కశింకోట మండలం, పిసినికాడ లో **నేడు** బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు ఒక తోడబుట్టిన అన్నలా, తమ్ముడిలా తోడుగా ఉంటూ, వారిని చేయి పట్టుకొని నడిపిస్తూ.. ఆదాయ మార్గాలను సైతం చూపిస్తూ "వైఎస్సార్ చేయూత" ద్వారా ఏటా రూ. 18,750 చొప్పున క్రమం తప్పకుండా సాయం ..

.. వరుసగా నాలుగేళ్లలో అదే అక్కచెల్లెమ్మలకు ఒక్కొక్కరికి మొత్తం రూ. 75,000 ఆర్థిక సాయం అందించడంతో పాటు వారికి జీవనోపాధి మార్గాలను సైతం చూపిస్తూ అండగా నిలబడుతున్న మన ప్రభుత్వం..

రాష్ట్ర వ్యాప్తంగా 26,98,931 మంది అక్కచెల్లెమ్మలకు "వైఎస్సార్ చేయూత" క్రింద నేడు అందిస్తున్న రూ. 5,060.49 కోట్లతో కలిపి, ఇప్పటి వరకు 33,14,916 మంది పేద అక్కచెల్లెమ్మలకు తద్వారా దాదాపు కోటి మంది జనాభాకు మేలు కలిగిస్తూ.. మన ప్రభుత్వం ఈ ఒక్క పథకం ద్వారానే అందించిన మొత్తం సాయం రూ. 19,189.60 కోట్లు..

1

"వైఎస్సార్ చేయూత" ద్వారా పొందే డబ్బును ఉపయోగించుకోవడంలో అక్కచెల్లెమ్మలకు పూర్తి స్వేచ్ఛ ఒకవైపు ఇస్తూ దీన్ని చిన్న, మధ్య తరహా వ్యాపారాలను నడుపుకోవడానికి, మరే ఇతర అవసరాలకు లేదా జీవనోపాధి కార్యక్రమాలకు వినియోగించుకునేందుకు వారికి వెసులుబాటు కల్పిస్తూ మరోవైపు జీవనోపాధికి సంబంధించిన మార్గాలను సైతం చూపిస్తూ తోడ్పాటును కూడా అందిస్తున్న మన ప్రభుత్వం..



2

...ఇది కాక ఆసక్తి కనబరిచిన అక్కచెల్లెమ్మలకు సాంకేతిక, బ్యాంకింగ్, మార్కెటింగ్ కంపెనీలతో టైఅప్ ద్వారా సహకారం అందించి, కిరాణా షాపులు, గేదెలు, ఆవులు, మేకలు వంటి అనేక జీవనోపాధి మార్గాలను సైతం చూపిస్తూ, వ్యాపార అవకాశాలు పెంచేందుకు దిగ్గజ సంస్థలు, బ్యాంకులతో టైఅప్ చేయించి చేయూతనిస్తూ వారిని నడిపిస్తున్న మన ప్రభుత్వం..

3




కిరాణా దుకాణాలు ఏర్పాటు చేసుకున్న అక్కచెల్లెమ్మలకు ITC, HUL, P&G, RELIANCE లాంటి దిగ్గజ కంపెనీలతో టైఅప్ చేయించి మార్కెట్ రేటు కంటే తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు, మార్కెటింగ్ లో శిక్షణ ఇవ్వడంతో పాటు బ్యాంకుల నుండి రుణాలు పొందేలా అనుసంధానం చేసి, వారు రిస్క్ లేకుండా వ్యాపారం చేసుకునేలా ప్రోత్సహిస్తున్న మన ప్రభుత్వం.. తద్వారా అక్కచెల్లెమ్మలు నెలకు రూ.10,000లకు పైగా అదనపు ఆదాయం అందుకుంటున్నారు.. ఇప్పటి వరకు 1,69,018 మంది అక్కచెల్లెమ్మలు కిరాణా దుకాణాలు, 85,630 మంది వస్త్ర వ్యాపారం చేసుకోవడం ద్వారా లబ్ధి పొందుతున్నారు..

4



వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్ ఏర్పాటు ద్వారా అక్కచెల్లెమ్మలకు తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు అందించడంతో పాటు మార్కెటింగ్ లో శిక్షణ ఇచ్చి వారిని వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దుతున్న మన ప్రభుత్వం..




6

అక్కచెల్లెమ్మలకు జీవనోపాధి కల్పించడం కోసం చేయూత లబ్ధికి అదనంగా ఇప్పటికే స్త్రీనిధి, బ్యాంకుల నుండి రుణాలు పొందేలా అనుసంధానం చేసి రూ. 6,266.82 కోట్లకు పైగా రుణాలు అందించిన మన ప్రభుత్వం..

5



3,80,466 మంది అక్కచెల్లెమ్మలు ఆవులు, పాడి గేదెలు కొనుగోలు చేసుకొని లబ్ధి పొందుతున్నారు.. AMUL తో భాగస్వామ్యం ద్వారా మార్కెట్ లో పోటీ పెరిగి పాడి రైతులకు గతంలో ఇస్తున్న రేటు కన్నా లీటర్ పాలపై రూ. 10 నుండి రూ. 22 వరకు అదనపు ఆదాయం..

ఈ 58 నెలల్లో వివిధ పథకాల (DBT, Non-DBT) ద్వారా కేవలం అక్కచెల్లెమ్మలకు అందించిన లబ్ధి అక్షరాల రూ. 2,77,870 కోట్లు..

"వైఎస్సార్ చేయూత" కు సంబంధించి సహాయం, ఫిర్యాదుల కొరకు
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్

7



ఇప్పటి వరకు 1,69,018 మంది అక్కచెల్లెమ్మలు కిరాణా దుకాణాలు, 85,630 మంది వస్త్ర వ్యాపారం, 3,80,466 మంది ఆవులు, గేదెలు, 1,34,514 మంది గొర్రెలు, మేకల పెంపకం, 1,38,621 మంది కోళ్ల పెంపకం, 88,923 మంది ఆహార ఉత్పత్తులు, 3,98,422 మంది వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, 2,59,997 మంది అక్కచెల్లెమ్మలు ఇతర జీవనోపాధులు చేపట్టి మొత్తం 16,55,591 మంది అక్కచెల్లెమ్మలు వారి కుటుంబ ఆదాయాన్ని పెంపొందించుకున్నారు..

డా॥ ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు
శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి " వైఎస్సార్ చేయూత " ఆర్థిక సాయాన్ని 7 మార్చి, 2024 ఉదయం 11 గంటలకు అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం, పిసినికాడ లో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



వెలిగొండ ప్రాజెక్టును అధికారులతో కలిసి పరిశీలిస్తున్న సిఎం జగన్

# 3 జిల్లాలలకు 'వెలిగొండ' జల వరం

>> ప్రభుత్వంలో దాదాపు 11 కిలోమీటర్లు టన్నల్ పూర్తి చేసి యుద్ధప్రాతిపదికన అందించామని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమం చేపట్టినందుకు సంతోషంగా ఉందని సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఎన్నికలు ముగిశాక మళ్లీ మనము అధికారంలోకి వచ్చి రెండు మూడు నెలల్లోనే భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకుంటామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, పార్లమెంటు వైఎస్సార్సీ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్సీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్, గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు, మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు వైకాపా ఇన్‌ఛార్జి కందురు నాగార్జునరెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, పలువురు వైకాపా నాయకులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



బుధవారం బీహార్‌లోని బెత్తియాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ప్రధాని మోడీని సన్మానిస్తున్న దృశ్యం

## 12న వైఎస్సార్సీలో
# చేరనున్న ముద్రగడ

**కిర్లంపూడి / గండేపల్లి, మార్చి 6, ప్రభాతవార్త :** కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఈనెల 12వ తేదీన ముహూర్తం ఖరారు చేసినట్లు ఆయన అనుచర వర్గాలు తెలిపారు. ఈవిషయమై పలువురు వైఎస్సార్ పార్టీ ప్రముఖులు ఆయనతో ఫోన్లో చర్చించినట్లు సమాచారం. ప్రధానంగా రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సోదరుడు జక్కంపూడి గణేష్ ముద్రగడ పద్మనాభంను స్వయంగా కలిసి పార్టీ వ్యవహారాల ఇంచార్జి మిథున్ రెడ్డితో ఫోన్లో మాట్లాడించినట్లు తెలిసింది. దీనిపై ముద్రగడ మిథున్ రెడ్డితో సిఎం జగన్మోహనరెడ్డి సంప్రదింపులు జరపమన్నారా లేదా మీరే మాట్లాడుతున్నారా అని మిథున్‌రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. జగన్ రెడ్డి ఆదేశాల మేరకే వైఎస్ఆర్ పార్టీలోనికి ఆహ్వానిస్తున్నట్లు మిథున్‌రెడ్డి చెప్పారని దీనిపై ముద్రగడ సుముఖత వ్యక్తం చేసి ఈనెల 12వ తేదీన వైఎస్ఆర్ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నట్లు ఇందుకు ఆయన అనుచర వర్గాన్ని భారీ ఎత్తున పార్టీలో చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. దీంతో కాపు ఉద్యమ నేతగా పేరొందిన ముద్రగడకు కాపు నేతలు సహకరించాలా లేక జనసేన పార్టీ వైపు నిలవాలా అని పలువురు కాపులు సందేహంతో పాటు సందిగ్ధంతో ఆలోచనలో పడ్డారు. దీంతో పలువురు కాపు నేతల పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కవలె ఉంది.

కాపు నేతలు ముద్రగడకు సహకరిస్తారా లేక జనసేన పార్టీ వైపు నిలుస్తారా వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా కాపు సామాజిక వర్గానికి ముద్రగడ వైఎస్ఆర్ పార్టీ నుండి వారి చిరకాల కోరిక రిజర్వేషన్ నెరవేర్చేందుకు మాట ఇచ్చి నెరవేరుస్తారో లేక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఉమ్మడి టిడిపి, జనసేన పార్టీల మ్యానిఫెస్టోలో కాపు సామాజిక వర్గానికి రిజర్వేషన్‌పై ప్రకటన చేసి కాపులకు అండగా నిలుస్తారో లేక తమ సామాజిక వర్గానికి ఎప్పుడూ పల్లకీ మోతేనని వేచి చూస్తున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సస్పెన్షన్ కాలం తగ్గింపు

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగుల సస్పెన్షన్ కాలాన్ని తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకు ఆయా కారణాల వలన సస్పెన్షన్‌కు గురైన ఉద్యోగులకు గరిష్ట కాల పరిమితి రెండు సంవత్సరాలుగా ఉంది.ఈ గరిష్ట కాలపరిమితిని తగ్గించాలని,ఈ అంశాల్లో విచారణను తక్షణం పూర్తి చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ తాజా ఉద్యోగులు సస్పెన్షన్ కాలపరిమి తిని ఏడాదికి తగ్గించింది. ఏసీబీ,ఇతర విభాగాల విచారణ సస్పెన్షన్ కేసులపై నాలుగు నెలలకు ఒక్కసారి సమీక్ష చేయాలని పేర్కొంది,ప్రస్తుతం ఈ సమీక్ష ఆరునెలలకు ఒక సారి సమీక్ష చేస్తోంది.ఈ ఉత్తర్వులను ప్రభుత్వంఅన్నివిభాగాల అధికారయంత్రాంగాలకు, జిల్లాకలెక్టర్లు అమలుకుచర్యలుతీసుకోవాలని ఆదేశించింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:06/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 325908
2nd Prize Rs.7000/- 92065
3rd Prize Rs.3500/-
00549 21548 29160 39531 43193
43821 89311 94241 95746 95888
4th Prize Rs.200/-
1460 4146 4792 4935 6127 6674 6833
7258 7897 8742
5th Prize Rs.100/-
4157 4453 4768 4795 5729 6044 7303
7832 8962 9521
6th Prize Rs.50/-
0191 1301 2926 3868 5769 7152 8367
0204 1465 2935 3929 5783 7358 8450
0296 1497 2996 4202 5825 7470 8530
0447 1676 3183 4203 5880 7498 8561
0455 1718 3413 4210 5890 7533 8969
0508 1761 3441 4238 5959 7645 9047
0598 1976 3468 4267 6004 7801 9254
0715 2112 3514 4759 6043 7917 9732
0842 2196 3520 4829 6284 7928 9764
0991 2289 3548 4952 6598 7967 9877
1023 2333 3572 5171 6625 8016
1111 2464 3575 5306 6766 8082
1114 2482 3583 5428 6826 8131
1173 2711 3692 5495 7014 8287
1193 2739 3790 5689 7027 8340

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 266719
2nd Prize Rs.7000/- 05272
3rd Prize Rs.3500/-
02294 24289 34705 38967 43070
51890 52742 53022 56268 90335
4th Prize Rs.200/-
1168 1850 2382 2391 5206 6546 6599
7042 7722 9168
5th Prize Rs.100/-
0234 0566 0955 4533 4665 7728 7883
8000 9456 9640
6th Prize Rs.50/-
0015 1796 3632 4866 5893 7831 9104
0153 1874 3798 4944 6076 7899 9164
0180 1996 3851 5072 6132 8118 9235
0183 2013 3981 5086 6326 8177 9321
0197 2172 4089 5138 6382 8256 9505
0350 2352 4209 5315 6545 8486 9572
0520 2376 4246 5330 6741 8550 9715
0555 2608 4314 5433 6792 8570 9772
0603 2910 4467 5494 6985 8676 9799
0707 2962 4694 5664 7208 8796 9879
0835 2980 4699 5703 7257 8925
0977 3043 4709 5710 7367 8985
1286 3224 4809 5757 7398 9052
1454 3270 4829 5758 7571 9073
1587 3571 4844 5798 7662 9078

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:06/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 663352
2nd Prize Rs.7000/- 25182
3rd Prize Rs.3500/-
07747 09842 11592 13117 19826
23169 36029 41763 86695 90873
4th Prize Rs.200/-
1007 1685 1770 3779 3814 4458 4614
5595 6658 8950
5th Prize Rs.100/-
1724 2218 3020 3088 3818 4555 4562
8603 9189 9755
6th Prize Rs.50/-
0129 1581 2814 4552 6390 7971 9412
0168 1840 2915 4612 6624 8347 9524
0173 1882 2916 4744 6898 8388 9530
0202 1994 2990 4925 6952 8397 9560
0526 2043 3259 5199 7051 8484 9730
0528 2057 3262 5211 7134 8527 9738
0538 2143 3319 5256 7176 8548 9833
0556 2285 3409 5321 7220 8631 9876
0755 2333 3755 5362 7366 8732 9973
0975 2466 3782 5408 7433 8751 9983
1126 2514 3830 5428 7486 8844
1170 2547 4182 5634 7505 8940
1338 2632 4263 5697 7614 8986
1412 2689 4305 6038 7648 9005
1532 2720 4355 6121 7834 9248

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 557706
2nd Prize Rs.7000/- 51006
3rd Prize Rs.3500/-
11702 26377 29410 31520 34766
48752 60009 88584 92493 93900
4th Prize Rs.200/-
0676 0885 0927 1678 2031 2303 6014
7198 8205 9235
5th Prize Rs.100/-
0252 0299 1898 3461 3875 4527 6079
6872 7712 8255
6th Prize Rs.50/-
0229 2005 4000 5631 6695 7531 9213
0241 2036 4057 5644 6719 7565 9226
0690 2075 4164 5722 6783 7586 9253
0737 2080 4266 5798 6874 7639 9428
0822 2091 4350 5840 6923 7770 9434
0884 2219 4498 5856 6973 7791 9506
1142 2543 4517 5946 7064 7990 9685
1234 2847 4744 5992 7067 8143 9764
1318 2927 4758 6089 7129 8346 9777
1372 3043 4956 6166 7140 8424 9825
1387 3350 4959 6181 7165 8442
1399 3460 5088 6364 7231 8766
1553 3571 5427 6428 7372 8797
1583 3821 5549 6475 7468 8828
1914 3848 5554 6533 7508 8846

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:06/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 117302
2nd Prize Rs.7000/- 92929
3rd Prize Rs.3500/-
06731 13362 14864 39093 47731
54851 63173 79309 82761 92344
4th Prize Rs.200/-
2838 3915 4188 5328 6609 6720 7826
8029 8447 9769
5th Prize Rs.100/-
1042 1586 1930 3609 3873 4546 5526
6532 6944 9976
6th Prize Rs.50/-
0198 1818 3536 4810 6024 7481 9250
0210 1874 3545 4923 6033 7591 9296
0274 1922 3569 4954 6287 7662 9325
0283 2076 3602 5107 6380 8045 9353
0466 2631 3634 5184 6413 8074 9504
0531 2748 3742 5274 6417 8088 9507
0561 2830 3801 5350 6667 8530 9551
0585 2879 3972 5523 6668 8605 9691
0844 3022 4022 5615 6873 8641 9914
0901 3061 4062 5670 6897 8746 9991
1085 3110 4086 5731 6969 8784
1290 3168 4498 5759 7181 8846
1376 3175 4564 5795 7240 9053
1383 3235 4665 5847 7351 9134
1530 3357 4798 5991 7430 9208

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 479550
2nd Prize Rs.7000/- 25622
3rd Prize Rs.3500/-
12232 16371 20624 25197 27066
37857 37879 46397 52261 75156
4th Prize Rs.200/-
0216 1593 3041 4025 5119 6416 7651
7797 9483 9735
5th Prize Rs.100/-
1747 1918 2953 4702 4818 6396 7448
8022 9132 9736
6th Prize Rs.50/-
0192 1606 3905 5113 6389 7534 8433
0196 1633 4153 5389 6418 7547 8434
0259 1878 4265 5585 6455 7643 8476
0322 1955 4319 5770 6567 7738 8587
0384 1982 4333 5804 6718 7757 8608
0433 2560 4462 5890 6725 7785 8809
0564 2569 4550 5933 6731 7865 8962
0569 2598 4552 5993 6798 8061 9394
0622 2612 4573 6000 6967 8080 9580
0761 2685 4641 6022 6989 8104 9589
0762 2823 4779 6034 7147 8217
0998 2920 4915 6048 7288 8253
1061 3136 4944 6233 7383 8320
1432 3773 4981 6336 7408 8397
1447 3892 4988 6366 7504 8429

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:06/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 475814
2nd Prize Rs.7000/- 93265
3rd Prize Rs.3500/-
02114 09329 11570 26059 32025
40475 53883 65169 73293 92284
4th Prize Rs.200/-
0071 0117 1605 2970 3010 3384 3653
4137 6995 9598
5th Prize Rs.100/-
0201 0781 1702 4096 6835 7646 7692
7851 7996 9037
6th Prize Rs.50/-
0020 1868 3297 4790 5987 7512 9306
0043 1930 3539 4891 6148 7600 9325
0149 1993 3670 5032 6467 7634 9475
0459 2111 3734 5053 6469 7757 9491
0560 2127 3824 5067 6488 8227 9508
1042 2128 3865 5073 6514 8353 9617
1133 2181 4023 5190 6536 8381 9663
1178 2522 4114 5216 6564 8409 9865
1361 2537 4159 5247 6787 8497 9880
1377 2762 4216 5273 6988 8509 9889
1415 2886 4267 5376 7023 8648
1602 2954 4626 5543 7306 8682
1769 3075 4666 5611 7320 8691
1796 3237 4684 5667 7354 8993
1842 3266 4766 5718 7381 9143

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 719102
2nd Prize Rs.7000/- 71391
3rd Prize Rs.3500/-
02337 14011 14771 19807 36209
47156 52413 69500 94716 99466
4th Prize Rs.200/-
2516 2528 3348 3569 4613 5057 5674
5811 6785 8851
5th Prize Rs.100/-
0168 0827 0834 1336 3322 4513 5803
5970 6494 8054
6th Prize Rs.50/-
0192 1759 3395 4991 6914 8157 9371
0269 1765 3426 5093 6946 8235 9404
0277 1915 3433 5146 6979 8306 9456
0344 2004 3757 5558 6998 8406 9472
0373 2391 3778 5787 7011 8515 9586
0420 2397 3802 5948 7017 8562 9665
0854 2458 3886 6001 7280 8664 9728
0872 2502 3897 6386 7298 8801 9751
1002 2650 4228 6467 7373 8805 9831
1046 2666 4358 6486 7500 8901 9922
1184 2854 4429 6536 7576 9010
1340 3142 4561 6690 7584 9128
1531 3219 4738 6734 7882 9184
1686 3251 4747 6836 7963 9307
1712 3265 4955 6911 8152 9309

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:06/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 428951
2nd Prize Rs.7000/- 56529
3rd Prize Rs.3500/-
05839 20505 26941 37329 50500
60898 70029 71031 84971 98055
4th Prize Rs.200/-
1815 1845 4343 4522 5837 6548 7354
7448 7474 8597
5th Prize Rs.100/-
0382 3941 4155 4277 4426 6545 7611
8023 9347 9928
6th Prize Rs.50/-
0098 1602 2869 4051 5857 7518 9521
0176 1604 2978 4073 5903 7531 9529
0215 1618 3111 4238 5952 8070 9558
0258 1699 3179 4312 5993 8237 9561
0260 1874 3329 4374 6068 8270 9648
0334 1963 3346 4786 6171 8569 9696
0417 1983 3351 4847 6331 8730 9713
0426 2034 3390 4899 6674 8857 9767
0595 2141 3402 5003 6708 9071 9782
0801 2162 3657 5170 6830 9083 9949
1029 2204 3750 5180 6853 9276
1072 2309 3760 5321 7000 9284
1154 2344 3819 5544 7138 9316
1293 2498 4009 5600 7186 9337
1457 2561 4038 5844 7423 9407

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 934370
2nd Prize Rs.7000/- 64428
3rd Prize Rs.3500/-
05666 14885 15630 16612 23642
26584 38577 68105 68302 87150
4th Prize Rs.200/-
0510 0565 2351 2870 3506 5538 5774
7075 7431 8267
5th Prize Rs.100/-
3311 3993 4494 4597 5532 6442 7178
8632 9761 9855
6th Prize Rs.50/-
0000 1289 3662 4810 6215 7619 9366
0097 1425 3675 5244 6383 7635 9369
0173 1640 3992 5466 6475 7643 9375
0327 1684 4009 5561 6518 7877 9484
0338 1815 4032 5609 6588 8075 9493
0443 1917 4041 5621 6593 8077 9614
0479 2027 4076 5679 6666 8377 9641
0595 2093 4232 5720 6904 8461 9802
0604 2322 4344 5919 7020 8489 9804
0770 2382 4377 5990 7156 8563 9972
1011 2484 4404 6058 7275 8851
1089 2606 4434 6086 7544 8864
1130 2736 4442 6124 7586 8977
1137 2860 4561 6131 7598 9017
1178 2869 4579 6193 7601 9132

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:06/03/24

SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 971547
2nd Prize Rs.7000/- 93910
3rd Prize Rs.3500/-
14524 25822 47216 58610 69485
71115 71972 82589 82734 93471
4th Prize Rs.200/-
0030 0886 2643 2848 3030 3768 7133
7234 8782 9915
5th Prize Rs.100/-
0633 0846 3625 3934 4453 4619 5881
6417 6635 7309
6th Prize Rs.50/-
0042 1152 3265 4525 5800 6907 8940
0084 1402 3286 4546 5809 7038 9077
0245 1495 3431 4554 5858 7046 9128
0369 1688 3462 4622 5887 7366 9299
0444 1708 3468 4663 6020 7452 9334
0540 1823 3512 4706 6044 7595 9396
0726 1865 3643 5075 6101 7704 9420
0766 2134 3698 5098 6132 7854 9447
0794 2264 3735 5146 6207 7910 9662
0856 2273 3833 5341 6316 8082 9879
0913 2557 3914 5369 6325 8217
1030 2875 3965 5395 6338 8425
1087 2888 4044 5419 6355 8495
1126 2978 4168 5510 6434 8688
1132 3245 4446 5760 6880 8710

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 479246
2nd Prize Rs.7000/- 81936
3rd Prize Rs.3500/-
13311 13995 24899 35578 46483
57389 68678 79914 81491 92525
4th Prize Rs.200/-
0115 0425 2307 3429 4616 4678 5309
8345 9388 9483
5th Prize Rs.100/-
2057 2664 3282 3617 5251 5379 7631
8603 9144 9172
6th Prize Rs.50/-
0030 0950 2590 4632 5810 7249 8810
0031 1065 2663 4664 6034 7362 8856
0091 1198 2886 4712 6123 7558 9046
0149 1223 3253 4814 6210 7640 9076
0238 1268 3286 4834 6303 7725 9536
0239 1343 3316 4955 6443 7877 9678
0330 1493 3403 5096 6475 8044 9744
0385 1649 3519 5177 6502 8057 9819
0525 1696 3730 5299 6595 8114 9925
0628 1912 4005 5308 6747 8273 9999
0644 1933 4023 5498 6816 8322
0685 2190 4083 5687 6840 8570
0821 2392 4225 5701 6848 8587
0907 2441 4581 5702 7065 8662
0949 2551 4617 5767 7217 8693

# అసమ్మతి సెగలు

>> చేయలేదని తెగేసి చెప్పారు. ఈ సంఘటన సోషల్ మీడియాలో కూడా వైరల్ అవుతోంది. మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం వైఎస్సార్సీ వీడి టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో మంగళవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గుమ్మనూరు జయరాంకు గుంతకల్ టిడిపి టికెట్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. జయరాం పార్టీలో చేరిన రోజే గుంతకల్లు టిడిపి కార్యాలయం వద్ద టిడిపి కార్యకర్తలు నిరసనకు దిగారు. తాజా పరిణామాల పట్ల గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, యాదవ్, జీవానందరెడ్డి తదితరులు అసంతృప్తితో ఉన్నారు. కళ్యాణదుర్గం స్థానంలో టిడిపి ఎమ్మెల్యే టికెట్‌ను అమిలినేని సురేంద్ర బాబుకు పార్టీ అధిష్టాన వర్గం కేటా యించింది. దీంతో ఆ స్థానం టికెట్ కోసం ఆశించిన టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి అసంతృప్తికి గురయ్యారు. ఈ పరిస్థితుల్లో ఆ ఇద్దరు నాయకులు కలిసి తన విజయం కోసం పని చేయాలని సురేంద్రబాబు కోరాలని భావించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే హనుమంత రాయ చౌదరిని కలవగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని కలిసి వచ్చిన తర్వాత తన నిర్ణయం చెబుతానని చెప్పినట్లు తెలిసినంది. ఈ పరిస్థితుల్లో సురేంద్రబాబు జనంలోకి వెళ్లి తన పని తాను చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. రాయదుర్గం, రాప్తాడు, తాడిపత్రి, హిందూపురం, ఉరవకొండ స్థానాల్లో మినహా మిగతా శాసనసభ స్థానాల్లో తెలుగు తమ్ముళ్లు అసంతృప్తితో ఉండటం గమనించ దగిన విషయం.

**అభ్యర్థులు ప్రకటించిన స్థానాల్లో కూడా లొల్లి..:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాల్లో తొమ్మిది శాసనసభ స్థానాలకు మొదటి జాబితాలో తెలుగు దేశం అభ్యర్థులు ప్రకటించింది. అనంతపురం అర్బన్, గుంతకల్లు, పుట్టపర్తి, కదిరి, ధర్మవరం శాసనసభస్థానాలకు, అనంతపురం, హిందూపురం లోక్‌సభ స్థానాలకు తెలుగుదేశం, జనసేన కూటమి అభ్యర్థులు ప్రకటించాల్సి ఉంది. బిజెపితో పొత్తు విషయం క్లారిటీ వస్తే రెండవ జాబితా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. రెండవ జాబితా కత్తి మీద సాములాంటిదే. ధర్మవరం, అనంతపురం అర్బన్, గుంతకల్ స్థానాలను టిడిపినేతలతోపాటు జనసేన, బిజెపి నేతలు ఎక్కువ ఆశలు పెట్టుకోవడంతో అభ్యర్థుళ ఎంపిక టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుకు కత్తి మీద సాము లాంటిదే అని పరిశీలకులు భావిస్తున్నారు.

ధర్మవరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ మద్దతు దారులకు ఒకరినొకరు ఘర్షణకు దిగి వాహనాలను ధ్వంసం చేసుకునే వరకు వెళ్లారంటే ధర్మవరం టికెట్ కోసం నేతల మధ్య పోటీ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

అనంతపురం అర్బన్‌లో కూడా టిడిపి, జనసేన మద్దతు దారుల మధ్య నివురు కప్పిన నిప్పులా ఉన్నాయి. ఈ స్థానంలో కూడా టికెట్ కోసం ఒకవైపు జనేన నేతలు ప్రయత్నిస్తుండగా మరోవైపు టిడిపినేతలు గ్రూపులు వారీగా టికెట్ రేసులో పావులు కదుపుతున్నారు. వీరిని కాదని ఎన్నారైలు, ఇతర కొత్త వ్యక్తులు కూడా అనంతపురం అర్బన్ టికెట్ కోసం తెగ సన్నాహాలు చేస్తుండటంతో రాజకీయం రాష్ట్ర వ్యాప్తంగా రసవత్తరంగా మారింది.

# నీటి అడుగున మెట్రో రైలు

>> మజుందార్, ఎమ్మెల్యే సువేందు అధికారి మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మెట్రో సిబ్బందితో ప్రధాని ముచ్చటించారు. నదీగర్భ రైలు ప్రయాణ విశేషాలను సిబ్బంది వివరించారు. దీంతో పాటు రాష్ట్రంలోని పలు మెట్రో ప్రాజెక్టులను మోడీ బుధవారం ప్రారంభించారు. దేశంలో తొలిసారి 1984లోనే మెట్రో సేవలు మొదలైంది కోల్‌కతా నగరంలోనే. తాజాగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులతోనూ మరో సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. కోల్‌కతా ఈస్ట్-వెస్ట్ మెట్రో కారిడార్ కింద దాదాపు రూ.120 కోట్ల వ్యయంతో ఈ సొరంగ రైలు మార్గాన్ని హుగ్లీ నది దిగువన నిర్మించారు. కోల్‌కతా ఈస్ట్-వెస్ట్ మెట్రో మార్గం పొడవు మొత్తం 16.6 కిలోమీటర్లు కాగా, 10.78 కిలోమీటర్లు భూగర్భంలో ఉంటుంది. ఇందులో హౌవ్‌డా మైదాన్ నుంచి ఎస్‌ప్లెనెట్ స్టేషన్ల మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఉన్న లైనులో భాగంగా 520 మీటర్ల పొడవైన అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. నదిలోని ఈ దూరాన్ని 45 సెకన్లలో దాటే మెట్రోరైలు కోల్‌కతా ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందిస్తుంది. ఈస్ట్-వెస్ట్ మెట్రో కారిడార్‌కు ఫిబ్రవరి 2009లో పునాది పడింది. అండర్ వాటర్ మార్గం నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. ప్రకృతి విపత్తుల్ని సైతం తట్టుకునేలా ఈ కారిడార్‌ను బ్రిటన్‌కు చెందిన పలు ప్రఖ్యాత సంస్థల సహకారంతో నిర్మించారు. ప్రస్తుతం హౌవ్‌డా నుంచి సీల్దాకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే గరిష్టంగా 90 నిమిషాల సమయం పడుతోంది. అండర్‌వాటర్ మెట్రో మార్గం ఏర్పాటుతో ఈ ప్రయాణ సమయం 40 నిమిషాలకు తగ్గనుంది.

# రెడీ అవుతున్న బిజెపి జాబితా
## ఢిల్లీ వెళ్లిన పార్టీ చీఫ్ పురందేశ్వరి

**విజయవాడ,మార్చి 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బీజేపీ తరపున పార్లమెంటు,అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల జాబితా సిద్దమవుతుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు.ఇటీవల జిల్లా వారిగా పోటీ చేయాలనే ఆకాంక్షతో ఉన్న అభ్యర్థుల అభిప్రాయాలు తెలుసుకున్నామన్నారు.రాష్ట్రంలో పార్టీ పరిస్థితులు,అభ్యర్థుల జాబితాపై బిజెపి జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి శివప్రకాష్ ఇటీవల విజయవాడలో రెండు రోజులు బసచేసి జిల్లావారి సేకరించిన అంశాలను నివేదికగా రూపొందించారన్నారు.ఈ నివేదికను ఆయన ఇప్పటికే అభిష్టానానికి సమర్పించారన్నారు.రాష్ట్రంలో ఎన్నికల సన్నద్దత,అభ్యర్థుల ఖరారుపై అధిష్టానంతో చర్చలు జరిపేందుకు పురందేశ్వరి బుధవారం ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 175 అసెంబ్లీ,25 పార్లమెంటు స్దానాలకు తమ పార్టీ నుంచి అభ్యర్దిత్వం కోసం భారీ స్దాయిలో దరఖాస్తులు వచ్చాయన్నారు. వారి,వారి అభిప్రాయాలు, సమర్దతను గురించి అభ్యర్దులు దరఖాస్తుల్లో స్పష్టం చేసారన్నారు. వీటిపై పార్టీ రాష్ట్ర శాఖ ప్రత్యేక సమీక్షను నిర్వహించడంతో పాటు,వారి గురించి నివేదికలు తెప్పించామన్నారు.

రాష్ట్రంలో బిజెపి,జనసేనలతో పొత్తు అనేది అధిష్టానం నిర్ణయాన్ని అనుసరించి ఉంటుందన్నారు.ఇక తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ విజయవాడ సమీపంలోని ఉండవల్లిలోని చంద్రబాబు నివాసగృహంలో తాజాగా బటీ అయ్యారు.మలివిడుత అభ్యర్దుల ఎంపిక సహా వివిధ అంశాలపై వారు చర్చించారు.టీడీపీ-జనసేన కూటమిలో భారతీయ జనతా పార్టీ చేరే అంశంపై గత కొంత కాలం నుంచి చర్చలు జరుగుతున్నాయి.బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరితోను,సీఎం రమేష్‌తోను వారు ఫోన్లో మాట్లాడినట్లు సమాచారం. పురందేశ్వరి ఢిల్లీ వెళ్తున్నందున ఆమె అక్కడ నుంచి తిరిగి వచ్చేలోపుగా ఢిల్లీ వెళ్ళి,బిజెపి అధిష్టానానికి రాష్ట్రంలో పొత్తు అంశం, ఎన్‌డిఏలో తాము చేరే విషయంపై స్పష్టత కోసం ప్రయత్నించాలని చంద్రబాబు.పవన్ నిర్ణయించారంటున్నారు.

# పవన్ 'భేటీ'

>> అంతేకాకుండా సమన్వయం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు దాని ఫలితం అనే అంశాలను వీరిద్దరూ చర్చించినట్టు తెలిసింది.. బిజెపితో సీట్ల సర్దుబాటుపై చర్చల అనంతరం మొత్తం 'ఉమ్మడి' అభ్యర్థుల జాబితాను విడుదల చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇదిలా ఉండగా ఇప్పటికే 'కూటమి' పేరుతో రెండు బహిరంగ సభలు నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే మూడవ విడతగా మరో సభను ఏ ప్రాంతంలో నిర్వహించాలనే అంశంపై చర్చించినట్టు తెలియ వచ్చింది.

అంతేకుండా ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి మేనిఫెస్టో తయారీని సిద్ధంచేసి విడుదల చేయాలనే నిర్ణయించినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, టిడిపి-జనసేన కూటమిలో బిజెపి చేరే అంశం కొంతకాలంగా తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. కాగా, బుధవారం రాత్రి చంద్రబాబు ఢిల్లీకి వెళ్లనున్నారని సమాచారం. ఢిల్లీలో 'కేంద్రం' పెద్దలు, బిజెపి నేతలతో భేటీ, రాజకీయ పరిస్థితులు మున్నగు అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నట్టు తెలిసింది.

# లారీని ఢీకొన్న కారు





ప్రమాదంలో మృతిచెందిన వధూవరులు

>> కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు నవదంపతులున్నారు. సికింద్రాబాద్, ఎస్ వెంకటాపురంలోని ఒకే కుటుంబానికి చెందిన ఉదయ్‌కిరణ్, కావ్య, లక్ష్మి, సాయి కిరణ్, శ్రీనివాసులు సిఫ్ట్‌కారులో దైవదర్శనానికి తిరుమల తిరుపతి దేవస్థానం దైవదర్శనానికి వెళ్లారు. దర్శనం ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల వద్ద లారీని అపి డ్రైవర్ బహిర్భూమికి వెళ్లగా, ఆగివున్న లారీని అతివేగంతో కారు వెనుకవైపు గుద్దడంతో ఘోర రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డారు. మృతుల్లో కావ్య, ఉదయ్ కిరణ్‌లకు గత నెల ఫిబ్రవరి 29న వివాహం జరిగినట్లు సమాచారం. నవ వధువులు మృతిచెందడంతో అందరి హృదయాలను కలిచింసింది. ఆళ్లగడ్డ రూరల్ సిఐ హనుమంతు నాయక్, సిబ్బందితో హుటాహుటిన ఘటనస్థలానికి చేరుకొని విచారణ చేపట్టామని వివరాలు వెల్లడించారు. మృతులను పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# వైఎస్సార్సీకి రాజీనామా

>> మాత్రమే వుండేవారమని, ఇప్పుడు ఆ ఇద్దరు బలిజ ఎమ్మెల్యేలకు సైతం టికెట్లు నిరాకరించి మొత్తం రెడ్డి అభ్యర్థులకు అవకాశం కల్పించారని ఆయన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై ధ్వజమెత్తారు. తనకు రాజ్యసభ స్థానం కల్పిస్తామని చెప్పినా తాను వద్దు తనకు మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరానన్నారు. రాజ్యసభ అభ్యర్థిత్వం దక్కకపోవడంతో పార్టీ అధిష్టానం సర్దుబాటు చేసి తనకు ఎపిఐఐసి ఛైర్మన్ ఇస్తామని చెప్పారని అయితే ఆ ఛైర్మన్ పదవిని సైతం ఇవ్వలేదని ఆయన ధ్వజమెత్తారు. తన కుటుంబానికి చిరంజీవి కుటుంబానికి 2002 సంవత్సరం నుండి సంబంధాలు వున్నాయని, ఈ నేపథ్యంలో తాను ఆయన సోదరుడు పవన్‌కల్యాణ్‌ను కలిశానని అయితే పార్టీ అధిష్టానం తనతో ఒక మాట సైతం మాట్లాడకుండా తనపై సస్పెన్షన్ వేటు వేసిందన్నారు. రాష్ట్రంలోని అత్యధిక వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోని పరిస్థితిపై ప్రస్తుతం అంతర్మథనం చెందుతున్నారన్నారు. ఐదేళ్లగా తాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వుండటంతో తనకు జరిగిన అవమానాలను ఇప్పటి వరకు ఎవరికి చెప్పుకోలేదని, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక్క కార్పొరేటర్ అభ్యర్థిని సైతం తనకు ఎంపిక చేసే అవకాశంను పార్టీ అధిష్టానం ఇవ్వలేదన్నారు. ఇతరులు ఎంపిక చేసిన అభ్యర్థుల గెలుపు కోసం తాను శ్రమించాల్సి వచ్చేదన్నారు. చిత్తూరు అభివృద్ధి కోసం చాలా చేయాలని భావించి 2020 సంవత్సరంలో చిత్తూరులో అమ్మఒడి పథకం ప్రారంభోత్సవానికి వచ్చిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పలు నిర్మాణాలపై వినతిపత్రం ఇచ్చానన్నారు. అయితే ఇప్పటి వరకు వాటిలో ఏ ఒక్కటి ప్రభుత్వం మంజూరు చేయలేదని ఆయన ఆరోపించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా విభజనకు గురి కావడంతో చిత్తూరులో ఒక విశ్వవిద్యాలయం, ఇతర కోర్సుల కళాశాలలు, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు తదితరాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కోరానన్నారు. చిత్తూరు అభివృద్ధిపై సిఎం వైఎస్ జగన్‌కు చిన్నచూపు వుండటంతో ఇప్పటి వరకు తాను ఇచ్చిన ఏ ఒక్కటి మంజూరు చేయలేదని ఆరోపించారు. తాను గురువారం సాయంత్రం విజయవాడలోని జనసేన కేంద్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరుతున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

**తేది: 07-03-2024,గురువారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**మాఘ మాసం,ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
ద్వాదశి తె 1:21 , ఉత్తరాషాఢ మ 1:02
వ,సా 04:39 -6:05,
దు:ఉ 10:28 - 11:15,2)మ 3:13-4:00
శుభసమయం - లేదు
రాహుకాలం - మ . 01:30-3:00 వరకు

## వార్తాఫలం

**మేషం**:మిత్రుల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్త్ర లాభం పొందుతారు.

**వృషభ**:ధన, వస్తు, లాభాలు పొందుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మిథునం**:విద్యార్థులకు నూతన విద్యావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలలో అసౌకర్యం.

**కర్కాటకం**: బంధువులను కలిసి, ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**సింహం**: భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు చిరాకు కలిగిస్తాయి.వస్త్రలాభం పొందుతారు.

**కన్య**: ఇతరుల విషయాల్లో జోక్యం వద్దు.ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**తుల** : ఆర్థిక పరిస్థితి కొంత వరకు మెరుగుపడుతుంది. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం**:మిత్రులును కలిసి కష్టసుఖాలనుపంచుకుంటారు.స్నేహితుల సహకారాలు అందుతాయి.

**ధనుస్సు**: భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం** :క్రయవిక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు. ఆహ్వానాలు లభిస్తాయి.

**కుంభం**:కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. శుభ వార్త వింటారు.

**మీనం** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. వస్త్ర లాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు  : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

7-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 36 పేజీలు: 12 వెల: 6.50

**దేశంలోనే తొలిసారి మత్స్యకారుల పార్టీ**

**గ్యాస్ సిలిండర్ల పేలుడు: ఐదుగురు సజీవ దహనం** 9లో



మోదీ ప్రభుత్వ గ్యారంటీ
అంటే ప్రతి ఇంటికి ఆహారం గ్యారంటీ
80 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత రేషన్ అందుతోంది
మన సంకల్పం వికసిత్ భారత్
మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి

Government of India
cbc 22201/13/0331/2324


# 3 జిల్లాలకు 'వెలిగొండ' జల వరం



బుధవారం వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి అంబటి తదితరులు

## రెండు టన్నెల్స్‌ను ప్రారంభించిన సిఎం జగన్

## వైఎస్సార్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభించడం నా అదృష్టం

## ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన ముఖ్యమంత్రి

**పెద్దదోర్నాల, మార్చి 6 ,ప్రభాతవార్త:** శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును మహానేత దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసి ప్రాజెక్టు పనులు మొదలు పెడితే ఆయన కొడుకుగా నేనే మొదటి రెండు సొరంగాలు పూర్తి చేయడం, ఆయన కొడుకుగానే నేనే జాతికి అంకితం చేయడం నిజంగా ఇది దేవుడు రాసిన స్క్రిప్టు. ఇది నాకు ఎంతో గర్వకారణంగా ఉందని ప్రజల హర్షధ్వానాల మధ్య ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలైన ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలలో తీవ్ర దుర్భిక్ష ప్రాంత రైతాంగాన్ని ఆదుకునేందుకు దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం పథకంతో వెలిగొండ ప్రాజెక్టును చేపట్టారని తెలిపారు. గత ప్రభుత్వాలు నత్తనడకన ఈ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేస్తే మీ బిడ్డనైన నేను యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి మీకు అంకితం చేస్తున్నానని తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాలో దుర్భిక్ష ప్రాంత ప్రజల దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టును సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని వివరించారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వెలిగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలను తరలించేందుకు వీలుగా మొదటి టన్నెల్‌ను 2021 జనవరి 13 నాటికి పూర్తి చేయించిన సిఎం జగన్, రెండవ టన్నెల్ తవ్వకం పనులను ఈ ఏడాది జనవరి 21నాటికి పూర్తి చేయించి వెలిగొండ ప్రాజెక్టును ఇవాళ మీ బిడ్డ సిఎం జగన్ జాతికి అంకితం చేస్తున్నాడని తెలిపాడు.

నాడు తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కొడుకుగా నేడు సిఎం హోదాలో మీ జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. యుద్ధ ప్రాతిపదికన వెలిగొండ ప్రాజెక్టు జంట సొరంగాలను పూర్తి చేయించారు. ఆసియాలోనే అత్యంత పొడవైన సొరంగాలను పూర్తి చేసిన ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని సిఎం జగన్ నిలబెట్టుకున్నారు. అద్భుతమైన ప్రాజెక్టులు పూర్తి చేసినందుకు వెలిగొండ ప్రాజెక్టు 20 ఏళ్ల కల నెరవేరినందుకు నేడు ఆనందంగా ఉందన్నారు.

**ఇది దేవుడు రాసిన స్క్రిప్టు.. నెరవేరిన 20 యేళ్ల కల: సిఎం జగన్**

మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వెలిగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేశారు. ఆయన కొడుకుగా ఈ ప్రాజెక్టును నేను పూర్తి చేయడం గర్వంగా ఉంది. ఇది దేవుడు రాసిన స్రిప్టు. నాలుగు లక్షల నలభై ఏడు ఎకరాలకు సాగునీరు, 15 లక్షల 25 వేల మందికి తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని సిఎం జగన్ అన్నారు. ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమంతా మంచి జరిగే ప్రాజెక్టు అవుతుందని తెలిసి కూడా ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వం నత్తనడక పనులు చేసిందని సిఎం ఆరోపించారు. రెండు టన్నెల్స్ ఉన్నాయి. ఒక్కొక్కటి 18.8 కి.మీ ఉంటుందని, ఇందులో 2004-2014 వరకు 20 కిలోమీటర్లు పనులు పూర్తి చేశారని, అదే 2014-19లో కేవలం 6.4 కిలోమీటర్లు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. మీ బిడ్డ >>2



బుధవారం కోల్‌కతాలో అండర్‌టన్నెల్ రైలును ప్రారంభించి ప్రయాణిస్తున్న ప్రధాని మోడీ

# నీటి అడుగున మెట్రో రైలు

**కోల్‌కతా, మార్చి 6:** భారత్‌లో తొలిసారిగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులు పెట్టింది. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో నిర్మించిన తొలి అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అందులో ప్రయాణించారు. ఎస్‌ప్లనేడ్ నుంచి హావ్‌డా మైదాన్ స్టేషన్‌వరకు ప్రధానివెళ్లారు. ప్రధానివెంట బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత >>2



# 12న వైఎస్సార్సీలో చేరనున్న ముద్రగడ

2లో

# 'అనంత' టిడిపిలో అసమ్మతి సెగలు

**టిక్కెట్లు ప్రకటించిన 9 స్థానాల్లో నాలుగు చోట్ల భగ్గుమంటున్న తెలుగు తమ్ముళ్లు**

**మడకశిర, గుంతకల్లులో రోడ్డు ఎక్కారు**

**శింగనమల టిడిపి అభ్యర్థి శ్రావణికి అసమ్మతి సెగ**

**అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురంజిల్లాలో టిడిపి టికెట్లు ప్రకటించిన పలు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీలో అసంతృప్తులు రాసుకుంటున్నారు. పార్టీ అధిష్టాన వర్గం అనంత నేతలు అసంతృప్తి నేతలను పిలిపించిపార్టీ అభ్యర్థుల విజయం కోసం పని చేయాల్సిందేనని ఆదేశించినప్పటికీ వారిలో పెద్ద మార్పు కనిపించడం లేదు. మడకశిర ఎస్సీ నియోజకవర్గంలో టిడిపి సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వర్గం తెలుగు తమ్ముళ్లు ఏకంగా రోడ్డు ఎక్కి నిరసన దిగుతున్నారు.మడకశిర టిడిపి అభ్యర్థిగా ప్రకటించిన డాక్టర్‌సునీల్ మార్చాల్సిందేనంటూ తిప్పేస్వామి వర్గీయులు ఇప్పటికీ పట్టుపడుతున్నారు. డాక్టర్ సునీల్ మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామికి, మా ఎమ్మెల్యే ఈరన్నకు పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే విధంగా గ్రూప్ తగాదాలు ఉన్నాయి. శింగనమల ఎస్సీ నియోజకవర్గంలో కూడా టిడిపి అభ్యర్థి బండారు శ్రావణికి అసమ్మతి సెగ తగులుతోంది. ఈ స్థానంలో వైఎస్సార్సీ అభ్యర్థి వీరాంజినేయులు కూడా సొంత పార్టీ నాయకుల నుంచి ఇక్కట్లు ఎదుర్కొంటున్నాడు.

టిడిపి అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించిన బండారు శ్రావణి శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడైన ముంటిమడుగు కేశవరెడ్డి, ఇంటికి వెళ్లి తన విజయం కోసం సహకరించాలని అభ్యర్థించింది. టిడిపి పార్టీ కోసం ఎంతో కష్టపడ్డానని, ఎవరో చెప్పింది విని నిజానిజాలు తెలుసుకోకుండా నా తమ్ముడు శ్రీనివాస్‌రెడ్డి పై నీవు స్వయంగా ఎస్సీ,ఎస్టీ కేసు ఎలా పెట్టావు..? ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించుకుని మళ్లీ నీ విజయం కోసం పని చేయాలా..? మా మనసు ఎలా ఒప్పుతుంది అని ముంటిమడుగు కేశవరెడ్డి ప్రత్యేకంగా బండారు శ్రావణిని ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ సంఘటన గల కారణాలు బండారు శ్రావణిశ్రీ వివరించినా కేశవరెడ్డి సంతృప్తి చెందలేదని, ఎన్నికల్లో నీ విజయం కోసం పని >>2

# చంద్రబాబుతో పవన్ 'భేటీ'

## -ఉండవల్లి నివాసంలో గంటన్నరపాటు సుదీర్ఘ చర్చలు

**అమరావతి, మార్చి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుతో జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ బుధవారం భేటీఅయ్యారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సుమారు గంటన్నర పాటు అగ్రనేతల మధ్య చర్చలు సాగాయి. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ప్రధానంగా ఎన్డీఎలో టిడిపి చేరిక, బిజెపితో సీట్ల సర్దుబాటు, ఢిల్లీ పర్యటనపై చర్చించినట్టు తెలిసింది.అంతేకాకుండా రానున్న ఎన్నికల దృష్ట్యా రాష్ట్రంలో 'కూటమి'లో భాగంగా జనసేనకు ఇచ్చిన సీట్లు, ఇరు పార్టీలమధ్య సమన్వయం వంటి అంశాలపై సమాలోచనలు చేశారని తెలిసింది.. >>2



బుధవారం ఉండవల్లిలో చంద్రబాబును కలిసిన పవన్



# నేటినుంచి 'సీమ'లో లోకేష్ 'శంఖారావం'

## మలిదఫా యాత్రకు శ్రీకారం

**అమరావతి, మార్చి6, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులను సంసిద్ధం చేయటమే లక్ష్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ చేపట్టిన శంఖారావం మలివిత యాత్ర ఈసారి రాయలసీమలో చేపట్టనున్నారు. ఈనెల 7న హిందూపురం నుంచి లోకేష్ మలిదఫా యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు.. రాబోయే ఎన్నికలను ఏవిధంగా ఎదుర్కోవాలన్న అంశంపై కేడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారు.. ఈ సందర్భంగా టిడిపి, బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాల అమలులో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలతో భేటీ అవుతారు.. వారికి ప్రశంసాపత్రాలు అందజేస్తారు.. తొలివిడతలో ఉత్తరాంధ్రలోని 31 అసెంబ్లీ నియోజక వర్గాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమం కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపిదని పార్టీ శ్రేణులుపేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శంఖారావం మలివిడత యాత్రను హిందూపురం నుంచి ప్రారంభించనున్నారు.

తొలి రోజు 7వ తేదీ ఉదయం హిందూపరం, మధ్యాహ్నం మడకశిర, సాయంత్రం పెనుగొండ నియోజకవర్గాల్లో నిర్వహించే శంఖారావం సభలో లోకేష్ పాల్గొంటారు. 8వ తేదీ ఉదయం పుట్టపర్తి, మధ్యాహ్నం కదిరి సభల్లో పాల్గొంటారు.. మహాశివరాత్రి నేపథ్యంలో 9వ తేదీన యాత్రకు తాత్కాలిక విరామం ఉంటుందని తెలిపారు.. తిరిగి 10వ తేదీ నుంచి శంఖారావం యాత్ర యధావిధిగా కొనసాగనుంది.

# సున్నితమైన పోలింగ్‌బూత్‌లకు భారీ బందోబస్తు ఇవ్వాలి

## ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై విచారణకు ఆదేశించాలి

## ఎన్నికల ప్రచారంలో వలంటీర్ల ప్రమేయాన్ని నిషేధించాలి

## ఎన్నికల ప్రధానాధికారిని కోరుతూ అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, మార్చి6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 3,005 సున్నితమైన పోలింగ్ బూత్‌లకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రధాన ఎన్నికల అధికారిని కోరుతూ లేఖలు రాశారు. పోలింగ్ బూత్‌ల బయట, లోపల వీడియోగ్రఫీ ఏర్పాటు చేయటంతోపాటు మైక్రో అబ్జర్వర్లను నియమించాలని అచ్చెన్నాయుడు కోరారు.. శాంతి భ ద్రతలకు బాధ్యత వహించే పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లను తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎపి సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వెంకటరమణారెడ్డిపై సిఇసికి ఫిర్యాదు చేస్తూ ఎన్నికల అధికారికి మరో లేఖ రాశారు.. సచివాలయం ఉద్యోగులతో రాజకీయ సమావేశాలు నిర్వహించి సిసిఎ నిబంధనలు అతిక్రమించారని తెలిపారు.. వైఎస్సార్సీకు మద్దతుగా సమావేశాలు నిర్వహిస్తూ ఇతర పార్టీలపై విమర్శలు చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపు తున్న మీడియాపై దుర్భాషలాడి, వైకాపాకు అనుకూలంగా ఆయన చేసిన వీడియో క్లిప్పింగులనులేఖకుజతచేసి ఎన్నికలఅధికారికి అందించారు.

**ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు:**

2021-22 స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను బెదిరించి, బ్లాక్‌మెయిల్ చేసి, అక్రమకేసులు పెట్టి ఎమ్మెల్సీ దువ్వా శ్రీనివాస్ అరెస్టు చేయించారని అచ్చెన్నాయుడు తన లేఖలో పేర్కొన్నారు. ఇపుడు అదే నేర వ్యూహాన్ని పునరావృతం చేస్తానని బహిరంగంగా ప్రకటిస్తున్నారని తెలిపారు.. దువ్వాడ శ్రీనివాస్‌పై ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించి క్రిమినల్ చర్యలు నమోదు చేయాలని అచ్చెన్నాయుడు కోరారు..

**ఎన్నికల ప్రచారంలో వలంటీర్ల ప్రమేయాన్ని నిషేధించాలి:**

రాజకీయ ప్రచారంలో సచివాలయ వలంటీర్ల ప్రమేయం ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిఇసికి మరో లేఖ రాశారు. ఎన్నికల కార్యకలాపాల్లో వలంటీర్లు పాల్గొనకుండా చూసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించిందని, కానీ వైఎస్సార్సీ ప్రభుత్వం తరపున వలంటీర్లు డోర్‌టుడోర్ క్యాంపెయిన్ చేయాలని సిఎం బహిరంగంగా ప్రకటించారని తెలిపారు.. వలంటీర్లు తన సైన్యం అటూ సిఎం అభివర్ణించారని కూడ అచ్చెన్నాయుడు తన లేఖలో పేర్కొన్నారు.. పోస్టల్ బ్యాలెట్లను ఎంచుకునే సీనియర్ సిటిజన్లకు దరఖాస్తులను సులభతరం చేయమని వలంటీర్లకు మంత్రి ధర్మాన చెప్పారని ఆయనపై కూడ ఫిర్యాదుచేశారు. ఎన్నికల ప్రచారాలకు సహకరించాలని వలంటీర్లకు 15 రోజులుగా వైఎస్సార్సీ నాయకులు డబ్బు, బహుమతులు ఇస్తున్నారని పేర్కొన్నారు. వలంటీర్లకు ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు ఇస్తున్నందున , రాజకీయ ప్రచారం చేయటం అనైతికమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అత్యవసర అంశంగా పరిగణలోకి తీసుకుని రాజకీయ ప్రచారంలో వలంటీర్ల ప్రమేయాన్ని నిషేధించాలని అచ్చెన్నాయుడు కోరారు.



ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయిన దృశ్యం

## ఘోర ప్రమాదం

# ఆగిఉన్న లారీని ఢీకొన్న కారు

## వధూవరులు సహా ఐదుగురు మృతి

## నల్లగట్లవద్ద దుర్ఘటన

**ఆళ్లగడ్డ, మార్చి 6, ప్రభాతవార్త:** దైవదర్శనానికి వెళ్లి తిరిగి వెళ్తుండగా నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల వద్ద బుధవారం తెల్లవారుజామున ఆగివున్న లారీని కారు వెనుకగుద్దడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.కారు నుజ్జునుజ్జు అయింది. >>2

## చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి

# వైఎస్సార్సీకి రాజీనామా

## పార్టీలో రెడ్లకు ఒక న్యాయం, బలిజలకు మరో న్యాయమని విమర్శ



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న ఆరణి శ్రీనివాసులు


**చిత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త:** గ్రేటర్ రాయలసీమ జిల్లాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్, సిఎం వైఎస్ జగన్‌కు బలిజలు చేసిన ద్రోహం ఏమిటని చిత్తూరు సిట్టింగ్ వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని నిలదీశారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు రెండు రోజులక్రితం రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌ను హైదరాబాద్‌లో కలవడంపై ఆగ్రహించిన వైఎస్సార్సీ అధిష్టానం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ విషయంపై చిత్తూరులో బుధవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విలేకరుల సమావేశం నిర్వహించి వైఎస్సార్సీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై ఫైర్‌అయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ వైఎస్సార్సీ అధిష్టానంకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఎవరు ఎవరిని కలిసినా ఎలాంటి తప్పు కన్పించదని, తాను రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను కలిసిన కొన్ని క్షణాల్లోనే తనపై సస్పెన్షన్ వేటు వేశారని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీలో బలిజలకు సముచిత స్థానంలేదని, గ్రేటర్ రాయలసీమ జిల్లాల్లో మొత్తం 74అసెంబ్లీ స్థానాలువుంటే అందులోఇదివరకు ఇద్దరు బలిజ ఎమ్మెల్యేలు >>2

వార్త

మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పుతుంది,
మనం ఎలా ఉన్నామో సమాజం చెబుతుంది.
-సెసిల్

# ప్రమాదం అంచున ప్రజారోగ్యం

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశ పెట్టారు. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యలగూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అందరికీపరిపూర్ణ ఆరోగ్య వసతులు కల్పించడం అటుంచి కనీస వైద్యం అందించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఎన్నిఆస్పత్రులు ఏర్పాటు చేసినా, ఎంత డబ్బు ఖర్చుచేసినా, ఎంత మంది డాక్టర్లను నియమించినా వ్యాధులను నియంత్రించడంలో విఫలమవుతున్నారనేది కాదనలేని వాస్తవం. తెలుగు రాష్ట్రాలతోసహా దేశ వ్యాప్తంగా కూడా వైద్యం విషయంలో లోటు స్పష్టంగా కన్పిస్తున్నది. మొన్న కరోనా విజృంభించిన సమయంలో వైద్యరంగం డొల్లతనం బయటపడింది. ప్రాణాపాయం నుండి కాపాడే మందుల సంగతి అటుంచి చివరకు ఆక్సిజన్ అందక వందల సంఖ్యలో ప్రాణాలు పోయాయంటే అర్థంచేసుకోవచ్చు. అధికారంలో ఉన్నపార్టీలు మారినప్పుడు, చివరకు మంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి.మందుల లేమి, సిబ్బంది,మౌలిక వసతుల కొరతతోపాటు ఉన్నతస్థాయిలో అవగాహనాలోపం, ఆశ్రితపక్షపాతం, అవినీతి, నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా ఆశించినమేరకు ఉన్న సిబ్బందితో కూడా పనిచేయించలేకపోతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మండల కేంద్రాల్లో ఉన్న అనేక ఆస్పత్రుల్లో అవసరం మేరకు సిబ్బంది ఉండరు. డాక్టర్లు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియదు. ఒకవేళ వాళ్లంతా ఉన్నా మందులు ఉండవు. రోగనిర్ధారణకు సంబంధించిన పరికరాలున్నా అందులో వాడే రసాయనాలుండవు. ఉన్నా అవి కాలం చెల్లిపోయి ఉంటాయి. ప్రతిదానికి బయటకు వెళ్లి మందులు తెచ్చుకోండి,బయట పరీక్షలు చేయించుకోండి అంటూ చీటీలు రాసి పంపడం సర్వసాధారణమైపోయింది. చివరకు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాకరంగా ఉన్న గాంధీ, ఉస్మానియా లాంటి ఆస్పత్రుల్లో కూడా ఇలాంటి దురదృష్టకర పరిస్థితులు నెలకొనడం బాధాకరం. దీనికి తోడు ప్రభుత్వ ఆస్పత్రులకు సరఫరా అవుతున్న మందుల్లో నాసిరకం ఉన్నాయనే ఆరోపణ ఏనాటి నుంచో వినిపిస్తున్నాయి.అవి వాడితే రోగాలు తగ్గే అవకాశాలు లేవనే అనుమానాలు రోజురోజుకు బలపడుతున్నాయి. గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన మందుల విషయంలో జరిగిన అవకతవకలను పోలీసు శాఖ అధికారులు చేసిన దాడుల్లో బయటపడ్డాయి.ఈ మందుల సరఫరా కొందరు దళారుల కనుసన్నుల్లో జరుగుతున్నదనేది జగమెరిగిన సత్యం. ప్రభుత్వ ఆధీనంలోని వైద్యశాలల పరిస్థితి ఇలా వుంటే ఇక ప్రైవేట్ వైద్యం ఇటీవల కాలంలో సామాన్యులకు అందుకోలేనంతగా పెరిగిపోయింది. వ్యాధిని చూసి కాకుండా రోగిజేబునుచూసి చికిత్స చేసే పరిస్థితులు దాపురించాయి.ఫైవ్‌స్టార్ ఆస్పత్రుల కల్చర్ ప్రవేశించిన తర్వాత అందులోకి అడుగుపెట్టే పరిస్థితుల్లో మామూలు ప్రజలు లేరు. సాధారణ జ్వరాలు వచ్చినా, యూరిన్, బ్లడ్ వంటి చేయగలిగినవన్నీ పరీక్షలు రోగి ఆర్థిక పరిస్థితులను బట్టి చేయిస్తున్నారు. అవసరం ఉందో లేదో రోగులకు తెలియదు కనుక ప్రశ్నించే అవకాశం లేదు. అధికశాతం ప్రైవేట్ ఆస్పత్రులు ఇదేరకమైన వ్యాపారంలో పయనిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు కొన్ని ఆస్పత్రులకు కల్పతరువుగా మారాయి.ఇది కొందరు ప్రజలకు ఉపయోగపడుతున్నమాట వాస్తవమేకావచ్చు. అంతకుమించి దోపిడీ జరుగుతున్నది.పట్టించుకునే పరిస్థితుల్లో పాలకులు లేరు. చివరకు ఫైవ్‌స్టార్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం డబ్బుచెల్లించలేని పేదలను విడదీసి చూసే దౌర్భాగ్యపు పరిస్థితి నెలకొన్నది.గత రెండుదశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల్లోనే ఏయే ఆస్పత్రికి ఎన్నికోట్ల రూపాయలు ఇచ్చారో లెక్కలు తీస్తే విస్తుపోవాల్సి వస్తుంది. ఈ డబ్బంతా ప్రభుత్వాస్పత్రులకు వెచ్చించి జిల్లాకు ఒకఆస్పత్రినిర్మించి, అన్నిహంగులు కల్పించి ఉంటే ప్రభుత్వరంగంలోనే ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు.ఇక కుగ్రామాల్లో పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతున్న కొందరు మందులు ఇస్తున్నారు.ప్రైవేట్ ఆస్పత్రుల్లో అటెండర్లుగా, వార్డుబాయ్‌లుగా పనిచేసినవారు, స్వీపర్లుగా ఉన్నవారు గ్రామాల్లో డాక్టర్లుగా బాహాటంగాబోర్డులు పెట్టుకొని చెలామణి అవుతున్నారు.మందుల పేర్లు కూడారాయలేనివారు, చదవలేనివారు ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికికూడా వెనుకాడడంలేదు. అయినా వారివద్దకే గ్రామీణ ప్రజలు ఎక్కువగా పోతుండడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ప్రభుత్వ డాక్టర్లు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియదు. కానీ ఆ డాక్టర్లు అందుబాటులో ఉంటారని రాత్రి,అర్ధరాత్రి కేకవేసినా వచ్చి చూస్తారని చెప్తున్నారు. ఇలావచ్చీరాని వైద్యంతో వారు చేస్తున్న చికిత్సలతో ఎందరో అమాయకులు ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు.మరోకపక్క నకిలీ,నాసిరకంమందులు ఇటీవలకాలంలో విపరీతంగా మార్కెట్లోకిచేరుకున్నట్లు గతవారం రోజులుగా తెలంగాణలో అధికారులు చేస్తున్న దాడులు స్పష్టం చేస్తున్నాయి.ఇవన్నీ కలిపి ప్రజారోగ్యాన్ని పతనం అంచునకు తీసుకుపోతున్నాయి. పాలకులు ప్రజారోగ్యంపై మాటలు కాకుండా చేతల్లో చూపాలి.



మన సమస్యలకు పరిష్కారాలు మనదగ్గరే ఉంటాయి. కానీ మనం ఎవరో పరిష్కరించాలని అనుకుంటామంతే.

షేక్స్పియర్



మనిషి తన ధనాన్ని బుర్రగా మార్చుకుంటే దాన్నెవరూ తస్కరించలేరు. జ్ఞానంపై పెట్టిన పెట్టుబడి ఎల్లప్పుడూ మంచి వడ్డీనే ఇస్తుంది.

జేన్‌పోర్టర్

# ప్రజావాక్కు



### త్వరగా పరిష్కరించాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే వారంలోఒక్కరోజు మాత్రమే అవకాశం ఉండడంతో రైతులు, ప్రజలు వారికున్న వినతులను అధికారులకు తెలియచేయడానికి అధిక సంఖ్యలో వస్తున్నారు. వీరు ఇచ్చిన దరఖాస్తులను తీసుకుని సంబంధిత అధికారులు త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు.కావునా అధికారులు ప్రజావాణిలో వచ్చిన వినతులను స్వీకరించి త్వరగా క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి ప్రజలు, రైతుల సమస్యలను పరిష్కరించాలి. అలాగే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే వారందరికీ అధికారులు మంచినీటి సౌకర్యాలు, కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలి.

-వై.శ్రీలేఖరెడ్డి, హైదరాబాద్

### అగ్రదేశం మానవత్వం

**గాజాలో** పౌరుల ఆకలి ఆక్రందనలు, పసిపిల్లల ఆకలిఏడుపుల మధ్య అగ్రదేశం అమెరికా మానత్వం చూపింది. సి-130సైనిక రవాణా విమానంద్వారా ఆహార పొట్లాలు జారవిడిచింది. ఈపొట్లాల కోసం జనంఎగబడటం చూస్తే గుండె తరుక్కుపోతుంది.అందరికీ ఆహారం అందివ్వటమే లక్ష్యంగా అమెరికా నిర్ణయించింది.అందుకే మారుమూల ప్రాంతాలకు సైతంచాలా సులువుగాపోయేసి-130 విమానాలు ఉపయోగిస్తోంది. ఎవరూ ఆకలితో చనిపోకూడదు అనే విధంగా అమెరికా భారీ స్థాయిలో ఆహార పొట్లాలు జారవిడుస్తోంది. ఇది కొంచెంఉపశమనం కలిగించే చర్య అని భావించవచ్చు. మొత్తానికి ఇజ్రాయెల్ కాల్పులు జరుపకుంటే మేలు.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

### ప్రత్యామ్నాయం చూపాలి

**ప్లాస్టిక్** మన జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. వీధులు, మురికికాలువలు ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది.దీని మూలంగా నేలకాలుష్యం జరిగి భూగర్భ జలాలు విషపూరితం అవుతున్నాయి.ప్లాస్టిక్ వలన జరిగే హానిని ప్రభుత్వం,అందరూ గుర్తించి, హానికరం కాని ప్రత్యా మ్నాయాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

-ఎన్.అభిజిత్, హైదరాబాద్

### ఓటుకి నోటు నేరమే

**సుప్రీంకోర్టు** చట్ట సభల్లో సభ్యుల ప్రవర్తనపై కీలక తీర్పు వెలువరించింది. చట్టసభల్లో లంచం తీసుకొని ప్రశ్నలు వేయడం, ఓటు వేయడం లాంటి పనులు నేరం కిందకు వస్తాయని,ఈ విషయంలో ఎంపి,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు చట్టం నుండి ఎలాంటి మినహాయింపులు ఉండవని తేల్చిచెప్పింది. సభ్యులకు పార్లమెంట్ కల్పిస్తున్న ప్రత్యేక రక్షణలు వారిని అవినీతి సంబంధిత కేసుల నుండి రక్షించడానికి ఉద్దేశించినవి కావంటూ తెలిపింది. చట్టసభల్లో భయమూ, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా అభిప్రాయం తెలపడానికి రాజ్యాంగ సభ్యులకు ప్రత్యేక రక్షణ కల్పించడం జరిగింది. ఆహక్కుని అన్వయించి కొన్ని అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన ఉదంతాలు అప్పుడప్పుడూ వెలుగు చూస్తున్నాయి. అందులో ముఖ్యమైనది లంచం తీసుకొని ప్రశ్నలు అడగడం.లేదా ముడుపులుతీసుకొని ఓటువేయడం. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా ఈ ధోరణి పెరగడానికి ఒక కారణం.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

### రక్షణ ఏదీ?

**నేడు** ఇటు రాష్ట్రంలోనూ అటు దేశంలోనూ మహిళలకు రక్షణ లేకుండాపోయింది. దేశం నలుమూలలా ప్రతినిత్యం మహిళలు ముఖ్యంగా యువతులు బాలికలు కామాంధుల చేతుల్లో బలైపోతున్నారు.వరకట్న వేధింపులకు గురిచేసి ఎంతోమంది మహిళల చావులను, ఆత్మహత్యలుగా మార్చేస్తున్నారు. చట్టాలు ఎన్నివస్తే మాత్రం ఏమిలాభం? రాజకీయనాయకులు కొమ్ముకాయడం వల్ల నిందితులకు సరైన శిక్షపడకుండా తప్పించుకు తిరుగుతూ మరెన్నో దారుణలకు పాల్పడుతున్నారు. పోలీసు అధికారులు, న్యాయస్థానాలు మహిళలకు రక్షణ కల్పించే దిశగా అడుగులు ముందుకు వేయాలి.

–తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### గురుకులాల్లో పోస్టులు భర్తీ చేయాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో గురుకులాలో ట్రైనీడ్ గ్రాడ్యుయేట్ టీచర్స్,పోస్టుగ్రాడ్యుయేట్‌టీచర్స్, లాంటి అన్నిపోస్టులకు అభ్యర్థులను ఎస్సీ,ఎస్టీ బిసిమైనారిటీ మహిళలు అన్ని కేటగిరిలుగా విభజించడం జరిగింది.కానీ కేవలం వికలాంగులపై వివక్షతతో అన్ని సబ్జెక్టుల వికలాంగుల పోస్టుల ఫలితాలను మాత్రం ఇంతవరకు ఇవ్వకపోవడం బాధాకరం. అన్ని రకాలైన బోధన ఉద్యోగాలను భర్తీ చేయ డం జరిగింది. కానీ వికలాంగుల సెలక్షన్ లిస్టు విడుదల కాలేదు.

-రాపాక రవీందర్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఐక్యరాజ్యసమితి వ్యవహారశైలిపై భారత్ ఆక్షేపణ

**ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేసిన కరోనా కల్లోలం తరువాత కూడా దేశంలోని 140 కోట్ల ప్రజలకు ఉచితవ్యాక్సిన్, అల్పాదాయ వర్గాలకు ఉచిత రేషన్ అందించి ఆర్థికప్రగతి వేగాన్ని సంరక్షించుకుంటూ ప్రపంచంలోనే ఆర్థికంగా అత్యంత శక్తివంతమైన ఐదవ దేశంగా ఎదగడాన్ని చైనా జీర్ణించుకోలేకపోతోంది. అయితే ప్రపంచశాంతి కోసం అహర్నిశలు పాటుపడుతూ అన్ని దేశాలతో మైత్రీ సంబంధాన్ని కొనసాగిస్తూ వసుధైక కుటుంబ భావనతో చరిత్రలో ఏనాడూ కూడా ఇతరదేశాలపై దండెత్తని శాంతి కాముకమైన భారతదేశానికి ఐక్యరాజ్యసమితి భద్ర తా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించడం సముచితమేకాక ఐక్యరాజ్యసమితి గౌరవాన్నికూడా ఇనుమడింప చేస్తుంది.**



యేచన్ చంద్రశేఖర్

మొదటి ప్రపంచ యుద్ధం అనంతరం ఏర్పడిన సంస్థ లీగ్ ఆఫ్ నేషన్స్‌కు కొనసాగింపుగా 1945లో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడటానికి, ఆర్థిక, సామాజిక, మానవతా సమస్యలపై దేశాల మధ్య సహకారాన్ని సాధించే ప్రయత్నంలో భాగంగా ఐక్యరాజ్యసమితి స్థాపించబడింది. ఐక్యరాజ్యసమితి చార్టర్ కింద జనవరి 17, 1946న స్థాపించబడిన ఆరు ప్రధాన విభాగాలలో ఒకటైన 'భద్రతా మండలి'లో ఐదు శాశ్వత సభ్య దేశాలైన అమెరికా, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, చైనా, ఫ్రాన్స్‌లు 'వీటో' అధికారం కలిగి ఉండగా రొటేషన్ పద్ధతిలో రెండు సంవత్సరాల కాల పరిమితితో ఎంపిక కాబడే మరో 10దేశాలు అశాశ్వత సభ్య దేశాలుగా ఉంటాయి.లండన్‌లోని చర్చ్‌హౌస్, వెస్ట్ మినిస్టర్‌లో తొలి సమావేశం తరువాత అమెరికాలోని న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి శాశ్వత కార్యాలయం ఏర్పాటయింది. ఆరు విభాగాలలోనే మరొకటైన 'జనరల్ అసెంబ్లీ' అనేది ఐక్యరాజ్యసమితి ప్రధాన విధాన రూపకల్పన సంస్థ. సమితిలోని మొత్తం 193సభ్యదేశాలు జనరల్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తాయి. ప్రతిసంవత్సరం సెప్టెంబరులో న్యూయార్క్‌లో జరిగే జనరల్ అసెంబ్లీ వార్షిక సమావేశాలకు అనేకమంది దేశాధినేతలు హాజరై ప్రసంగిస్తారు. శాంతిభద్రతలు,కొత్తసభ్యుల ప్రవేశం, బడ్జెట్ విషయాల వంటి ముఖ్యమైన విధానపరమైన నిర్ణయాలకు సాధారణ అసెంబ్లీలో మూడింట రెండువంతుల మెజారిటీ అవసరం. ఇతర అంశాలపై సాధారణ మెజారిటీతో నిర్ణయాలు తీసుకోబడతాయి. జనరల్ అసెంబ్లీ వార్షికసమావేశంలో ఒకసంవత్సరం పాటు కాలపరిమితి గల అధ్యక్ష పదవికి అభ్యర్థిని ఎన్నుకుంటారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వాటి ప్రాముఖ్యత ఆధారంగా కొన్నిసార్లు 'పి5'గా పిలువబడే ఐదుదేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం మంజూరు చేయబడింది. భద్రతా మండలిలో ఇతర సభ్యులకు లేని వీటో విశేష అధికారం శాశ్వతసభ్యులకు సంక్రమింపబడింది.ఐక్యరాజ్యసమితి ఓపెన్ హ్యామ్ అంతర్జాతీయ న్యాయసూత్రం ప్రకారం రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వాటి ప్రాముఖ్యత ఆధారంగా కొన్నిసార్లు పి5గా పిలువబడే ఐదుదేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం మంజూరు చేయబడింది. 1945 నాటి పరిస్థితుల ఆధారంగా 'శాశ్వత సభ్యత్వం' కట్టబెట్టిన ఐదు దేశాలతోనే భద్రతా మండలి వ్యవహారాలను కొనసాగిస్తూ ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక వ్యవస్థగా, నూటనలభై కోట్లపై చిలుకు జనాభాతో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పరిఢవిల్లుతున్న భారతదేశానికి ఇంకాప్రాతినిధ్యం కల్పించకపోవడం అత్యంత ఆక్షేపణీయం.1950లో అమెరికా, 1955లో భారత్‌కు ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వజూపగా అప్పటి ప్రధాని నెహ్రూ అందుకు నిరాకరించి భారత్‌కు పక్కలో బల్లెంలా నిరంతరం కాలు దువ్వే చైనాకు శాశ్వత సభ్యత్వం కట్టబెట్టేలా సహకరించారన్న అంశం అప్పుడప్పుడు చర్చకు రావడం మనకు తెలుసు. 1986 రాజీవ్ గాంధీ, భారతదేశాన్ని అణ్వాయుధ దేశంగా మార్చిన తర్వాత వాజ్‌పేయిలు ఈ అంశాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీసమావేశాల్లో లేవనెత్తినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. యుఎన్ చార్టర్ ప్రకారం అంతర్జాతీయ శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన బాధ్యత ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి భుజస్కంధాలపై ఉంది.మండలిలోని ప్రతిసభ్య దేశానికి ఒక ఓటు ఉంటుంది. చార్టర్ ప్రకారం అన్ని సభ్య దేశాలు కౌన్సిల్ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి. అంతర్జాతీయంగా శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు వాటి ఉనికిని గుర్తించడంలో భద్రతామండలి ఎల్లప్పుడూ ముందుం





టుంది. ఇరుపక్షాలను గుర్తించి శాంతియుత మార్గాల ద్వారా సమస్య పరిష్కరించుకునేందుకు సిఫార్సులను అందిస్తుంది. పరిస్థితులు విషమించిన సందర్భాలలో శాంతి పునరుద్ధరణకు భద్రతామండలి ఆంక్షలు విధించడంతోపాటు అవసరమైతే తన నేతృత్వంలో పనిచేసే శాంతి భద్రతా బలగాలను వినియోగించి విధ్వంసాన్ని అరికట్టవచ్చు. అయితే అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడే ప్రాథమిక బాధ్యతతో ఏర్పాటైన భద్రతా మండలి సమర్థతపై సంవత్సరంపైగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం,పాలస్తీనా స్వయం ప్రతిపత్తి కోసం ఇజ్రాయిల్, హమాస్‌ల మధ్య గాజాలో జరుగుతున్న యుద్ధం, లెబనాన్ స్థావరంగా ఇజ్రాయిల్‌పై జరుగుతున్న హెజ్బుల్లా తీవ్రవాద దాడులు, గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు,యెమెన్‌లోని హౌతీ తీవ్రవాదులు సూయెజ్ కాలువగుండా ప్రయాణించే సరుకు రవాణానౌకలపై చేస్తున్న దాడులను అరికట్టడంలో ఐక్యరాజ్యసమితి వైఫల్యం చెందడం,నానాటికీ తీవ్రమవుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతలను తగ్గించడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ప్రపంచ దేశాలను ఏకతాటిపై తీసుకురావడంలో చొరవ చూపకపోవడం నేపథ్యంలో సందేహాలు పెల్లుబుకుతున్నాయి. ఏప్రిల్ 2023 నాటికి 120సభ్యదేశాల నుండి 97వేల కంటే ఎక్కువమందిసిబ్బంది ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యక్రమాలకు సేవలందిస్తుండగా గత 70 సంవత్సరాలలో భారతదేశం రెండులక్షల సైనిక, పోలీసు సిబ్బందిని అందించింది. నవంబర్ 30, 2023 నాటికి 6,247మంది సిబ్బందితో నేపాల్, 6,197 మంది సైనికులతో బంగ్లాదేశ్ తరువాత 6,073 మంది సిబ్బందితో ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక ప్రయత్నాలకు అత్యధిక దళాల సహకారాన్ని అందించిన మూడవ దేశంగా భారత్ నిలిచింది. 1948 నుండి ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి నిర్వహించిన 71 శాంతి పరిరక్షక కార్యకలాపాలకుగాను49లో భారత దళాలు పాల్గొనడం భారత చిత్తశుద్ధికి నిదర్శనం. ఇదిలావుండే 2019లో చైనాలో ఉనికిలోకి వచ్చిన కరోనా వైరస్ అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేయడంతోపాటు లక్షలాది మందిని పొట్టనబెట్టుకుని ప్రపంచాన్నేవల్లకాడుగా మార్చిన సందర్భంలో సైతం నిర్లిప్త ధోరణి ప్రదర్శించడం,వివిధ దేశాలలో కొనసాగుతున్న విధ్వంసాలను అరికట్టడంలో విఫలం చెందడంపై ఐక్యరాజ్యసమితికి ప్రతి సంవత్సరం తాను చెల్లించే సొమ్ములో యాభైశాతం కోత విధించడంతోపాటు తన బలగాలలో సైతం యాభైశాతం కోత విధించింది. జపాన్ కొత్త విదేశాంగ మంత్రిగా నియమించబడిన యోకో కమికావాతో సహా జి4 (భారతదేశం,జర్మనీ,జపాన్, బ్రెజిల్) విదేశాంగ మంత్రుల సమావేశం న్యూయార్క్‌లో సెప్టెంబర్ 21,2023న న్యూయార్క్‌లో జరిగింది. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వంకోసం పరస్పరం సహకరించుకుంటున్న ఈదేశాలు సమావేశం తరువాత చేసిన సంయుక్త ప్రకటనలో సమకాలీన భౌగోళిక రాజకీయవాస్తవాలను మెరుగ్గా ప్రతిబింబించేలా భద్రతామండలి శాశ్వత, అశాశ్వత సభ్యుల సంఖ్యను పెంచడంతోపాటు సమగ్రసంస్కరణలను చేపట్టాల్సిన తక్షణ తరుణం ఆసన్నమైందని ప్రకటించాయి. నిర్ణీత కాల వ్యవధిలో కచ్చితమైన ఫలితాలను సాధించేలక్ష్యంతో రాబోయే జనరల్ అసెంబ్లీలో సమస్యను లేవనెత్తడమేకాక దాని పరిష్కారానికి కూడా కట్టుబడి ఉన్నామని ప్రకటించడం గమనార్హం. 2025లో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవాలను వేదికగా చేసుకుని సంస్కరణల ఆచరణ కోసం నిర్దిష్ట చర్యలు రూపొందించేలా జి4 దేశాలు అంతర్‌ప్రభుత్వ చర్యలను వినియోగించుకోవాలని కమికావా అన్నారు. భద్రతా మండలి శాశ్వత సభ్యుల సంఖ్య 1965 నుండి నేటివరకు విస్తరించబడకపోగా మనదేశ ప్రయత్నాలకు చైనా ఎప్పటికప్పుడు మోకాలడ్డుతోంది. అణుశక్తిగా విస్తరిస్తున్న భారత్‌కు శాశ్వత సభ్యత్వంద్వారా ఉపఖండంలో భౌగోళిక రాజకీయాలలో లబ్ధిచేకూరుతుందని చైనా, దాని మిత్రదేశమైన పాకిస్థాన్‌లు భావించడం,ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేసిన కరోనాకల్లోలం తరువాతకూడా దేశంలోని 140 కోట్ల ప్రజలకు ఉచితవ్యాక్సిన్,అల్పాదాయ వర్గాలకు ఉచిత రేషన్ అందించి ఆర్థికప్రగతి వేగాన్ని సంరక్షించుకుంటూ ప్రపంచంలోనే ఆర్థికంగాఅత్యంత శక్తివంతమైన ఐదవ దేశంగా ఎదగడాన్ని చైనా జీర్ణించుకోలేకపోతోంది. అయితే ప్రపంచశాంతి కోసం అహర్నిశలు పాటుపడుతూ అన్ని దేశాలతో మైత్రీ సంబంధాన్ని కొనసాగిస్తూ వసుధైక కుటుంబ భావనతో చరిత్రలో ఏనాడూ కూడా ఇతరదేశాలపై దండెత్తని శాంతి కాముకమైన భారతదేశానికి ఐక్యరాజ్యసమితి భద్ర తా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించడం సముచితమే కాక ఐక్యరాజ్యసమితి గౌరవాన్నికూడా ఇనుమడింప చేస్తుంది. ●

# ఒకటవ తరగతికి ఆరేళ్ల నిబంధన అమలయ్యేనా?

గడప రఘుపతిరావు

ఆరేళ్లు నిండిన వారికే ఒకటో తరగతిలో అడ్మిషన్స్ ఇవ్వాలని కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు, కేంద్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. 2024-25 విద్యాసంవత్సరం నుండి గ్రేడ్-1 లేదా ఒకటవ తరగతిలో అడ్మిషన్స్ పొందాలంటే చిన్నారులు తప్పని సరిగా ఆరుసంవత్సరాలు నిండిఉండాలని, అలాంటి వారికే అడ్మిషన్ ఇవ్వాలని పేర్కొంది. నూతన విద్యావిధానం, విద్యాహక్కు చట్టంలో ఉన్న ప్రొవిజన్స్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొంది.రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలో ప్రీస్కూల్ విద్యార్థులకు తగిన విధంగా బోధించే టీచర్లను తయారు చేయడానికి వీలుగా ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌లో రెండేళ్ల డిప్లొమా కోర్సును రూపొందించాలి. ఈ కోర్సును ఎస్‌సీఈఆర్‌టీ, డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌ల (డైట్) ద్వారా అమల్లోకి తీసుకురావాలని కేంద్రం సూచించింది. ఇప్పుడున్న 10+2 (10వ తరగతి+ ఇంటర్ విద్య) విధానం నుంచి జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం 5+3+3+4కు మారాలని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాలకు కేంద్రంసూచిస్తోంది.మూడు నుంచి 8 సంవత్సరాల వయసు వరకు మొదటి స్టేజ్ ఉండాలని, దీనిలో మూడేళ్ల ప్రీ- స్కూల్, 1వ,2వ తరగతులు ఉండాలని, 8 నుంచి 11 సంవ త్సరాల వయసు వరకు రెండవ స్టేజ్ 3 మూడు నుంచి 5వ తరగతి ఉండాలని సూచించింది. 11 నుంచి 14 సంవత్సరాల వయసు వరకు మూడవ స్టేజ్ 6 నుంచి 8వ తరగతులు, 14 నుంచి 18 సంవత్సరాల వయసు వరకు నాల్గవ స్టేజ్ 9నుంచి12వ తరగతి వరకు ఉండాలని నూతన విద్యావిధానం సూచిస్తుంది. ఒకటవ తరగతిలో ప్రవేశం పొందగోరు పిల్లలకు ప్రారంభ దశలో



విద్యాభ్యాసాన్ని మెరుగుపరచడం జాతీయ విద్యావిధానం 2020లో కీలకమైన విషయంగా ఉంది. కొత్త విద్యా విధానం ప్రకారం పిల్లలు అభ్యసించే ప్రీ-సూల్ విద్యా భ్యాసం కూడా అధికారిక లెక్కల్లోకి వస్తుంది. పిల్లలందరూ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్ పొందాలన్న లక్ష్యంతోనే 1వ తరగతికి ఆరేళ్లు నిండాలన్న నిబంధనను కేంద్రం తీసుకొచ్చింది. అంగన్‌వాడీలు, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, ఎన్‌జీవోలు నిర్వహించే ప్రీ స్కూళ్లలో వేటిలోనైనా మూడేళ్లపాటు పిల్లలు నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్యను కచ్చితంగా పొందాలని కేంద్రం భావిస్తోంది. దీంతో పునాది బలంగా ఉంటుందని చెబుతోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, రాజస్థాన్, ఒడిశా, తమిళనాడు లాంటి కొన్ని రాష్ట్రాల్లో 1వ తరగతి అడ్మిషన్‌కు కనీసం పిల్లలకు ఐదుసంవత్సరాలు ఉండాలని,కర్ణాటక, గోవాలో ఐదు సంవత్సరాల 10నెలలుగా ఉండాలనే నిబంధనలు పాటిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో ఇప్పటికే ఈ ఆరేళ్ల నిబంధన ఉంది. కేంద్రప్రభుత్వ సూచనల ప్రకారం ఈ రాష్ట్రాలు ఒకటో తరగతి అడ్మిషన్లకు కనీస వయసును ఆరు సంవత్సరాలకు పెంచాల్సి ఉంది. మరి ఈ రాష్ట్రాల్లో ఎప్పుడు అమల్లోకి తెస్తాయో చూడాలి. భారత జాతీయ విద్యావిధానం 2020ను భారత కేంద్ర మంత్రివర్గం 29 జులై 2020న ఆమోదించింది. ఈ విధానం ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు అలాగే గ్రామీణ, పట్టణ భారతదేశంలోని వృత్తిపరమైన శిక్షణకు సంబంధించిన సమగ్ర నివేదిక. ఈ విధానం 2030 నాటికి భారతదేశ విద్యావ్యవస్థను మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని అమలుపై రాష్ట్రాలు, సంస్థలు, పాఠశాలలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. భారతదేశంలో విద్య అనేది ఉమ్మడి జాబితాలో ఉంది కాబట్టి దీని అమలుపై రాష్ట్రాలు కూడా బాధ్యత వహిస్తాయి. భారత దేశం అంతటా ఒకే వయస్సును కలిగి ఉండటానికి 1వ తరగతిలో ప్రవేశానికి కనీస వయస్సును ఆరేళ్లకు మార్చాలని కేంద్రం తెలంగాణ, ఇతర 14 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ 2024-25 విద్యాసంవత్సరంలో ఈ నిబంధన అమలు అవుతుందో లేదో చూడాలి. ●

# నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేమా?

ఎం.చిరంజీవి

గత కొన్నేళ్లలో ప్రజల్లో నిరుద్యోగం, నిరాశా, నిస్పృహలు గణనీయంగా పెరిగాయి. నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ప్రభుత్వం చెబుతున్నా లెక్కల మాట అటుంచితే వాస్తవంలో పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంది. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది.లక్షల్లో యువత ఉద్యోగాలకు సిద్ధమవుతున్నవేళ వారికి ఉద్యోగాలు దక్కట్లేదు. అదేవిధంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతుంటే, తెలంగాణలో నిరుద్యోగిత రేటు తగ్గుతుంది. కేంద్రప్రభుత్వం వెల్లడించినటువంటి నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో గణాంకాలు, తాజాగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ విడుదల చేసిన నివేదిక ఇదేవిషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2016-2019 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు 24 శాతం పెరిగినట్టు ఎన్సీఆర్బీ గణాంకాల ద్వారా వెల్లడైంది. దేశవ్యాప్తంగా నిరుద్యోగం కారణంగా 2018నుండి 2020 వరకు 9,140 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సైతం రాజ్యసభలో తెలిపారు. 2014తో పోలిస్తే 2020లో నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు 60 శాతం పెరిగాయి. 2014 నుంచి 2017వరకు నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు పెద్దగా పెరగలేదు కానీ 2020లో ఈ సంఖ్య ఆకస్మాత్తుగా పెరిగింది. ఇది చాలా పెద్దమార్పు. 2020లో ఆత్మహత్యలు ఇంతలా పెరగడానికి గత సంవత్సరాల్లో ఎలాంటి మార్పు చోటు చేసుకున్నాయో పరిశీలించాలి. ఒక్క రోజులో ఉద్యోగం పోవడమో, లేదా రాకపోవడమో కారణంగా ఎవరూ ఆత్మహత్య చేసుకోరు. పరిస్థితులు మెల్లమెల్లగా విషమించి పరిస్థితులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు యువత. ఐదో ఎకనామీ దేశంగా దూసుకెళ్తున్న భారత్‌ను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య నిరుద్యోగ సమస్య. 2014 నుంచి నిరుద్యోగ సమస్య రికార్డుస్థాయిలో పెరిగిపోయింది. తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చినా ఆ ఊసే లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తమ



పార్టీకి ఓట్లు వేస్తే మరో అడుగు ముందుకేసి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. 2014లో నిరుద్యోగిత రేటు 5.44 శాతం ఉండగా 2017లో 5.44 శాతం వద్ద ఉన్న తర్వాత నాలుగేళ్లపాటు ఇదేవిధంగా నత్తనడకన కొనసాగింది. 2019 కొవిడ్ కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థగా తీవ్రంగా దెబ్బతింది. డిమాండ్ సప్లయ్ గొలుసు దెబ్బతినడం, కార్మికుల వలస ఇతర కారణాలరీత్యా 2020 నాటికి నిరుద్యోగ సమస్య ఎనిమిది శాతానికి పెరిగింది. 2021లో 2.02 శాతం పుంజుకొని 5.98 శాతానికి క్షీణించింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం త్రైమాసికంలో నిరుద్యోగిత రేటు ఏకంగా 12.76 శాతం నమోదైంది. మానవాభివృద్ధి నివేదిక ప్రకారం192దేశాల్లో నిర్వహించిన సర్వేల్లో ప్రపంచ దేశాల్లో ఐదో అతిపెద్ద ఆర్థిక దేశంగా ఎదుగుతున్న భారత్ ర్యాంకు నిరుద్యోగ ఆత్మహత్యల్లో 132కు పడిపోయింది.ఇక మన దాయాది దేశాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. నేపాల్ 143 ర్యాంక్, పాకిస్థాన్ 161వ ర్యాంకులో ఉన్న ఇదేమీ ఓదార్పునిచ్చే విషయం కానే కాదు. మన పొరుగు దేశాల లిస్టులో ఉన్న భూటాన్ 127వస్థానంలోను, బంగ్లాదేశ్ 129వస్థానాల్లో ఉండి మనకంటే ఎంతో బెటర్‌గా ఉన్నాయి. తాజా మానవాభివృద్ధి నివేదిక 2021-2023 చూస్తే మనదేశంలో నిరుద్యోగ సమస్య ఊహించని స్థాయికి చేరింది. నిరుద్యోగుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర ప్రథమ స్థానంలో ఉంది. దేశంలో రోజుకుపదిమంది నిరుద్యోగులు బలవన్మరణం చెందుతున్నారు. దేశంలో ప్రతిరోజు సంఘటన పదిమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు కేంద్రం లోక్‌సభలో వెల్లడించింది. 2020 మార్చి 1 నాటికి ప్రభుత్వం శాఖల్లో 8,72,243 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో వెల్లడించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ 2018 మార్చి1నాటికి 6,83, 823ఖాళీ పోస్టులు, 2019 మార్చి 1 నాటికి 9,10, 153 ఖాళీలున్నాయన్నారు. అంటే రెండింటికి పొంతనలేని సమాధానాలు చెబుతుంది కేంద్ర ప్రభుత్వం. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌ల ఆధ్వర్యంలో 2018-19 నుంచి 2020-21 వరకు 2,65,468 ఖాళీలను మాత్రమే భర్తీ చేశారు.ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దాని కోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి,చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి బతకడానికి బలంగా తయారు కావాలి. నిరాశ, నిస్పృహలో ఉన్న యువత ఎన్నిఒడిదుడుకులొచ్చినా దృఢ సంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు. ●

# బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదు బ్యాక్‌బోన్ క్లాసెస్: 'యరపతినేని'

గురజాల, మార్చి 6 ప్రభాతవార్త: బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదని, బ్యాక్ బోన్ క్లాసెస్ అని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంతోపాటు బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని జయహో బీసీ సభలో ఆమోదించామన్నారు. బీసీలకు 50 యేళ్లకే పెన్షన్ అందిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 300 మందికి పైగా బీసీలకు హత్యకు గురయ్యారన్నారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ. లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ 34 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తే వైసీపీ ప్రభుత్వం 24 శాతంకు కుదించిందన్నారు. తాము అధికారంలోకి రాగానే అన్ని సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. ఆర్థికాభివృద్ధి, ప్రోత్సాహకాలకు పునరుద్ధరిస్తామన్నారు. స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ. 10 వేల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి 30 పథకాలను రద్దు చేశారన్నారు. చట్టబద్ధంగా కులగణన నిర్వహిస్తామన్నారు. చంద్రన్న బీమా రూ. 10 లక్షలకు పునరుద్ధరిస్తామన్నారు. పెళ్లి కానుకలను రూ. లక్షకు పెంచుతామన్నారు. శాశ్వత కుల ధృవీకరణ పత్రాలను అందిస్తామన్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లను కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. షరతులు లేకుండా విదేశీ విద్య అమలు చేస్తామన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ పునరుద్ధరిస్తామన్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటయ్యాక బీసీ డిక్లరేషన్‌లో పొందుపరిచిన పథకాలు అమలయ్యేలా చూస్తామని యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.



### ఉగాది జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు విద్య, మార్చి 6,ప్రభాతవార్త : ఉగాది జాతీయ పురస్కారాలు 2024 సంవత్సరాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషిచేసినవారు జాతీయ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని "విశ్వకర్మ సేవా ట్రస్ట్" చెరుకూరి సేవా ట్రస్ట్ పురస్కారాల కమిటీ సభ్యులు శ్రీనివాసులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,తమిళనాడు,కర్నాటక,ఒడిస్సా రాష్ట్రాలకు చెందినవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. లోహ,దారు, కాంస్య,శిల్ప, స్వర్ణకారులు, వ్యవసాయం, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం,నృత్యం, హార్మోనియం, భరతనాట్యం, కూచిపూడి, తోలుబొమ్మలాట, కోలాటం,చిత్రలేఖనం, నాటకం,మిమిక్రీ, ఆధ్యాత్మికసేవ, పూజారులు, విద్య,వైద్యం, సత్యహరిశ్చంద్ర,బుర్రకథ,ఆయుర్వేదము,యోగ ,గ్రామీణ వైద్యం,క్రీడలు, పర్యావరణ పరిరక్షణ ఉద్యోగ ఉపాధ్యాయ,తదితర అంశాల్లో సేవలందించిన వారు ధరఖాస్తులు దాఖలు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఉగాది జాతీయ పురస్కార ప్రధానోత్సవం 14ఏప్రిల్ 2024గుంటూరులో జరుగుతుందని తెలిపారు.మరిన్ని వివరాలకు 9441178030లో సంప్రదించవచ్చని తెలిపారు.

### సెయింట్ లారెల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్



గుంటూరు విద్య, మార్చి 6,ప్రభాతవార్త : స్థానిక ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రపంచ సుస్థిర శక్తి దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు పాల్గొని ప్రారంభించారు.విద్యార్థిని విద్యార్థులు 250 సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించి సందర్శకులకు వాటి గురించి వివరించారు.కార్యక్రమంలో ప్రపంచ సుస్థిర శక్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని సోలార్ ఎనర్జీ,విండ్ ఎనర్జీ,ఎలక్ట్రికల్ ఎనర్జీ,న్యూక్లియర్ ఎనర్జీకి సంబంధించిన ప్రాజెక్టులు ప్రదర్శించారు.అయోధ్య రామమందిరంతో పాటు అన్ని మతాల దేవాలయాలకు సంబంధించిన చరిత్రను వివరిస్తూ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఎంఈవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్‌లు ఎంతో దోహదపడతాయన్నారు.అద్భుత ప్రాజెక్టులను ఏర్పాటుచేసిన స్కూల్ యాజమాన్యాన్ని విద్యార్థులను ఎంఈవో వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.స్కూల్ కరస్పాండెంట్ మేకల రవీంద్రబాబు ,స్కూల్ డైరెక్టర్ మేకల శేషకుమారి,సాయి శ్రీకర్,కళ్యాణి,తేజ స్కూల్ డైరెక్టర్ సురేష్,ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ గుంటూరు ఈస్ట్ ప్రెసిడెంట్ భానుప్రసాద్,గుంటూరు వెస్ట్ ప్రెసిడెంట్ నర్రా రాజేష్,మస్తాన్,తదితరులు పాల్గొన్నారు.

## 'అనగాని' సమక్షంలో తెదేపాలో చేరిక

రేపల్లె, మార్చి 6, ప్రభాతవార్త : నియోజకవర్గంలో వైయస్ఆర్‌సిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వలసలు వచ్చేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. బుధవారం నిజాంపట్నం మండలం బొర్రావారిపాలెం, అచ్యుతాపురం, ప్రగ్నం గ్రామాల నుండి వైసిపికి చెందిన నాయకులు టిడిపి లోకి చేరారన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో టిడిపికి మద్దతు తెలుపుతూ పలువురు పార్టీలోకి రావటం శుభపరిణామన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు40 కుటుంబాలకు చెందిన పలువురు పార్టీ కండువాలను కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా వెంకటేశ్వరరావు, బొర్రా శ్రీనివాసరావు, బొర్రా గోవర్ధన ప్రసాద్, మోర్ల వెంకట్రావు, అంకమ్మరావు, మురహరిరావు, తాతా ఏడుకొండలు,కుమారస్వామి, నర్రా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# గుంటూరు వార్త

## కాకాని ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



పెదకాకాని, మార్చి6ప్రభాతవార్త: పెదకాకాని శ్రీమల్లేశ్వర స్వామివారి దేవస్థానములో బుధవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు శాస్త్రోతముగా ప్రారంభించారు. మొదటిరోజు శ్రీభ్రమరాంబ అమ్మవారిని,శ్రీకవచాలంకృత భ్రమరాంబ అమ్మ వారుగా భక్తులకు దర్శించుకున్నారు. బుధవారం శ్రీమల్లేశ్వర స్వామివార్లను పెండ్లికుమార్తై, పెండ్లికుమారుడిగా అలంకరించారని,దేవస్థానమునకు విచ్చేయు భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండ ఆలయ అదికారులు,పాలకమండలి సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమంములలో సా॥గం.5.00లకు ఎ.రామకృష్ణశాస్త్రీ,గుంటూరు వారిచే భక్తిరంజని జి.జె.సుధాకర్, విజయవాడవారిచే హరికథ,కూచిపూడి నృత్యం, సాంస్కతిక కార్యక్రమములు ఏర్పాట్లు చేసినట్లు ఉపకమీషనర్ శ్రీరామవరప్రసాదు తెలిపారు.

# కోటప్పకొండపై ఘనంగా ఏకాదశి పర్వదినం

**- త్రికోటేశ్వరుని చెంతకు తరలివచ్చిన భక్తజనం**

**- సందడి చేసిన బాలప్రభలు- స్వామివారికి ప్రత్యేక పూజలు**





నరసరావుపేట, మార్చి6 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో ఏకాదశి పర్వదినం భక్తజన రంజకంగా సాగింది. త్రికోటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు స్వామివారి వద్దకు వచ్చారు. అదే విధంగా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుండి యాత్రికులు కోటప్పకొండకు తరలివచ్చారు. బుధవారం జరిగిన ప్రత్యేక పూజలలో పెద్ద సంఖ్యలో కుటుంబ సమేతంగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మహా శివరాత్రి పర్వదినానికి రెండు రోజులు ముందుగా వచ్చే పవిత్రమైన ఏకాదశి రోజున స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తే దైవ ఆశీస్సులు అందుతాయనే నమ్మకంతో వేల సంఖ్యలో భక్తులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదే విధంగా కొండ పై భాగంలో ఉన్న పర్యాటక కేంద్రంలో పిల్లల రాజ్యం, కాలిందిమడుగు, జింకల పార్కులు, నెమళ్ళ పార్కులు, అక్వేరియం, కుందేళ్ళ పార్కు, బ్రహ్మ విష్ణు, ముగ్గురు అమ్మల విగ్రహాల వద్ద, గణనాధుని విగ్రహం వద్ద భక్తుల సందడి అధికంగా కనిపించింది. ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసీ వాహనాలు పెద్ద సంఖ్యలో ప్రయాణికులను కోటప్పకొండకు తరలించాయి. త్రికోటేశ్వరునికి తెల్లవారుజాము నుండే ఆలయ అర్చకులు ప్రత్యేక అలంకరణలను, అభిషేకాలను, పూజలను ప్రారంభించారు. సాధారణ భక్త జనంతో పాటు విఐపిలు, ప్రముఖులు, రాజకీయ ప్రతినిధులు ప్రత్యేక పూజలకు హాజరయ్యారు. దీంతో పాటు అభిషేక మండపంలోనూ ప్రత్యేక కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. క్యూలైన్లలో భక్తులు అధిక సంఖ్యలో కనిపించారు. స్వామివారి ఉచిత దర్శనం, ప్రత్యేక దర్శనం, అభిషేక దర్శనం, శీఘ్ర దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. అదే విధంగా లడ్డు, అరిసె ప్రసాదాల కొరకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుండి ప్రారంభమైన పూజలు, అభిషేకాలు రోజు మొత్తం కొనసాగుతూనే ఉన్నాయి. అదే విధంగా మెట్ల మార్గంలో పూజా కార్యక్రమాలను స్వామిచెంత వరకు భక్తులు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు నాగేంద్రస్వామి పుట్ట వద్ద, రావి చెట్టు వద్ద దీపారాధనలు చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అదే విధంగా పొంగళ్ళు పొంగించి ప్రసాద వితరణ చేశారు. దీంతో పాటు గొల్లభామ గుడి వద్ద, పాత కోటయ్యస్వామి గుడి వద్ద, సాలంకయ్య గుడి వద్ద ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. తొలుత భక్తులు పుణ్యస్నానాలను సాగర్ కాలువలో ఆచరించారు.

### అలరించిన బాల ప్రభలు, మొక్కుబడి ప్రభలు

ఏకాదశి సందర్భంగా బాల ప్రభలు, మొక్కుబడి ప్రభలు పెద్ద సంఖ్యలో కోటప్పకొండకు ఆదివారం తరలివచ్చాయి. ప్రభల నిర్వాహకులు స్వామివారికి మొక్కు సందర్భంగా బాల ప్రభలతో పాటు మొక్కుబడి ప్రభలను పాదయాత్రతో, వాహనాలపై కొండకు



తరలించారు. పట్టణ, పరిసర గ్రామాల నుండి ప్రభలు తరలివచ్చాయి. బాల, మొక్కుబడి ప్రభలతో పాటు తడిక ప్రభలను కమిటీలు కొండకు తీసుకువచ్చాయి. అదే విధంగా ప్రభలను రంగురంగుల పుష్పాలతో అలంకరించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రైతులు ఎద్దులు, పశువులు, గొర్రెలను స్వామివారి ఆలయం చుట్టూ తిప్పి మొక్కులు చెల్లించుకున్నారు. మెట్ల మార్గం వద్ద ఉన్న వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. కొండ పైన, క్రింద ఏకాదశి రోజు సందడితో రెండు రోజుల ముందుగానే తిరునాళ్ళలో భక్తుల హడావుడి కనిపించింది.

## ఒప్పందం ప్రకారం మున్సిపల్ కార్మికులకు న్యాయం జరగాలి

గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 6,ప్రభాతవార్త : ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడింగ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు,యూనియన్ కమిటీ సభ్యులు కమీషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ శ్రీకేష్ లత్కర్‌ను వడ్డేశ్వరంలోని కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ కార్మిక సంఘాలతో జనవరిలో జరిపిన చర్చల్లో చేసుకున్న ఒప్పందం ప్రకారం రాష్ట్రంలోని మున్సిపల్ శాఖలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులను కేటగిరీలుగా విభజించి జీతాలు పెంచే విషయమై కమిటీని నియమించడం జరిగిందని ఆ కమిటీ తిరిగి మరలా కార్మిక సంఘాలతో ఫిబ్రవరి నెలలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో చర్చలు జరిపి కార్మిక సంఘాల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు.ఆ తర్వాత నిర్ణయించిన ప్రకారం 30కేటగిరిల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల్లో 4కేటగిరిల కార్మికులకు కార్మిక సంఘాలు చెప్పిన అభిప్రాయాలకు భిన్నంగా అన్యాయం జరిగిందని వారిలో టౌన్ ప్లానింగ్ ఎన్‌క్రోచ్‌మెంట్ దళం సభ్యులు,లీక్ వర్కర్లు,నాన్ టెక్నికల్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు,చైన్‌మెన్‌లను కేటగిరి 2క్రిందకు చేర్చి వీరికి రూ.18,500లు ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరగా కమిటీ వీరిని కేటగిరి 3లోనే ఉంచి రూ.15000లు జీతంగా నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ తప్పులను సరిచేసి వీరందరికీ జీతాలు పెంచే విధంగా ప్రభుత్వానికి సిఫార్సు లేఖ రాయాలని కోరారు.ప్రభుత్వం ఒప్పందం ప్రకారం త్వరగా ఎన్నికల కోడ్ అమలు కాకముందే ఉత్తర్వులు జారీచేయాలని కోరారు.కార్యక్రమంలో విలియమ్స్,సతీష్,నాని తదితరులు పాల్గొన్నారు.



### డొక్కా మాణిక్య వరప్రసాద్‌కు అభినందన



గుంటూరు విద్య, మార్చి 6,ప్రభాతవార్త : దళిత బహుజన బంధువు డొక్కా మాణిక్య వరప్రసాద్ అని క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మద్దు ప్రేమ జ్యోతి బాబు పేర్కొన్నారు.డొక్కా మాణిక్య వరప్రసాద్ జన్మదిన సందర్భంగా ఆయన నివాసంలో కలసి పుష్పగుచ్ఛం,దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమజ్యోతి బాబు మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా,మంత్రిగా కొనసాగిన కాలంలో తన బాధ్యతను సక్రమంగా నిర్వహించారని, దళిత ప్రజలకు,ప్రాంతాలకు అతీతంగా సాయం కోరి వచ్చిన ప్రతి ఒక్కరికి తనవంతు సహాయ సహకారాలు అందించారన్నారు. రానున్నర రోజుల్లో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో దళితుల అభివృద్ధి అభ్యున్నతికి తోడ్పాటు అందించే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.కార్యక్రమంలో వివిధ దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**అర్ధరాత్రి వేళ 'జనసేన' సిబ్బంది నివాసాల్లో**

## పోలీసుల ఆకస్మిక తనిఖీలు

అమరావతి, మార్చి 6, ప్రభాతవార్త ప్రతినిధి: మంగళగిరిలో బుధవారం అర్ధరాత్రి సమయంలో జనసేన పార్టీ సిబ్బంది నివసించే అపార్ట్‌మెంట్లలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. కారణం









తెలియజేయకుండా జనసేన సిబ్బంది గదులను పోలీసులు తనిఖీలు చేయటంతో వారంతా విస్మయానికి గురయ్యారు. ఏఏ గదుల్లో ఎవరెవరు ఉంటున్నారు అనేదానిపై పోలీసులు విచారణ చేస్తున్నారు..దీంతో ఎజనసేన పార్టీ నేతలు చిల్లపల్లి శ్రీనివాస్, పోతిన మహేష్, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్ తదితరులు పోలీసుల వైఖరిని నిరసిస్తూ వారికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆర్ధరాత్రి ఆందోళనకు దిగారు.

## 'డిక్లరేషన్'తో బీసిల్లోని అన్నికులాలకు సమప్రాధాన్యం-ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి6,ప్రభాతవార్త: బీసి డిక్లరేషన్ ప్రకటించి మరోసారి చంద్రబాబు బీసిల బాంధవుడిగా నిలిచారని, టిడిపి, జనసేన కూటమితోనే బీసిల అభ్యున్నతి సాధ్యమని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి, జనసేన ఉమ్మడిగా ప్రకటించన డిక్లరేషన్‌పై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. బీసిలలోని అన్నికులాలకు సమాన ప్రాధాన్యం లభించేలా బీసి డిక్లరేషన్ ఉందని అన్నారు.బీసిల బ్రతుకులలో మార్పుతెచ్చేందుకు చంద్రబాబు బీసి డిక్లరేషన్ ప్రకటించారని అన్నారు. బీసిలకు 50 సంవత్సరాలకే ఫించను, ప్రత్యేక రక్షణ చట్టం, బీసి ఉపప్రణాళిక ద్వారా ఐదేండ్లలో రూ లక్షన్నర కోట్లు ఖర్చు,స్దానిక సంస్దలలో బీసి రిజర్వేషన్‌ను 24శాతం నుంచి 34శాతానికి పునరుద్దరించడం, చట్టబద్దంగా కులగణన చేపడతామని తెలిపారు. ఇలాంటి హామీల ద్వారా బీసిల ఆర్ధికాభివృద్ధి మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసిలను ఆర్ధికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చేయటమే బీసి డిక్లరేషన్ లక్ష్యం అని అన్నారు. బీసిలు అంటే ప్రాణం పెట్టే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికలలో కృషిచేయాలని అన్నారు. జగన్ పాలనలో బీసిల మనుగడే ప్రశ్నార్ధకమైందని అన్నారు. వైసిపి 5 సంవత్సరాలలో బీసిలకు ఏం చేశారని ఆ వర్గాలు జగన్‌కు ఓటేయాలని ప్రత్తిపాటి ప్రశ్నించారు. బీసిలు అంటే బ్యాక్‌వర్డ్ క్లాస్‌కాదు, బ్యాక్‌బోన్ వర్గాలంటే వారి వెన్ను విరిచేందుకా, 30కి పైగా బీసి సంక్షేమపధకాలు రద్దుచేసినందుకా, 74మంది బీసి నాయకులను క్రూరంగా నరికి చంపినందుకా, 5వేల మంది బీసిలపై దాడులు, అక్రమకేసులు పెట్టినందుకా, వాళ్లే వైకాపాకు ఎందుకు ఓటేయ్యాలో ఒక్క కారణం చెప్పగలరా అని జగన్‌ను ప్రత్తిపాటి ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వ హయంలో ఆత్మగౌరవంతో అన్నింటా అవకాశాలతో తలెత్తుకొని బ్రతికిన వెనుకబడిన వర్గాలవారిని అన్నివిధాలుగా మోసంచేసి రోడ్డున పడేసిన దుర్మార్గుడు జగన్ అని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. గడిచిన 5 సంవత్సరాలలో 56 బీసి కార్పోరేషన్లు అంటూ ప్రచార ఆర్భాటాలు చేసిన వైకాపా వాటికి పైసాకూడా విదల్చకపోగా, బీసి సబ్‌ప్లాన్‌కు చెందిన దాదాపు రూ75వేల కోట్లు దారి మళ్లించడం వారి కుటిలనీతికి నిదర్శనం అని అన్నారు. 70వేలకి పైగా బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీచేయకుండా వారికి అన్యాయం చేశారని మండిపడ్డారు. ఇప్పుడు టికెట్ల కేటాయింపులోకూడా జగన్ అత్యధికంగా అన్యాయం చేస్తుంది బీసిలకే నని ప్రత్తిపాటి వివరించారు.



### ఇళ్లపట్టాలు ఇవ్వాలంటూ తహశీల్దార్‌కు వినతి



పెదకాకాని, మార్చి6ప్రభాతవార్త: పెదకాకాని మండల పరిధిలోని వెంకటకృష్ణాపురం గ్రామానికి చెందిన వారు నివాసం ఉంటున్న స్థలాలకు పట్టాలు ఇప్పించాలని బుధవారం స్థానిక తహసీల్ధార్ కి వినతిపత్రం అందజేశారు.వెంకటకృష్ణాపురం గ్రామంలో గత 1980లో అప్పటి ప్రభుత్వం సర్వేనంబర్లు 959-2,960-1బి సుమారు 4ఎకరాలు పట్టా భూమిని కొనుగోలు చేసి60మంది పేదలబ్ధిదారులకు 3సెంట్లుచొప్పున పంపిణీ చేశారు. అప్పుడు ఉన్న అధికారులు మాకు పట్టాలు పంపిణి చేయలేదని,గతంలో ఉన్న తహసిల్ధారుని కలవడం జరిగిందన్నారు.గంతలో వారికి పట్టాలు ఇచ్చారని,కొంతమంది కావాలనే అవాస్తవు ప్రకటనలు ప్రచురించారని తెలిపారు.విచరణ జరిపించి మాకు పట్టాలు ఇప్పించాలని వినతిపత్రాన్ని అందజేశారు.

తహశీల్దార్ పి.రత్నం వివరణ : గతంలో పట్టాలు ఇచ్చిన రికార్డు తమవద్ద లేదని,విచారణ చేసి ప్రస్తుతం నివాసం ఉంటున్న నిజమైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలోసుబ్బారావు,శ్రీనివాసరావు,వెంకటేశ్వరరావు, దుర్గా, లక్ష్మీరాజ్యం, సామ్రాజ్యం,రామయ్య,లక్ష్మయ్య, శ్రీను,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సాగరమాత ఉత్సవాలు

### విస్తృత ఏర్పాట్లు





విజయపురిసౌత్, మార్చి 6 ప్రభాతవార్త: కృష్ణానదీ తీరాన వేంచేసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగరమాత భక్తులకు కొంగు బంగారం. దేవాలయ మహోత్సవాలను ఈ నెల 7, 8, 9 తేదీల్లో ఘనంగా జరపడానికి సర్వం సిద్ధం చేశారు. భక్తుల కోర్కెలు తీర్చే తల్లి సాగరమాత ఆలయం రాష్ట్రంలోనే విశిష్టత కలిగిన దేవాలయంగా పేరుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఆలయానికి నిత్యం తరలివసఉ్తంటారు. నాగార్జునసాగర్ కృష్ణానది జలాశయం ఒడ్డున వెలిసిన ఈ ఆలయానికి ప్రతి ఆదివారం వందలకొద్దీ భక్తులు వారి మొక్కులు తీర్చేకునేందుకు వస్తుంటారు. మేరీమాత, సాగరమాత పేరుతో క్రైస్తవులతోపాటు హిందువులు, ముస్లింలు అనే భేదం లేకుండా అన్ని మతాల వారి నీరాజనాలను అందుకుంటోంది. భారతీయ సంప్రదాయ రీతులలో నిర్మించిన తొలి క్రైస్తవ మందిరంగా సాగరమాత ఆలయం పేరుగాంచింది. ధూప, దీప, నైవేద్యాలు, తలనీలాలు, మొక్కులు చెల్లించుకునే కార్యక్రమాలన్నీ పూర్తిగా హిందూ పద్ధతిలో జరిగే క్రైస్తవ ఆలయం ఇది. ఈ మందిరానికి 1977 అక్టోబరు 10వ తేదీన అప్పటి గుంటూరు మండల పీఠాధిపతి కాగితపు మరియదాసు ప్రారంభోత్సవం చేశారు. దీని నిర్మాణానికి మరియదాసుతోపాటు ముమ్మడి ఇగ్నేషియస్, తానుగుండ్ల బాలశౌరి విశేషమైన కృషి చేశారు. 2011 మార్చి 6న కృష్ణానదీ తీరంలో నిర్మించిన జపమాల క్షేత్రాన్ని అప్పటి గుంటూరు పీఠాధిపతులు గాలిబాలి ప్రారంభోత్సవం చేశారు. సాగరమాత దేవాలయంపై, ఆలయంలో 14 స్థలాల విగ్రహాలపై దేవదూతల విగ్రహాలను విచారణ గురువు ఏర్పాటు చేశారు. అలాగే యేసుక్రీస్తు జీవిత చరిత్ర గురించి ఏర్పాటు చేసిన 20 జపమాల స్థలాలు, ధ్యానమందిరం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ సాగరమాత ఉత్సవాలు ప్రతి సంవత్సరం మార్చి 7, 8, 9 తేదీల్లో ఘనంగా జరుపుతారు. సాగరమాత పుణ్యక్షేత్రంలో దివ్యసత్ప్రసాదన, నిత్య ఆరాధనలతో అందరికీ కల్పవల్లిలా, కరుణా కటాక్షాలను ప్రసాదిస్తుంది.

సాగరమాత క్షేత్రంలో 7వ తేదీన: గురువారం ఉదయం 5.30కు దివ్యబలిపూజ గురుశ్రీ పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ రెక్టర్ నిర్వహించనున్నారు. ఉదయం 6.30 గంటలకు దివ్యబలిపూజను గురుశ్రీ జోసఫ్ తంబి అన్నెం నిర్వహిస్తారు. సాగరమాత పుణ్యక్షేత్రంలో ఉదయం 10 గంటలకు భక్తులకు ఆహ్వానము, జపమాల, స్తుతి ఆరాధనతోపాటు వాక్యపరిచర్య, స్వస్థతా ప్రార్థనలు, దివ్యబలిపూజను గురుశ్రీ గోపు జోసఫ్ ఎస్‌సీజే నంబూరు వారి ఆధ్వర్యంలో జరుపుతారు. సాయంత్రం 5.30 గంటలకు జపమాల, దివ్యబలిపూజ, వాక్యపరిచర్య, సాగరమాత కళావేదికపై చెరుకుపల్లి విచారణ గురువులు గురుశ్రీ అల్లం చిన్నశౌరెడ్డి నిర్వహించనున్నారు. సాయంత్రం 7.30 గంటలకు కొవ్వొత్తులతో తేరు ప్రదక్షణ, రాత్రి 8 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 'సంసోను-దెలీల్ల బుర్రకథ సాగరమాత బృందం వారు నిర్వహించనున్నారు. రాత్రి 9 గంటలకు 'రక్తబల్లి బైబిల్ నాటకాన్ని శిరిగిరిపాడు కళానాట్యమండలి (పోలేపల్లి) వారిచే వేయనున్నారు.

సాగరమాత క్షేత్రంలో 8వ తేదీన: శుక్రవారం ఉదయం 5 గంటలకు దివ్యబలిపూజ గురుశ్రీ చిన్నాబత్తిని కిరణ్‌కుమార్, బిషన్స్ సెక్రటరీ వారు నిర్వహించనున్నారు. ఉదయం 6 గంటలకు దివ్యబలిపూజ గురుశ్రీ బొక్కా బాలశౌరి, ఏటుకూరి విచారణ గురువులు నిర్వహించనున్నారు.

సాగరమాత క్షేత్రంలో 9వ తేదీన: శనివారం రోజు ఉదయం 5 గంటలకు దివ్య బలిపూజను గురుశ్రీ చాట్ల మరియదాసు, చిలువూరు విచారణ గురువులు నిర్వహించనున్నారు. . మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదానం. మధ్యాహ్నం 3 గంటలకు కోలాటం, బ్యాండ్ మేళం ప్రదర్శన. సాయంత్రం 6 గంటలకు పురవీధుల్లో బాణసంచా కాలుస్తూ సాగరమాత రథోత్సవం జరుగుతుంది. రాత్రి 9 గంటలకు 'సిలువధార్ని బబైబిల్ నాటకం కేసానుపల్లి వారిచే నిర్వహించబడుతుంది. ఈ ఉత్సవవాలకు ప్రతి సంవత్సరం వేలాదిగా భక్తులు వస్తుంటారు. అలాగే ఈసారి కూడా వచ్చే భక్త సౌకర్యార్థం కొప్పునూరు ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో పండుగ మూడు రోజులు ప్రథమ చికిత్సా శిబిరం ఏర్పాటు చేయనున్నారు. వేలాది మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో మాచర్ల రూరల్ సీఐ సురేష్ పర్యవేక్షణలో విజయపురిసౌత్ ఎస్సై కొండారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. మాచర్ల ఆర్టీసీ డీఎం ఆధ్వర్యంలో మాచర్ల నుండి సాగర్‌కు 20 ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నారు. ఇప్పటికే చాలా దుకాణాలు, వివిధ రంగుల రాట్నాలు ఏర్పాటు చేశారు.



**కోటప్పకొండలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

6లో

# జగన్ బడాయి మాటలు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మార్చి6, ప్రభాతవార్త: ఐదేళ్లనుంచి మూడు రాజధానులని చెప్పి సిఎం జగన్‌రెడ్డి ప్రజలను మోసం చేయడమే కాకుండా ప్రతి పండగ వచ్చేసరికి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు మండిపడ్డారు. ఈ సారి సిఎంగా విశాఖలో ప్రమాణస్వీకారం చేస్తానంటూ జగన్ బంగాళా ఖాతం ఒడ్డున బడాయి మాటలు





చెబుతున్నారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. గత ఎన్నికలకు ముందు అమరావతిలోనే ఇల్లుకూడా కట్టుకుంటున్నానని చెప్పి అప్పుడు గృహప్రవేశం చేశాడని, నిజమే అనుకొని ఓట్లేసిన ప్రజలను నిలువునా మోసం ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఎన్నికల సమయం వచ్చేసరికి విశాఖ వచ్చేస్తున్నానని తెలిపి అమరావతిపై తనకు వ్యతిరేకత లేదని వెన్నపూస్తున్నారని అన్నారు. మాట తప్పకపోవడం, మడమ తిప్పకపోవడం అంటే ఇదేనా జగన్ అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. మంగళవారం రాత్రి పట్టణంలోని 35,36 వార్డులలో జరిగిన బాబుష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్యఅతిధిగా పాల్గొని సూపర్‌సిక్స్ పధకాల కరపత్రాను పంచిపెట్టారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి సమక్షంలో పలుకుటుంబాలు టిడిపిలో చేరిక

చిలకలూరిపేట, మార్చి6, ప్రభాతవార్త: వైకాపా నాయకుల అరాచకాలు తాళలేకే ప్రజలు టిడిపిలోకి వస్తున్నారని రానున్న ఎన్నికలలో జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నవేళ చిలకలూరిపేట



నియోజకవర్గంలో అధికార వైకాపా నుంచి టిడిపి లోకి చేరికలు జోరందుకున్నాయి. బుధవారం పట్టణంలోని 32వ వార్డుకు చెందిన 9 వైకాపా కుటుంబాలు ప్రత్తిపాటి సమక్షంలో టిడిపిలో చేరాయి. క్యాంపు కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి వారందరికి పార్టీ కండువాలు వేసి వారందరిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ వైకాపా పాలనలో కష్టాలు రెండింతలు అయ్యాయని, చంద్రబాబు మళ్లీ సిఎం అయితేనే వాటికి పరిష్కారం లభిస్తుందన్న ఉద్దేశంతో టిడిపిలోకి వారు చేరామన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి ఎటువంటి అభివృద్ధి లేకపోవడంతో నిరాశ చెంది పార్టీలో చేరామన్నారు. వార్డుకు చెందిన టిడిపి నాయకులు బిట్రా బ్రహ్మం, అవ్వారు రమేష్, గంజి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైకాపాకు చెందిన జంజనం సుబ్బారావు, జంజనం సాయి, జంజనం కోటేశ్వరరావు, అందె నాగేశ్వరరావు, అందె నాగమల్లేశ్వరరావు, జి పెద్దన్న, కె పెద్దబ్రహ్మయ్య, కృష్ణ, జంజనం వెంకట్రావులు పార్టీలో చేరారు.

## పజాసమస్యలు, అవసరాలపై పర్యటన



చిలకలూరిపేట, మార్చి6, ప్రభాతవార్త: పట్టణంలో ప్రజా సమస్యలపై మరియు ప్రజల అవసరాలు గురించి మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు స్కూటీపై తిరుగుతూ వాకబుచేశారు. మంగళవారం రాత్రి ప్రత్తిపాటి పట్టణంలో టిడిపి నాయకులతో కలిసి స్కూటీపై తిరుగుతూ పలు సమస్యలపై ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై నా పేట ప్రజలు, నా ఊరు, నా గ్రామం, నా గడప, అనే విధంగా నియోజకవర్గ సమస్యలపై దృష్టిపెట్టారని అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో గతంలో అభివృద్ధి చేసింది ప్రత్తిపాటి, అభివృద్ధి చేయబోయేది కూడా ప్రత్తిపాటి మాత్రమేనని నాయకులు స్పష్టం చేశారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పేద ప్రజలు బడుగు, బలహీనవర్గాల వారు అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటునియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్నాథంకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఘననివాళి




చిలకలూరిపేట, మార్చి6, ప్రభాతవార్త: చిలకలూరిపేట విద్యా సంఘం ఉపాధ్యక్షులు ఘంటా జగన్నాథం మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ బుధవారం పండరీపురంలోని ఘంటా జగన్నాథం నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాయపాటి శ్రీనివాసరావు, శ్రీశైలం కమ్మసత్రం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, కోశాధికారి ముత్తినేని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు నాగభైరు బ్రహ్మానందం, చైతన్య లిటిల్స్ అధినేత ఈదర వెంకటగిరీష్‌బాబు, సిఆర్ క్లబ్ ఉపాధ్యక్షులు చెరుకూరి కాంతయ్య, కాకతీయ సేవాసమితి ప్రధాన కార్యదర్శి దండా గోపి, డిఆర్ఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత, పాలకవర్గ సంయుక్త కార్యదర్శి బేతంచర్ల రామకోటేశ్వరరావు, పట్టణానికి చెందిన పలు వ్యాపార సంస్థల ప్రతినిధులు, పొగాకు అసోసియేషన్ నాయకులు, టిడిపి నాయకులు, వైసిపి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## జగనన్న కాలనీవాసులకు పట్టాలు పంపిణీ



నాదెండ్ల, మార్చి6, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన జగనన్న కాలనీ వాసులకు బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి దానికి సంబందించిన డాక్యుమెంట్స్‌ను లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గణపవరం మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## తిరునాళ్లకు ముస్తాబైన అమీన్‌సాహెబ్ గ్రామ ప్రభ



నాదెండ్ల, మార్చి6, ప్రభాతవార్త: మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామంనుంచి ప్రతి సంవత్సరం గ్రామ ప్రభను అత్యంత వైభవంగా నిర్మించి కోటప్పకొండ తిరునాళ్లకు తీసుకువెళ్లడం ఆనవాయితీగా వస్తున్నది. కాగా ఈ సంవత్సరం కూడా గ్రామ ప్రభను గ్రామస్తులందరూ కలిసి ఐకమత్యంగా నిర్మాణం చేశారు. విద్యుత్ కాంతులతో దానిని నిర్మించి బుధవారం గ్రామంలో దానిని విద్యుత్ లైట్లు ఏర్పాటుచేసి ప్రజలకు కనులవిందు చేశారు. కాగా ఈ ప్రభ గురువారం ఉదయం కోటప్పకొండకు తరలివెళ్లనున్నది.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యసేవలు



యడ్లపాడు, మార్చి 6, ప్రభాతవార్త : మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో మొత్తం 416మంది ఓపిలో తమ పేర్లు నమోదుచేసుకోవటం జరిగిందని మండల వైద్యాధికారి భరద్వాజ్ తెలిపారు. ఇందులో పురుషులు 208మందికాగా మహిళలు 208మంది పాల్గొన్నారని, 28మంది చిన్నారులు, అంగన్‌వాడీ చిన్నారులు ఇద్దరు, కంటి పరీక్షలకు 35మందికి నిర్వహించటం జరిగిందన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేయటం జరిగిందన్నారు. వైద్యులు రామచంద్రారెడ్డి, కుష్బూ, దిలీప్, గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు, పంచాయితీ కార్యదర్శి కె సాంబశివరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో కానిస్టేబుల్ మృతి



యడ్లపాడు, మార్చి 6, ప్రభాతవార్త : యడ్లపాడు మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించుతున్న కానిస్టేబుల్ ఎన్ అశోక్ మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్ వివరిస్తూ స్టేషన్‌కు సంబంధించి కానిస్టేబుల్ ఎన్ అశోక్ నెంబరు 4063అని ఇతను 2012వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన వాడని, ఇతను యడ్లపాడు స్టేషన్‌కు గత 8మాసాల క్రితమే రావటం జరిగిందని, అయితే కొన్ని రోజులు శెలవుల అనంతరం ఇటీవలనే డ్యూటీలో జాయిన్ అయ్యాడని, కోటప్పకొండ తిరుణాలకు సంబంధించిన బందోబస్తు నిమిత్తం వెళ్లి తిరిగి వస్తున్న తరుణంలో చిలకలూరిపేట పట్టణం సమీపంలోని 52ఎకరాల వద్ద బైపాస్ రోడ్డు బ్రిడ్జి వద్ద టిప్పర్ లారీ ఢీకొనటం జరిగిందని, ప్రమాదంలో తీవ్రగాయాలు అయిన అశోక్‌ను వైద్యశాలకు తరలిస్తున్న తరుణంలో మార్గమధ్యలోనే మృతి చెందటం జరిగిందన్నారు. ఇతనికి భార్య ఇరువురు సంతానం కలదని, ఇతను ప్రస్తుతం గుంటూరు పట్టణంలో నివాసం ఉంటున్నాడని తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన లారీని అదుపులోకి తీసుకోవటం జరిగిందన్నారు. స్టేషన్‌కు సంబంధించిన కానిస్టేబుల్ అకాల మృతి చెందటం బాధాకరమైన విషయమని, అతని మృతికి తీవ్రసంతాపం తెలుపుతున్నామని తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# కోటప్పకొండ ఏకాదశి పండుగ పూజల్లో ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనుల ప్రారంభం

నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త : ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండలో బుధవారం జరిగిన ఏకదశి పర్వదిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలోఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఏకాదశి వేడుకలలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. త్రికోటేశ్వరుని తిరునాళ్ళకు అన్ని





ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. భక్తులకు అవసరమైన క్యూలైన్లు, మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్‌కు సంబంధించిన చర్యలు ఇప్పటికే తీసుకున్నామని తెలిపారు. అదే విధంగా నరసరావుపేట మార్గంలో రూ.19కోట్లతోనిర్మించిన హైలెవల్ బ్రిడ్జిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చామన్నారు. తిరునాళ్ళకు 25లక్షల మంది భక్తుల రాకతో పాటు 22 భారీ విద్యుత్‌ప్రభలు, 30కు పైగా సాధారణ ప్రభలు వస్తున్నట్లు పేర్కొన్నారు. క్యూలైన్‌లు 5 దశలలో రూ.100, రూ.200, సాధారణ, విఐపి, వివిఐపిలుగా ఏర్పాటు చేసామని తెలిపారు. కొండ దిగువున కమాండ్ కంట్రోల్‌తో పాటు కొండ పైన పాత కోటయ్య స్వామి వద్దకు వెళ్లేందుకు మెట్ల మార్గానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. భక్తులు, యాత్రికులు పుణ్యస్నానాలకు కెనాల్స్ నుండి నీటిని విడుదల చేయటం జరిగిందన్నారు. అదే విధంగా వివిధ స్వచ్ఛంద సంస్థలు, అధ్యాత్మిక సంఘాలు ఏర్పాటు చేసిన సేవ కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు పులిహోర, ఇతర ప్రసాదాలు పంపిణీ చేయటం జరిగిందన్నారు. తొలుత ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి త్రికోటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావు, ఆలయ ఇవో గొలమారి శ్రీనివాసరెడ్డి ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరునాళ్ళకు పూర్తిస్థాయిలో బందోబస్తు :ఎస్పీ

### -తిరునాళ్ళకు మూడు వేల మంది అధికారులు, సిబ్బంది

నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త : కోటప్పకొండ తిరునాళ్లకు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసామని, మూడు వేల మంది అధికారులు,సిబ్బంది మహాశివరాత్రికి తరలివచ్చే వారికి సేవలందిస్తారని జిల్లా ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో





జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొండకు వచ్చే వాహనాలకు సంబంధించి పార్కింగ్ యాప్‌ను వాహనదారులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కొండ పైకి నడిచే వారు మెట్ల మార్గం ద్వారా పైకి రావాలన్నారు. ఏఎంరెడ్డి కళాశాల జంక్షన్ వైపు నుండి కొండకు టూ వీలర్స్‌కు అనుమతి లేదన్నారు. సాయంత్రం 4గంటలకు లోపు కొండకు ప్రభలు చేరుకునే ఏర్పాట్లు చేసుకోవాలని వారు తెలిపారు. నరసరావుపేట వైపు నుండి వచ్చే వాహనాలు ఉప్పలపాడు, పెట్లూరివారిపాలెం మీదుగా కొండకు చేరుకోవాలన్నారు. బంగారు అభరణాలు, ఇతర విలువైన సామాగ్రిని జాగ్రత్త చేసుకోవాలని తెలిపారు. 25లక్షల మంది భక్తులు, యాత్రికులు కొండకు వస్తారని అంచనాతో బందోబస్తు, ఇతర మౌళిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ తిరునాళ్ళలో భక్తులు స్వామి దర్శనం ప్రశాంతంగా చేసుకుని క్షేమంగా ఇంటికి వెళ్లేందుకు అవసరమైన చర్యలు తమ వైపుగా తీసుకున్నట్లు ఆయన తెలిపారు. తప్పకుండా పోలీస్‌శాఖ సూచించన మార్గలు, నిబంధనలు పాటించాలని కోటప్పకొండ తిరునాళ్ళవిజయవంతం చేయాలన్నారు. అవాంఛనీయ సంఘటనలను సహించేది లేదని ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి స్పష్టం చేసారు. విలేకర్ల సమావేశంలో సిఐ ప్రభాకర్‌తో పాటు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## రామిరెడ్డిపాలెంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

రొంపిచర్ల, మార్చి 6 ప్రభాతవార్త : మండలంలోని రామిరెడ్డిపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులను గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకునివచ్చే విధంగా ఆయా పనులకు ప్రారంభోత్సవాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం,



బిసి కమ్యూనిటీ హాల్ ప్రహారీగోడ తదితర కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామంలో వైఎస్సార్‌పెన్షన్ కానుక 224మందికి, జగనన్న అమ్మఒడి 150మందికి, వైఎస్సార్ రైతు భరోసా 210మందికి, వైఎస్సార్ ఈబీసీ నేస్తం 310మందికి, 42మందికి ఇళ్ళ పట్టాలు, రూ.20లక్షలతో జల జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తున్నటుల ఎమ్మెల్యే తెలిపారు. గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో రూ.7.05కోట్లతో గ్రామానికి సంక్షేమం, అభివృద్ధి చేసామన్నారు. గ్రామానికి ఇదే విధంగా మంచి చేసేందుకు ఎన్నికలలోసియం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి తమ ఓటు ద్వారా మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. తొలుత ఆయనకు గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు ఆయా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ఏఎంరెడ్డి విద్యాసంస్థల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి కన్నుమూత



నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త : ఏఎంరెడ్డి విద్యాసంస్థల అధ్యక్షులు గున్నం చంద్రశేఖర్ రెడ్డి బుధవారం కన్నుమూసారు. ఆయన అనారోగ్యంతో మృతి చెందారని కుటుంబసభ్యులు తెలిపారు. విద్యాసంస్థల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏఎంరెడ్డి విద్యాసంస్థల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి ఎంతో ఉందన్నారు. తమ కుటుంబానికి, విద్యసంస్థలకు ఆయన లేని లోటు తీర్చలేనిదని అవేదన వ్యక్తం చేసారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు ప్రముఖులు చంద్రశేఖర్‌రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రముఖులు ప్రార్ధించారు. గురువారం అంతిమ యాత్ర నిర్వహిస్తామని విద్యాసంస్థల సెక్రటరీ అట్లూరి శాంతి-శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## కోటప్పకొండ జాతరకు ఆర్టీసీ 528 బస్సులు-1300 సిబ్బందితో భక్తులకు సేవలు

### -డిఎం బత్తుల వీరాస్వామి



నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త : మహాశివరాత్రిని పురస్కరించుకుని కోటప్పకొండ వద్ద జరిగే జాతరకు 528 ఆర్టీసి బస్సులు, 1300మందిసిబ్బందితో భక్తులకు సేవలు అందిస్తున్నట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలిపారు. బుధవారం స్ధానిక డిపోలో జరిగిన విలేకర్ల సమావేశంలోవారు వివరాలు తెలిపారు. కొండకు పల్నాడు, ప్రకాశం, బాపట్ల జిల్లాల నుండి బస్సు సర్వీస్‌లు నడుపుతున్నామని పేర్కొన్నారు. 2019 ఏడాది ఉన్న టికెట్ల ధరలనే అమలు చేస్తున్నామన్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి నేరుగా కొండ వద్దకు బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నరసరావుపేట నుండి 265, చిలకలూరిపేట నుండి 100, వినుకొండ నుండి 43, అద్దంకి నుండి 30, ఒంగోలు, చీరాల 45 సర్వీస్‌లు, కొండ దిగువ నుండి విఐపిల కొరకు 20 సూపర్ లగ్జరీ బస్సులు సిద్దంగా ఉన్నట్లు పేర్కొన్నారు. 7వతేది నుండి 8వ తేది ప్రయాణికులకు సేవలందిస్తాయనిఅన్నారు. బస్టాండ్, కొండ వద్ద, చిత్రాలయ సెంటర్ నుండి ప్రత్యేక బస్ స్టాప్‌లు ఉన్నాయని తెలిపారు. ప్రయాణికులకు బస్సుల్లో మజ్జిగ, మంచినీరు ప్యాకెట్లు అందుబాటులో ఉంచి పంపిణి చేస్తామని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి వివరించారు.

# 'బీసీలకు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పడం హర్షణీయం'

కారంపూడి, మార్చి 6 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తక్షణమే బీసీ వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తామని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చెప్పడం హర్షణీయమని తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్ బుధవారం అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మంరెడ్డి ఆదేశాల మేరకు గుంటూరు సమీపంలోని నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన బీసీ గర్జనసభలో బీసీలకు పెద్దపీట వేయడం ఆనందించదగిన విషయమని అన్నారు. బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలంటే తెదేపా ప్రభుత్వంతోనేనని అన్నారు. అనంతరం వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, బాలునాయక్, షేక్ నన్నేసా, తండా మస్తాన్‌జాని, కాటంరెడ్డి నాగలక్ష్మి, బొంకూరి పవన్, నాగారపు రాముడు, నాగులునాయక్, కొండా మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 'రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం'

మాచర్ల, మార్చి 6 ప్రభాతవార్తః రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ, జనసేన నేతలు అన్నారు. బుధవారం పట్టణంలోని 22వ వార్డులో జరిగిన బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీలో వారు మాట్లాడారు. వైసీపీ హయాంలో



రాష్ట్రంలో అరాచకాలు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయన్నారు. రాష్ట్రం మొత్తం సమస్యలమయంగా మారిందన్నారు. సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, బండారు కృష్ణవేణి, బత్తుల రమణ, మైన, జనసేన నేతలు లాలాగౌడ్, మదీన్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మాచర్ల, మార్చి 6 ప్రభాతవార్తః వాసవీ క్లబ్ ఆధ్వర్యాన బుధవారం పట్టణంలోని వాసవీ వృద్ధాశ్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సరోజినిదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లీలావతిలను



దుశ్శాలు వలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, ఒరుగంటి చెన్నకేశవరావు, చుండూరు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, మేడం నాగేశ్వరరావు, బొచ్చు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేన బిసి డిక్లరేషన్‌పట్ల హర్షం

మాచర్ల, మార్చి 6 ప్రభాతవార్తః జయహో బీసీ సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ విడుదల చేసిన మేనిఫెస్టోపై టీడీపీ, జనసేన నేతలు హర్షం వ్యక్తం చేశారు. పట్టణం లోని పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో



నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. టీడీపీలోనే బీసీలకు సముచితస్థానం లభిస్తుందన్నారు. బీసీలకు పెద్దపీట వేసిన ఘనత టీడీపీదేనని కొనియాడారు. బీసీలంతా ఐక్యంగా ఉండి రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మున్నా రాంబాబు యాదవ్, జనసేన అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాద్, కొమెర దుర్గారావు, గుండాల శ్రీనివాస్‌యాదవ్, వేణు, కృష్ణవేణి, వీరు, అనంతరాములు, హనుమంతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో జేసీ శ్యాంప్రసాద్ సమావేశం

మాచర్ల, మార్చి 6 ప్రభాతవార్తః పట్టణంలోని మానుకొండ కల్యాణ మండపంలో బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ బీఎల్‌వోల శిక్షణా కార్యక్రమంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలు,



వసతులు, మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్‌పై వివరించారు. ఈ సమావేశంలో జేవీకే ప్రసాద్, ఎస్‌వీఎస్ నాగరాజు, కేశవరెడ్డి, నాగరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు టోపీలు, బ్యాడ్జీలు అందజేత

మాచర్ల, మార్చి 6 ప్రభాతవార్తః పట్టణంలోని ఆర్టీసీ డిపోలో బుధవార పల్నాడు జూనియర్ కళాశాల యాజమాన్యం సాగరమాత ఆలయ మహోత్సవాలు, మహాశివరాత్రిని పురస్కరిం చుకొని ఉద్యోగులకు, కార్మికులకు టోపిలు, బ్యాడ్జీలు, విజిల్స్ అందించారు. రోటరీ క్లబ్ సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో డీఎం పిచ్చయ్య, సీఐ ఇజ్రాయేల్, డిప్యూటి సూపరింటెండెంట్ జోజి, కళాశాల సెక్రటరీ పఠాన్ నాగూర్‌వలి, ప్రిన్సిపాల్ నూతలపాటి శివభాస్కర్, మర్రి వెంకటనారాయణ, ఆంజనేయశాస్త్రి, డాక్టర్ రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పోలీసుల కవాతు

మాచర్ల, మార్చి 6 ప్రభాతవార్తః రానున్న ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా బుధవారం పట్టణ సీఐ శరత్ ఆధ్వర్యాన పోలీసులు పట్టణంలో కవాతు నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలురోన్నత పాఠశాల నుంచి మెయిన్ రోడ్డు వరకు ఈ కవాతు సాగింది. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు.



## జడ్పీహెచ్ఎస్‌లో ఆడిటోరియం ప్రారంభం

మాచర్ల, మార్చి 6 ప్రభాతవార్తః పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బిగ్‌హెల్ప్ ఆడిటోరియంను బుధవారం బిగ్‌హెల్ప్ మేనేజింగ్ ట్రస్టీ మాటూరి సరోజిని ప్రారంభిచారు. ఈ సందర్భంగా పలువురు బిగ్‌హెల్ప్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక



కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అల్లి సురేష్, భాస్కర్‌బాబు, హెచ్ఎం షకీనా, రామారావు, వీరయ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## చర్చి 3వ వార్షికోత్సవానికి ఏర్పాట్లు



కారంపూడి, మార్చి 6 ప్రభాతవార్త: మండలంలోని ఒప్పిచర్ల గ్రామం పొట్టి శ్రీరాములు కాలనీలో ఉన్న ఆర్‌సీసీ మినిస్ట్రీస్ నిర్వహించు అపో. దేవదానం, దేవమణి మెమోరియల్ చర్చి 3వ వార్షికోత్సవం ఏర్పాటు పనులు ముమ్మరంగా చేస్తున్నట్లు చర్చి పాస్టర్ కె.సైమన్ బుధవారం తెలిపారు. చర్చి వార్షికోత్సవం గురువారం నిర్వహించనున్న నేపథ్యంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. 3వ వార్షికోత్సవానికి చత్తీస్‌ఘట్ నుండి ముఖ్య అతిథులుగా బి.ఏసుపాదం రానున్నట్లు తెలిపారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం నుండే ప్రత్యేక ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాస్టర్ సైమన్ తెలిపారు.

## నూతన సబ్‌స్టేషన్‌కు పీఆర్కే భూమిపూజ

విజయపురిసౌత్, మార్చి 6 ప్రభాతవార్త: మాచర్ల మండలం నాగులవరం, చింతలతండా గ్రామాల మధ్య రూ.7 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి



మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వైకాపా అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో కలిసి భూమిపూజ అనంతరం కొబ్బరికాయ కొట్టి, పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనంరెడ్డి ప్రభుత్వ ఏర్పడినప్పటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేస్తుందని, ప్రతి పల్లెలకు గ్రామాలకు రోడ్లు, మంచినీటి, విద్యుత్ సదుపాయాలు కల్పిస్తుందన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రైతులను అన్ని రకాలుగా ఆదుకుందన్నారు. గడిచిన 15 సంవత్సరాల నుంచి నాగులవరం, చింతలతండా చుట్టుపక్కల రైతుల పంటలకు సరైన విద్యుత్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా నాటి పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. నేడు జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఒక్క రైతుకు నాణ్యమైన విద్యుత్ ఇస్తూ, పంట రాయితీలు కల్పిస్తూ, రైతుబంధును సైతం ఇస్తూ, రైతుల సంక్షేమం కోసం కృషి చేశామన్నారు. రూ.7 కోట్ల వ్యయంతో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం వల్ల నాగులవరం, చింతలతండా, అనుపు, బెల్లంకొండవారిపాలెం, చుట్టుపక్కల గ్రామాల రైతుకు నాణ్యమైన విద్యుత్, అంతరాయం లేకుండా అందుతుందన్నారు. పగటిపూట తొమ్మిది గంటల విద్యుత్ ఇస్తూ, గృహాలకు, వాణిజ్య వినియోగదారులకు లోవోల్టేజీ సమస్య లేకుండా చేస్తున్నామన్నారు. ఈ విద్యుత్ సబ్‌స్టేషన్ వల్ల 1242 గృహవాణిజ్య సముదాయాలు, 693 వనయవసాయ కనెక్షన్లు, అంతేకాకుండా చిన్నచిన్న పరిశ్రమలకు లబ్ధిచేకూరుతుందన్నారు. అనంతరం గ్రామస్తులు, రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లు స్వామి, ఎంపీపీ తనయుడు బూడి శ్రీనివాసరావు, ఉప ఎంపీపీ పోతిరెడ్డి సుజాతకోటిరెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ ఛైర్మన్ బూడిద సైదులు, సర్పంచ్‌లు గోగిరెడ్డి వెంకట్రావమ్మా వెంకటేశ్వరరెడ్డి, శ్రీను, నాయకులు ఎంపీటీసీ సభావత్ సీతా బుజ్జినాయక్, ఉప సర్పంచ్ లచ్చునాయక్, హనుమంతునాయక్, మాణిక్యం, జయరాం, బీర్నీడి రమేష్, వెంకట్రామయ్య, బాలరాజు, గొట్టిముక్కల ఏడుకొండలు, గంటా శ్రీధర్, రామయ్య, అధికారులు ఈఈ హరిబాబు, డీఈ రామయ్య, ఏఈ రాంబాబు, జేఈ బాబూమియా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ఈవిఎం పరికాలు సిద్ధం: కలెక్టర్ రంజిత్ బాషా



బాపట్ల,మార్చి 6,ప్రభాతవార్త: పార్లమెంట్,శాసన సభ 2024 ఎన్నికలకు అవసరమైన ఈవిఎం యంత్రాలు కట్టుదిట్టమైన భద్రత మధ్య సిద్ధంగా ఉంచామని జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.పట్టణంలోని మార్కెట్‌యార్డులో ని ఈవిఎం గోదాములను రాజకీయ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మార్గదర్శకాల మేరకు అధునాతన సాంకేతి పరిజ్ఞానంతో రూపొందించి ఈవిఎం యంత్రాలు వినియోగిస్తున్నామన్నారు.బాపట్ల జిల్లా గా ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బాపట్ల జిల్లాలో 1510 పోలింగ్ కేందాలు ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాలకు మించి 20 శాతం అదనంగా ఈవిఎం యంత్రాలు సమకూర్చుకోవాలని ఎన్నికల కమీషన్ సూచించిందన్నారు.ఈ నేపద్యంలో 120 శాతంగా బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు,వివిప్యాట్స్ ఏర్పాటు చేశామన్నారు.ప్రస్తుతం బాపట్లలో 1812 బ్యాలెట్ యూనిట్లు సిద్దంగా ఉన్నాయన్నారు. అదే విధంగా కంట్రోల్ యూనిట్లు 1812 ఉంటే 1963 వివిప్యాడ్స్ యంత్రాలు నూటముప్పైశాతం ఈవిఎం గోదాములో సిద్దంగా ఉంచామని ఆయన తెలిపారు. ఎన్నికల విదుల్లో ఉండే ఉద్యోగులకు ఈవిఎం యంత్రాల నిర్వహణపై శిక్షణ ఇవ్వాలన్నారు. ఇందుకోసం నియోజకవర్గానికి 20 చొప్పున యంత్రాలు వినియోగించాలని ఎన్నికల కమీషన్ అదేశాలు ఇచ్చిందన్నారు. రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో 120 యంత్రాలను శిక్షణ కొసం కేటాయించామన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయిలో పారదర్శకంగా జరపడానికి రాజకీయ పార్టీల సమక్షంలో ప్రతి కార్యక్రమం నిర్వహిస్తున్నామనానద్రు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో సిహెచ్ సత్తిబాబు, ఆరు నియోజకవర్గాల ఈఆర్‌వోలు,ఈవిఎం గోడౌన్ జిల్లా నోడల్ అధికారి సుధాకర్‌బాబు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు,కలెక్టరేట్ ఏవో కృష్ణకాంత్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గడియార స్తంభం సెంటర్‌కు గాంధీచౌక్‌గా నామకరణం



బాపట్ల,మార్చి6,ప్రభాతవార్త: పట్టణంలోని గడియారస్తంభం సెంటర్‌కు గాంధీ చౌక్‌గా నామకణం చేయడం జరిగిందని శాసన సభ్యులు కోనా రఘుపతి తెలిపారు.పట్టణంలోని జిబీసి రోడ్డులో రోడ్డు విస్తరణలో బాగంగా రోడ్డు మద్యలో ఉన్న గాంధీ విగ్రహాన్ని తొలగించి మరోచోట ఏర్పాటు చేశారు.గాంధీ విగ్రహానికి బుధవారం శాసన సభ్యులు కోనా రఘుపతి పాలాభిషేకం చేసి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీపిత గాంధీ విగ్రహం ఏర్పాటుకు ఆర్యవైశ్య సంఘం సభ్యులు సహాకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం,యంగ్ మెన్ వైశ్య వారి అధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల శ్రీనివాసరావు,కొత్తమాసు సత్యనారాయణ,బూర్లె అనీల్,కోళ్ళపూడి సురేష్,కోళ్ళపూడి ఉపేంద్రగుప్తా,నాళం నరేష్,పల్లపోతు దిలీప్,యారం మణి,ఇమ్మడిశెట్టి రాము,బుర్రంశెట్టి సుజిత్,శ్రీను,ఎండూరి రమేష్,పారేపల్లి చంద్,పుల్లయ్యగుప్తా,కోళ్ళపూడి బుల్లిబాబు,నాగవరపు అనీల్,బొమ్మిశెట్టి ప్రసాద్,బూర్లె గురునాధం,బొగ్గవరపు శివ,వనమా అధినారాయణ,కొల్లిపర శ్రీనివాసరావు,వి.అఖీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటాం: అంబటి మురళీ కృష్ణ



పొన్నూరు, మార్చి 6,ప్రభాతవార్త: అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని కూడా ఇప్పిస్తామని నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని 19వ వార్డు, యానాది కాలనీలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో తొమ్మిది కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. విషయం తెలుసుకున్న అంబటి మురళీకృష్ణ సంఘటనా స్థలానికి వెళ్ళి బాధితులను ఓదార్చారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వైకాపా రాష్ట్ర అధికారప్రతినిధి యందేటి వెంకట సుబ్బయ్య బాధితులకు సంబంధించిన వివరాలను అంటికి వివరించారు. ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాలు ఏ పూట కాపూట రెక్కల కష్టం మీదే బ్రతికే కుటుంబాలని, వీరికి ప్రభుత్వంతో పాటు దాతలు కూడా వచ్చి ఆదుకోవాలని కోరారు. అంబటి మురళీకృష్ణ ఒక్కో కుటుంబానికి రూ.5వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రభుత్వం నుంచి రావాల్సిఆర్థిక సహాయం, ఇతర సౌకార్యలు ఏమైనా ఉంటే అందే విధంగా చూస్తామన్నారు. అంబటి వెంట షేక్ నాజర్, సుబ్రహ్మణ్యం, చాన్‌బాషా తదితర నాయకులున్నారు.

## నాగేంద్రస్వామి పుట్ట ఆదాయం రూ.87వేలు



పొన్నూరు, మార్చి 6,ప్రభాతవార్త: దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని దేవాదాయశాఖ బాపట్ల ఇన్‌స్పెక్టర్ వి.శ్యామల కోరారు. మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డ రోడ్డు సమీపంలో వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం(పుట్ట)లో భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను లెక్కించారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు వస్తే మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలంటే ప్రభుత్వంతోపాటు దాతల సహకారం కూడా అవసరమన్నారు. ఒండు హుండీలలోని కానుకలను లెక్కించగా రూ.87,553లు ఆదాయం వచ్చిందని మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం




పొన్నూరు, మార్చి 6,ప్రభాతవార్త: మహిళా సాధికారతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మురళీకృష్ణ కొద్దిసేపు మహిళలతో ముచ్చటించారు. మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రతి పథకము మహిళలను ఉద్దేశించే అమలు చేస్తున్నారన్నారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా మహిళలను పరిపుష్టం చేయాలన్నదే జగన్ ఆశయమన్నారు. ఈ నెల 10వ తేదీన మేదరమెట్ల వద్ద జరిగే సిద్ధం సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. ప్రతి ఒక్కరికి మంచి చేసిన జగన్మోహన్‌రెడ్డిని మహిళలంతా ఆశీర్వదించాలన్నారు. మహిళలతో కలిసి అంబటి ఫోటో దిగారు. పలువురు సెల్ఫీలు కూడా దిగారు.

## బీసీ డిక్లరేషన్ పట్ల హర్షం



పొన్నూరు, మార్చి 6,ప్రభాతవార్త: బీసీల సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా టిడిపి,జనసేన పార్టీలు ఉమ్మడిగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఐలాండ్ సెంటర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు, బాబూజగ్జీవన్‌రామ్, జ్యోతిరావ్‌పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలు జరుపుకున్నారు.జయహో బీసీ పేరుతో నిర్వహించిన వేదికపై చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ డిక్లరేషన్ ఆవిష్కరించారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టబోయే వివిధ అంశాలను ప్రస్తావిస్తూ బీసీ డిక్లరేషన్‌ను రూపొందించారన్నారు. బీసీలకు 50సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తామని ప్రకటించడం, నెలకు రూ.4వేలు పెన్షన్ ఇస్తామని చెప్పడం సముచిత స్థానం కల్పించడమేనన్నారు. 2024ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకురావాలని, అందుకు ప్రజలంతా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం





కొల్లిపర,మార్చి 6 ప్రభాతవార్త: మహాశివరాత్రి ఉత్సవాలు మండలంలోని గ్రామాల్లో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఉత్సవాల్లోభాగంగా శివాలయాల్లో వివిధ అభిషేకాలు నిర్వహించి శ్రీపార్వతీ పరమేశ్వరులను ఘనంగా పూజలు చేశారు. వల్లభాపురం, మున్నంగి, తూములూరు, దావులూరు, హనుమాన్‌పాలెం, అన్నవరం, అత్తోట, చివలూరు, సిరిపురం,దంతలూరు గ్రామాల్లోని శివాలయాల్లో పండితులు తెల్లవారు జామునుంచే వివిధ అభిషేకాలు నిర్వహించి శివలింగాన్ని సుందరంగా తీర్చి దిద్దారు.మండల కేంద్రం కొల్లిపర శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్వేశ్వరస్వామి దేవస్థానంలో పండితులు సుప్రభాతసేవ, అష్టోత్తర,గరికపూజ,ఏకాదశ రుద్రాభిషేకం తదితర పూజలు నిర్వహించారు.

## మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పర్యటన



కొల్లూరు, మార్చి 6, ప్రభాత వార్త : కొల్లూరు మండలంలోని చిలుమూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంను మాజీ మంత్రి వేమూరు నియోజకవర్గ టిడిపి నియోజకవర్గ టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు జెండా ఊపి బుధవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తొలుత చిలుమూరులోని ఉభయ లింగేశ్వరస్వామి గుడిలో పూజలు నిర్వహించారు. చిలుమూరు దళితవాడలో ఇంటింటికి తిరిగారు. అనంతరం కొత్త చిలుమూరు వెళ్ళి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, వేమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకర రాంబాబు, జనసేన వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్, బొందలపాటి చలమయ్య, పబ్బిశెట్టి సత్యకుమార్, ఎస్.రాఘవరావు, మున్నంగి విజయ్‌కుమార్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు



తెనాలి, మార్చి 6, ప్రభాత వార్త : స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. మహిళా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని విభిన్న అంశాల్లో మహిళలు పేరు ప్రఖ్యాతలు పొందాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికను, వైస్ ఛైర్మన్ అత్తోట నాగవేణిని మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున సన్మానించారు. సత్కారం అందుకున్న వారిలో అసిస్టెంట్ కమీషనర్ కె.అనూష, ఎంహెచ్‌ఓ కె.హెచ్.నిర్మల, అసిస్టెంట్ ఇంజనీర్ కె.లక్ష్మీప్రసన్నదివ్య, శానిటనీ ఇన్‌స్పెక్టర్ వై.అనుపమలు ఉన్నారు. వైస్ ఛైర్‌పర్సన్ మాలేపాటి హరిప్రసాద్, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకురాతి రామచంద్రరావు, మేనేజర్ కె.అప్పలరాజు, అసిస్టెంట్ సిటీ ప్లానర్స్ సుబ్బారావు, సుధాకర్, రెవెన్యూ ఆఫీసర్ సోమశేఖర్ యాదవ్, డి.మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

## 'ఆధ్యాత్మిక చింతనకు తోడ్పాటు అభినందనీయం'



తెనాలి, మార్చి 6, ప్రభాతవార్త : స్థానిక గాంధీచౌక్‌లోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ద్వాదశాక్షరి మహా మంత్రం కోటిలేఖన మహాయజ్ఞ పత్రికలను ఆవిష్కరించారు. ఇఎల్‌వి అప్పారావు ఆధ్యాత్మిక చింతనకు తోడ్పాటును అందిస్తూ ఈ ప్రతులను ముద్రించేందుకు సహకరించడం అభినందనీయమని ఆలయ ఈవో అవుతు శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇఎల్‌వి అప్పారావు మాట్లాడుతూ మహిమాన్వితుడైన వీరబ్రహ్మేంద్రస్వామి వారి ద్వాదశాక్షరి మహా మంత్రం కోటి లేఖన మహాయజ్ఞంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరలించాలన్నదే తన అభిలాషగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగభాస్కర్, సాధనాల కేశవరావు, తన్నీరు శివశంకర్, అందేబాల చంద్రమౌళి, రాంబాబు, తన్మయి, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌పై బిసి మహిళా అభ్యర్థి గెలుపు తథ్యం: ఆర్కే



మంగళగిరి, మార్చి 6,ప్రభాతవార్త : నారా లోకేష్‌పై వైసీపీ మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి పార్టీ సమన్వయకర్త మురుగుడు లావణ్య గెలుపొందడం తథ్యమని మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే అన్నారు.మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని గణపతి నగర్‌లోగల విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మురుగుడు లావణ్య ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎమ్మెల్యే ఆర్కే,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల హాజరయ్యారు.ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎస్సీ,ఎస్టీ,బిసీ,మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేశారన్నారు.సీఎం జగన్మోహనరెడ్డి అంతకుమించి బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.మంగళగిరి నియోజకవర్గంలో మురుగుడు లావణ్యను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.బిసి పద్మశాలి సామాజిక వర్గ మహిళా అభ్యర్థిని బరిలో దింపారని చెప్పారు.గత ఐదేళ్ళలో మంగళగిరిలో జరిగిన అభివృద్ధి రాష్ట్రంలో అమలవుతున్నసంక్షేమ పథకాలను చూసి లావణ్యను ఆదరించాలని కోరారు.మురుగుడు లావణ్య మాట్లాడుతూ పద్మశాలి చేనేత వర్గానికి చెందిన తనకు సీఎం జగన్మోహనరెడ్డి మంగళగిరి నుంచి పోటీచేసే అవకాశం ఇచ్చారన్నారు.అన్ని సామాజిక వర్గాలవారు సహకరించి ఆదరించాలని కోరారు. మురుగుడు సత్యం వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత జంబోగోడుగుల కోసం దరఖాస్తుల ఆహ్వానం



మంగళగిరి, మార్చి 6,ప్రభాతవార్త : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మంగళగిరి ఉచితంగా పంపిణీచేయబోయే జంబోగొడుగుల కొరకై ఆశావహులు నుండి దరఖాస్తు చేసుకోవాలని మంగళగిరి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ ఇసునూరు అనిల్ చక్రవర్తి కోరారు.రానున్న మందు వేసవిలో పెరగనున్న ఎండల దృష్ట్యా రహదారుల వెంబడి చిన్నచిన్న వృత్తి వ్యాపారలను నిర్వహించుకునే చిరు వ్యాపారులకు ఉచితంగా జంబో గొడుగులను పంపిణీచేయాలని సంకల్పించారు. కావలసినవారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంగళగిరి ఫోన్ నెంబర్ 9492085544కు ఫోన్ చేసి మీ వివరాలు తెలియజేసి దరఖాస్తు చేసుకొవాలన్నారు.

## 'ఉండవల్లిలో రంగా విగ్రహాన్ని ఏర్పాటుచేస్తాం'



తాడేపల్లి , మార్చి 6,ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఉండవల్లిలో మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మంగళగిరి ఎమ్మెలే ఆర్కే హామీ ఇచ్చారు.నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆర్కేను కాపు జేఏసి నాయకులు జొన్నాదుల రాజేష్ తదితరుల కలిశారు.గత టిడిపిప్రభుత్వ హాయాంలో ఉండవల్లిలో రంగా,దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి ల విగ్రహాలను తొలగించారని నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ రంగా,వైఎస్సార్ విగ్రహాల ఏర్పాటుకు స్థలాన్వేషణ చేయాలని వెంటనే విగ్రహాలను ఏర్పాటుచేయిస్తానని హామీ ఇచ్చారు. కాపు జాగృతి ఉండవల్లి గ్రామ అధ్యక్షులు కొప్పొలు ప్రదీఫ్‌కుమార్,సెక్రటరీ దాసరి దుర్గా మల్లేశ్వరరావు,ట్రెజరర్ గాజుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద పూర్తి భద్రత



రేపల్లె, మార్చి 6, ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేయటం అభినందనీయమని ఆర్డీవో యేలా షారోన్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, మందులు, ఇతర వసతులు సక్రమంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా జరుగుతున్నట్లు తెలియచేశారు.

## పేదలకు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ



రేపల్లె, మార్చి 6, ప్రభాతవార్త : రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పేదలకు ఇచ్చిన ఇండ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం రికార్డు స్థాయిలో జరుగుతుందని కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం 2, 3 వార్డులలో జగనన్న కాలనీ నివేశన స్థలాలకు సంబంధించి రూపాయి ఖర్చు లేకుండా లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్‌పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైసిపి ప్రభుత్వందేనన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీకి అండగా నిలవాలన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సంబరాలు



రేపల్లె, మార్చి 6, ప్రభాతవార్త : ప్రైమరీ విభాగం నుండి 1వ తరగతిలోకి ప్రవేశిస్తున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డేను భాష్యం పాఠశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సునిత మాట్లాడుతూ పిల్లలు కౌమరదశలో వారు పాటించాల్సిన విధులను ముఖ్యమైనవిగా మూడు తెలియచేశారు. ఆడుకోవటం, ఆహారంతినడం, చదువుకోవడం వీటిని సక్రమంగా నిర్వహించాలన్నారు. శారీర ధృఢత్వం ఆటల వలన పెరుగుతుందన్నారు. శుభ్రమైన ఆహారం తీసుకోవటం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. చదువుకోవటం వలన ఉన్నత శిఖరాలనధిరోహించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనసేన-టిడిపి నేతల ఆత్మీయ సమావేశం



తెనాలి, మార్చి 6, ప్రభాత వార్త : ఉమ్మడి ప్రణాళికతో పెద్దల ఆశీర్వచనంతో రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి పరిపాలనకు చరమగీతం పాడటమే ప్రధాన అజెండాగా జనసేన, తెలుగుదేశం పార్టీలు ముందుకు సాగుతున్నాయని తెనాలి నియోజకవర్గంలో కూడా తెలుగుదేశం, జనసేన బాయి బాయి అంటూ రానున్న ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పని చేయాల్సిన ఆవశ్యకతపై నియోజకవర్గంలో పట్టునున్న ఆలపాటి సూచనలు నిరంతరం పాటిస్తూ ముందుకు వెళ్ళడం జరుగుతుందని తెలుగుదేశం కార్యకర్తలకు, జనసేన కార్యకర్తలతో సమానంగా అండగా నిలుస్తానని ఉమ్మడి అజెండా అభ్యర్థిగా తెనాలి నియోజకవర్గానికి పోటీ చేయనున్న నాదెండ్ల మనోహర్ అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌వీఆర్ కన్వెన్షన్ హాలులో తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నపుడు అధికార పక్షం భౌతికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేసిన అంశం పొత్తు విఫలం కావాలని చేసిన ప్రయత్నం మనమంతా సమిష్టిగా తిప్పికొట్టగలిగామన్నారు. ఎన్ని రాజకీయాలు చేసినా రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా తెలుగు ప్రజలకు మంచి భవిష్యత్ కల్పించాలని ఉమ్మడి అజెండాతో మన నాయకులు ముందుకు వచ్చాయని వారికి అండగా మనమంతా పని చేసేందుకు సంసిద్ధులమయ్యామని అన్నారు. రైతులతో పాటు కౌలు రైతులకు కూడా సమన్యాయం జరిగే కార్యచరణకు పెద్ద పీట వేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలనలో 3వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అకాల వర్షాల వల్ల వరుసగా తొమ్మిది సార్లు పంటను కోల్పోయే పరిస్థితి దాపురించిందన్నారు.

**టిడిపి-జనసేన కలయిక అపూర్వం: ఆలపాటి రాజా**

మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ తెనాలి నియోజకవర్గ సమన్వయ కర్త ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన కలయిక అపూర్వం అన్నారు. రాజకీయాలు, రాజకీయ పోకడలు ఈ ప్రాంత ప్రజలకు తెలియనివి కావన్నారు. 1989నుండి 2019వరకు జరిగిన ఎన్నికల ప్రక్రియలో ఓ వర్గాన్ని దూరం చేసుకోవడం వల్ల ఓటమి పాలయ్యామని గుర్తు చేశారు. కాకుంటే ఈ రోజు పొత్తు అనివార్యమని, పొత్తు ద్వారా ఉమ్మడి అభ్యర్థులుగా బరిలో నిలవనున్న గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పెమ్మసాని చంద్రశేఖర్, తెనాలి అసెంబ్లీ అభ్యర్థిగా నాదెండ్ల మనోహర్ ఘనం విజయం సాధించడం వెనుక తెలుగుదేశం శ్రేణులు, జనసేన శ్రేణులు సమిష్టిగా పని చేయాల్సిన ఆవశ్యకతను విశ్లేషించారు. గడచిన నాలుగు సంవత్సరాల పది నెలల పాలనలో సంక్షేమం ముసుగులో రాష్ట్రంలో సంక్షోభం తాండవిస్తుందన్నారు విరాళాలు తీసుకుంటూ విగ్రహాలు పెడుతున్నారని తెనాలి బండ్ విగ్రహాల ఏర్పాటుపై ఆలపాటి ఆరోపణలు గుప్పించారు. పార్లమెంట్ అభ్యర్థికి తెనాలి నియోజకవర్గంలో ఎంత మెజార్టీ వస్తుందో అసెంబ్లీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌కు కూడా అంతే మెజార్టీ వచ్చేలా పని చేయడం ద్వారా తెలుగుదేశం కార్యకర్తల దమ్ము, ధైర్యం తెలుస్తాయన్నారు. లోకల్ నాయకులు గెలవాలని జగన్ ఓడిపోవాలని కొందరు కోరుకుంటున్నారని అలాంటి ఆలోచనలకు స్వస్తి పలకాలన్నారు. సంక్షేమం ముసుగులో ఇళ్ళ పట్టాలు పంపిణీ పేరుతో 150కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో మహిళా కమీషన్ మాజీ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి, జెట్టి రేణుక, పెండ్యాల వెంకట్రావు, అన్నాబత్తుని జయలక్ష్మీ, హరిదాసు గౌరీశంకర్, మాదల కోటేశ్వరరావు, రావి చిన్ని, కరణం వెంకటేశ్వరరావు, తాడిబోయిన హరిప్రసాద్, భీమరవపు సాంబిరెడ్డి, తోటకూర రమణరావు, ఈదర పూర్ణచంద్, వేమూరి విజయభాస్కర్ తదితర ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివరాత్రికి గోవాడ ఆలయంలో విస్తృత ఏర్పాట్లు

అమృతలూరు, మార్చి 5, ప్రభాత వార్త: మార్చి 8వ తేది మహాశివరాత్రి సందర్భంగా 100సంవత్సరాలు పైన చరిత్ర కలిగిన గోవాడ శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవస్థానం అత్యంత వైభవంగా నిర్వహించే తిరునాళ్ల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు చేశామని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఆలపాటి రమాదేవి ఇఓ ఈమని అశోక్‌రెడ్డి తెలిపారు. శివరాత్రికి భక్తులకు ఉచిత స్వామి దర్శనంతో ఉంటుందని, స్వామి దర్శనానికి రూ.100, రూ.50, రూ.20ల ఆన్‌లైన్ టిక్కెట్లు ఆలయం వద్ద ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శివరాత్రి ముందు రోజు 7వ తేది పశుప్రదక్షణి జరుగుతుందని, రాత్రి అభిషేకాలు ప్రారంభమౌతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ బాలకోటేశ్వరస్వామిని దర్శించుకొని స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు. బుధవారం ఏకాదశి సందర్భంగా గోవాడ గ్రామంలో శ్రీ బాలకోటేశ్వరస్వామి హుండీలను ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన ఎ.రమాదేవి, ఇఓ ఈమని అశోక్‌రెడ్డి, అర్చకులు శ్రీధర్ శర్మ, శ్రీనివాసరావు, ఆలయ ట్రస్టు మాజీ చైర్మన్‌లు మండవ శ్రీరామమూర్తి, సుబ్బారావు, ఆలపాటి సాంబశివరావు, లక్ష్మయచౌదరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూచిపూడి-గోవాడ రోడ్డుకు మరమ్మతులు



వార్త ప్రభావం


అమృతలూరు, మార్చి 5, ప్రభాత వార్త: కుచిపూడి నుండి గోవాడ వరకు చెరుకుపల్లి ఆర్‌అండ్‌బి రోడ్డుకు ప్యాచ్ వర్క్ పనులను ఆర్‌అండ్‌బా అధికారులు చేపట్టారు. తెనాలి నుండి చెరుకుపల్లి వెళ్లె ఆర్‌అండ్‌బి రోడ్డు కూచిపూడి నుండి గోవాడ వరకు మరమ్మతులకు నోచుకోక ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని జనవరి 18వ తేది అధ్వానస్థితిలో తెనాలి-చెరుకుపల్లి అర్‌అండ్‌బి రహదారి అని వార్తలో ప్రచురించిన కధనానికి అధికారులు స్పందించి ప్యాచ్ వర్క్ మరమ్మతులు చేపట్టారు. మరమ్మతులను చూసిన ప్రయాణికులు ఎన్నాళ్లకు ఈ రోడ్డుకు మోక్షం కలిగింది అని చర్చించుకుంటున్నారు. రోడ్డు మరమ్మతు పనులను ఆర్‌అండ్‌బి ఎఇ కృష్ణారావు పర్యవేక్షిస్తున్నారు. బాపట్ల ఆర్‌అండ్‌బి డిఇ లక్ష్మీనారాయణ పనులను తనిఖీ చేశారు.

# ఎస్టీ కాలనీలో భారీ అగ్నిప్రమాదం

### -ఇళ్లల్లోని వస్తువులన్నీ బుగ్గిపాలు: అర్ధరాత్రి ఊహించని పరిణామం

పొన్నూరు, మార్చి 6,ప్రభాతవార్త: పట్టణంలోని 19వ వార్డు ఎస్టీ కాలనీలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదానికి కాలనీవాసులు ఉలిక్కిపడ్డారు. వివిధ పనుల నిమిత్తం వేరే గ్రామాలకు వెళ్ళడంతో ప్రాణనష్టం తప్పింది. అయితే ఇంట్లో దాచుకున్న నగదుతోపాటు ఇంట్లోని వస్తువులన్నీ బుగ్గిపాలయ్యాయి. అర్ధరాత్రి కావడంతో చుట్టు పక్కల వారు కూడా నిద్రలో ఉండడంతో పెను ప్రమాదం సంభవించిన ఏడు ఇళ్ళు అగ్నికి పూర్తిగా ఆహుతయ్యాయి. ఇందులో నివశిస్తున్న తొమ్మిది కుటుంబాలు కట్టుబట్టలతో నిరాశ్రయులయ్యారు. డ్వాక్రా సంఘాల సభ్యులుగా ఉండడంతో ఇటీవల రుణాలు మంజూరు చేయడంతో ఆ నగదు కూడా ఇంట్లో పెట్టడంతో అగ్ని ప్రమాదంలో నగదు కూడా కలి బూడిదైయిందని పలువురు బాధితులు ఆవేదన చెందుతున్నారు. అసలే...పేద వర్గానికి సంబంధించిన తాము రెక్కల కష్టం మీదు సంపాదించుకున్న నిత్యావసర వస్తువులు, పలు గృహోపకరణాలు బుగ్గిపాలవడంతో వారి ఆవేదనకు అంతేలకుండా పోయింది. ఎంతో మంది వచ్చిన ఓదార్చినా వారి ఓదార్పులు బాధితుల ఆవేదన ఆపలేకపోయాయి. ప్రమాదం విషయం తెలుసుకున్న తక్షణమే అగ్నిమాపకశాఖాధికారులు వచ్చినప్పటికీ వారు వచ్చే టప్పటికే జరగాల్సిన నష్టం అంతా జరిగిపోయింది. ఇక తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణ సింగ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ, ఇతర సిబ్బంది వచ్చి నష్టపోయిన బాధితుల వివరాలను సేకరించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. ప్రమాదం విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సంఘటనా స్థలానికి వచ్చి బాధితులను ఓదార్చారు. తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రెవెన్యూ వారు కూడా ఈ విషయంలో తాత్సార ధోరణి అవలంభించకుండా బాధితులకు తక్షణమే సాయం చేయాలని డిమాండ్ చేశారు. వారికి ప్రభుత్వం ఏ మేరకు సాయం చేస్తుందో ఆ మేరకు చేయాలన్నారు. నరేంద్రకుమార్ బాధితులకు నగదును అందజేశారు. అర్బన్ సిఐ పొన్నూరు భాస్కర్ తమ వంతుగా బాధితులకు సహా సహకారాలు అందజేశారు. జరిగిన ప్రమాదాన్ని ఎవరూ భర్తీ చేయలేరని, బాధితులు ధైర్యంగా ఉండాలని కోరారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, వైకాపా రాష్ట్ర అధికార ప్రతిని యందేటి వెంకట సబ్బయ్య నాయకులతో, అధికారులతో మాట్లాడి ప్రమాదం యొక్క నష్టాన్ని, బాధితుల యొక్క దీనస్థితిని వివరించారు. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ జి.సురేంద్ర సంఘటనా స్థలానికి వచ్చి బాధితులకు అండగా ఉంటామన్నారు. బాధితులు ధైర్యాన్ని కోల్పోవద్దన్నారు. గృహ నిర్మాణశాఖ అధికారులు వీరికి ఇంటి నిర్మాణాలు చేసే విధంగా ఆలోచన చేయాలన్నారు. అందుకు సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్లను ఇవ్వాలని తహశీల్దార్‌క సూచించారు. బాధితులు కోలుకొనే వారకు పునరావాసాన్ని కల్పించడంతో పాటు వారికి ఆహార పదార్థాలను కూడా అందించాలని మునిసిపల్ కమీషనర్ సీఎంఏ నయీం అహ్మద్‌ను ఆదేశించారు. ప్రభుత్వం తరపున ఒక్కో కుటుంబానికి 20కిలోల బియ్యం, పంచదార, కందిపప్పును తహశీల్దార్ అందజేశారు.









**గృహాలు కోల్పోయిన బాధితులు:** కొమరగిరి మల్లేశ్వరరావు, తలపల భారతి, తలపల శ్రీనివాసరావు, అద్దూరి శ్రీనివాసరావు, అద్దూరి శివ మల్లిఖార్జునరావు, పొదిలి కృష్ణ, పొదిలి శ్రీనుబాబు, చలంచర్ల పోలమ్మ, పోలుబోయిన సరోజినమ్మ ఉన్నారు.

# భారీ ఆఫర్ అందుకున్న ముద్దుగుమ్మ



టాలీవుడ్ మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్స్‌లో మీనాక్షి చౌదరి ఒకరు..రీసెంట్‌గా సూపర్ స్టార్ మహేష్‌బాబు నటించిన 'గుంటూరు కారం'లో కూడ ఆమె అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే.. ఇపుడు ఫైనల్‌గా మీనాక్షిచౌదరి భారీ అందుకుం దనే టాక్ విన్పిస్తోంది.. కోలీవుడ్ బిగ్‌స్టార్ దళపతి విజయ్ సినిమాలో ఆమె నటించే అవకాశం ఉందని అనుకుం టున్నారు. విజయ్ 69వ మూవీ కోసం అభి మానులు వెయిట్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో ఆమె నటిస్తుందో లేదో పూర్తి క్లారిటీ రావాల్సి ఉంది..

# నీవు నాకు ఎంతో శక్తిని ఇచ్చావు..



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, స్నేహాల పెళ్లిరోజు బుధవారం.. సాధారణంగానే భార్య స్నేమపై ఎంతో ప్రేమ కురిపించే బన్నీ నేడు అంతకు మించి అన్నట్టు సోషల్ మీడియా ద్వారా పోస్టును షేర్‌చేసి ఆశ్చర్యపరిచారు.. భార్య స్నేహాపై తనకున్న ప్రేమను మరోమారు ఈపోస్ట్ ద్వారా వెల్లడించారు.. స్నేహాతో ఉన్న ఫొటోను షేర్ చేశారాయన.. హ్యాపీ అనివర్సరీ క్యూటీ.. 13 ఏళ్లు పూర్తయ్యింది. నీతో బంధం కారణంగానే నేను ఇంత సంతోషంగా ఉన్నా ను.. నీవు నాకు ఎంతో శక్తిని ఇచ్చావు.. మనం ఇద్దరం ఇలా మరిన్ని వివాహ వార్షికోత్సవాలు జరుపుకోవాలని కోరుకుం టున్నాను.. అంటూ కామెంట్ పెట్టారు.. కెరీర్ పరంగా చూస్తే అల్లు అర్జున్ ప్రస్తుతం పుష్ప2 షూటింగ్‌లో ఉన్నారు. ఎంత బిజీగా ఉన్నా కూడా ఈ పత్యేక రోజును స్నేహాతో బన్నీ గడుపుతూ ఉంటారు.





# కన్ఫర్మ్.. 'చరణ్16' లో జాన్వీ




గ్లోబల్ మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా, దర్శకుడు శంకర్‌తో భారీ చిత్రం 'గేమ్ ఛేంజర్' చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈ సినిమా శంకర్‌కు , చరణ్‌కు 15వ సినిమా.. దీని తర్వాత చరణ్ దర్శకుడు బుచ్చి బాబు సానాతో మరో చిత్రం చేయబోతున్నారు.. ఈసినిమాపై కూడా మేకర్స్ చాలా నమ్మకంతో ఉన్నారు. ఇపుడు ఈచిత్రం నుంచి అధికారిక ప్రకటన వచ్చింది.. చరణ్ 16లో హీరో యిన్‌గా జాన్వీకపూర్‌ను కన్ఫర్మ్ చేశారు. కాగా బుధవారం జాన్వీ పుట్టిన రోజు సందర్భంగా ఈ అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నాయి.

# ఎన్టీఆర్ 'దేవర' నుంచి జాన్వీలుక్




యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా ప్రముఖ దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కు తున్న పాన్‌ఇండియా చిత్రం 'దేవర'.. భారీ అంచనాల మధ్య షూటింగ్ పూర్తిచేసుకుం టోంది. ఈచిత్రంలో ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ నటి జాన్వీకపూర్ హీరో యిన్‌గా నటిస్తోంది... బుధవారం జాన్వీ పుట్టినరోజు సందర్భంగా ఓ పోస్టర్‌ను అభిమానుల కోసం విడుదల చేశారు. ఇది వరకే వచ్చిన ఫస్ట్‌లుక్ జాన్వీ చాలా సింపుల్‌గా కన్పించగా, తాజాగా విడుదలైన పోస్టర్‌లో కొంచెం డిఫరెంట్ ఉంది.. మంచి ఫెస్టివ్ మోడ్‌లో జాన్వీ కన్పిస్తోంది. ఈచిత్రంలో జాన్వీ తంగం అనే అమ్మాయిగా కన్పించనుంది. ఈచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తగా నిర్మిస్తున్నాయి.

# ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్



కోలీవుడ్ విడుదలైన డిఫరెంట్‌చిత్రాల్లో రజనీకాంత్'లాల్ సలాం' ఒకటి.. ఈచిత్రంలో యంగ్ హీరో విష్ణు విశాల్, నటుడు శ్రీకాంత్ నటించారు. సూపర్‌స్టార్ రజనీకాంత్ ముఖ్యఅతిథిగా సినిమా అంతా అలరించారు. ఈచిత్రం తెలుగు, తమిళ్‌లో విడుదలైంది. ఇపుడు ఈచిత్రాన్ని దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసిందని టాక్.. దీని ప్రకారం ఈచిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో మార్చి 9న వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.. దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.. ఈచిత్రానికి రజనీకాంత్‌కుమారెర్త ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వం వహించారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. లైకాప్రొడక్షన్స్ నిర్మించింది.

# ట్రిల్లింగ్ రైడ్‌తో శర్వానంద్ తదుపరి చిత్రం



యంగ్ టాలెంటెడ్ హీరో శర్వానంద్ బర్త్‌డే సందర్భంగా సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.. దీంతోపాటు ఆయన చేస్తున్న , చేయనున్న సినిమాలపై ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ ఇస్తున్నారు. ఈచిత్రాల్లో తన 35వ చిత్రం మొదల 'మనమే' అంటూ అనైన్స్ చేశారు.. 36వ చిత్రం మంచి



అడ్వెంచర్ రైడ్‌గా అనౌన్స్‌చేశారు. యువ దర్శకుడు అభిలాష్‌రెడ్డి కంకర ఈచిత్రాన్ని తెరకెక్కించనున్నారు.. ఈమేరకుమేకర్స్ ఓ సాలిడ్ పోస్టర్‌తో ఈచిత్రాన్ని రివీల్ చేశారు. ఒక అడ్వెంచర్ బైక్‌తో డర్ట్ ట్రాక్‌పై దూసుకెళ్తున్న శర్వానంద్ పిక్‌తో థ్రిల్ రైడ్‌ను అందించారు.. మరి శర్వా కూడ ఈ చిత్రం పట్ల మంచి ఎగ్జయిటింగ్‌గా ఉన్నారని తెలుస్తోంది.. ఈచిత్రానికి జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది.

# శర్వానంద్ మూవీ టైటిల్ 'మనమే'

ప్రామిసింగ్ హీరో శర్వానంద్ తన 35వ చిత్రాన్ని టాలెంటెడ్ దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో చేస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో శర్వానంద్ పూర్తిగా కత్త లుక్‌లో అలరించనున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత..



కృతి ప్రసాద్, ఫణి వర్మ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఏడిద రాజా ఈచిత్రానికి అసోసియేట్ నిర్మాత.. ఈచిత్రానికి మనమే అనే ఆహ్లాదకరమైన టైటిల్‌ను లాక్ చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ ఆకుట్టుకుంది.. లండన్ నేపథ్యంలో ఈచిత్రం సాగుతుందని తెలిసింది.

# అల్లరి నరేష్ 'ఆ ఒక్కటీ అడక్కు' సాంగ్


హీరో అల్లరి నరేష్ తాజా చిత్రం ఆ ఒక్కటీ అడక్కు... మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహనిర్మాత.. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేశారు.. బుధవారం లీడ్ పెయిర్ అల్లర నరేష్, ఫరియా అబ్దుల్లాపై చిత్రీకరించిన ఫస్ట్‌సింగిల్ ఓహ్ మేడమ్... ను సంగీత



దర్శకుడు థమన్ విడుదల చేశారు.. మనసుని హత్తుకునే మెలోడీ నంబర్స్ స్కోర్ చేయటంలో స్పెషలిస్ట్ అయిన గోపీసుందర్ మంచి మెలోడీ అందించారు. భాస్కరభట్ల సాహిత్యం అందించారు. ఈ జోడీ తెరపై ఫ్రెష్‌గా కన్పించింది.. ఈచిత్రం మార్చి 22న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఓటిటి స్ట్రీమింగ్‌కు 'భ్రమయుగం' రెడీ

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి హీరోగా నటించిన తాజా చిత్రం భ్రమయుగం... థియేటర్లలోకి వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకుంది.. ఈచిత్రానికి రాహుల్ సదాశివన్ దర్శకత్వం వహించారు.. అభిమానులకు ఈచిత్రం మంచి ట్రీట్ ఇచ్చింది.. మలయాళంలో మంచి హిట్‌గా నిలిచింది.. ఇపు డు ఓటిటి రిలీజ్‌కు సిద్ధమైంది.. ఈసినిమా స్ట్రీమింగ్ హక్కులను సోనీలివ్ సొంతం చేసుకుంది.. ఇపుడు అధికారికంగా ఈ చిత్రం ఓటిటి రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు.. మార్చి 15న మలయాళం సహా, తెలుగు, తమిళ భాషల్లో రానున్నట్టు కన్ఫర్మ్‌చేశారు.. క్రిస్టో జూనియర్ సంగీతం అందించారు.. వైనాట్ స్టూడియోస్, నైట్‌షిఫ్ట్ స్టూడియోస్ ఎల్ఎల్‌పి సంయుక్తంగా నిర్మించాయి.



# 'బుల్లెట్' ప్రీరిలీజ్ ఈవెంట్

శ్రీ బండి సదానంద్, మెమరీ మేకర్స్ సోమిశెట్టి హరికృష్ణ సమర్పణలో తుమ్మూరు కోట ఫిలిం సర్క్యూట్ బ్యానర్‌పై నిర్మించినచిత్రం బుల్లెట్... చౌడప్ప దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో హీరో రవి వర్మ, సంజనా సింగ్, ఆలోక్ జైన్, మనీషా దేవ్, జీవ, విజయ రంగరాజు, సంధ్యశ్రీ, నర్సింగ్‌యాదవ్, జబర్దస్‌నత అప్పారావు ప్రధాన పాత్రలు పోషించారు. మార్చి 8న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వ



హించింది. ముఖ్యఅతిథులుగా మెగా ప్రొడ్యూసర్ ఏఎం రత్నం, దర్శకుడు వి.సముద్ర తదితరులు పాల్గొన్నారు. ఏఎం రత్నం మాట్లాడుతూ, ఈసినిమా టైటిల్‌కు తగ్గట్టే ఆరడుగుల బుల్లెట్‌ను ఇందులో హీరోగా సెలక్ట్ చేశారని, ప్రతిసినిమాకు ప్రీరిలీజ్ చాలా ఇంపార్టెంట్ అన్నారు. ఈసినిమా విజయం సాధించి అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. దర్శకుడు వి. సముద్ర మాట్లాడుతూ, ఈచిత్రం పెద్ద విజయంసాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచక్ర ఎండి హరినాథ్, హీరో రవివర్మ, చిత్ర దర్శకుడు చౌడప్ప, బండి సదానంద్, సహనిర్మాత గోపాల్ తదితరులు మాట్లాడారు.

# సైంధవ్ : టీవీ ప్రీమియర్‌కు సన్నాహాలు

టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం సైంధవ్.. శైలేష్ కొలను తెరకెక్కించారు.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల అభిమానం చూరగొంది.. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా థియేటర్లలో రిలీజై హిట్ అందుకుంది.. బాక్సాఫీసు వద్ద మంచి



వసూళ్లను కూడా రాబట్టుకుంది.. ఇపుడు ఈసినిమా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి రెడీ అయ్యింది.. ప్రముఖ టివి ఛానల్ ఈటీవి ఈ సినిమా శాటిలైట్ హక్కులను సొంతం చేసుకుంది. ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు సైంధవ్ ప్రసారం కానుంది.. రుహాని శర్మ, శ్రద్ధాదాస్, ఆండ్రియా జెరేమియా, నవాజుద్దీన్ సిద్ధిఖీ కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు.

# 'కల్కి 2898 ఎడి' స్పెషల్ ట్రీట్!

పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ హీరోగా, దర్శకుడు నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్‌వరల్డ్ మూవీ 'కల్కి 2898 ఎడి' ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే.. ఈచిత్రం కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం షైట్ ఇపుడు చివరి దశకు చేరుకుంది.. ఈనెలలోనే సినిమా ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేయబోతున్నారు. తాజా అప్‌డేట్ ప్రకారం మహాశివరాత్రి కానుకగా ప్రమోషన్స్ స్టార్ట్ కానున్నాయని తెలిసింది.. కమల్ హాసన్, అమితాబ్‌బచ్చన్, దీపికాపడుకొనే, దిశా పటానీ తదితర స్టార్లు ఇందులో నటిస్తున్న ఈచిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు వైజయంతీమూవీస్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది.



7-3pg5exHNWMJQE.qxd:7-3pg5exHNWMJQE.qxd 01/01/01 6:55 AM Page 1



# దేశంలోనే తొలిసారి మత్స్యకారుల రాజకీయ పార్టీ


తమిళనాడులో ప్రారంభమైన మత్స్యకారుల పార్టీ ఎన్ఎంకె

## తమిళనాడులో ఎన్ఎంకె పేరుతో ప్రారంభం

### తడ జాలర్ల నేతకు స్థానం

**తడ, మార్చి 6 ప్రభాతవార్త:** భారతదేశ చరిత్రలోనే మత్స్యకారుల ఆధ్వర్యంలో ఒక రాజకీయ పార్టీ బుధవారం ప్రారంభించారు. తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లలో జాలర్ల సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపిన నాయకులు కలిసి నైదల్ మక్కల్ కచ్చి (ఎన్ఎంకె) పేరుతో ఆ రాజ కీయ పార్టీ ప్రారంభమైంది. చెన్నైలోని కాశీమేడు ఫిషింగ్ హార్బర్ వద్ద పార్టీ పేరును ప్రకటిం చారు. దీనికి అధ్యక్షులుగా తమిళనాడులో 40 ఏళ్లుగా ఉద్యమం చేస్తున్న కు.భారతిని ఎన్ను కున్నారు. 32 మంది ముఖ్య కమిటీలో తిరుపతి జిల్లా తడ మండలం పూడికుప్పానికి చెందిన ఆర్.శివాజీ కూడా ఉన్నారు. సుమారు 400 మంది ఈ పార్టీ ప్రారంభో త్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమిళ నాడులో 12 శాతం, ఏపీలో 13 శాతం ఉన్న మత్స్యకారులకు వారి జనాభా ప్రాతిపదికన ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా చట్టసభలలో ఎన్నికలకు సీట్లు ఇవ్వడం లేదని ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు పేర్కొ న్నారు. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయడం లేదని, 2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతోందని చెప్పారు. ఇప్పటికే ఫిష్‌కాన్ సంప్రదాయ మత్స్యకార సంఘం, సముద్రతీర మత్స్యకారుల సంఘం, పులికాట్ జాలర్ల సంఘం వంటి పేర్లతో మత్స్య కారులు తమ సమస్యల కోసం ఆందోళనలు జరుపుతున్నారు. అయితే ఒక రాజకీయ పార్టీని తొలిసారిగా వారు స్థాపించుకున్నారు. సముద్ర తీరాలు, పులి కాట్ వంటి సరస్సు తీరాలతో పాటు వివిధ డ్యామ్‌లవద్ద నివాసాలు ఉండి మత్స్య సంప దను వేటాడి జీవించే వారు మత్స్యకా రులుగా ఉన్నారు. వీరిని తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెందిన గ్రామాల్లో పట్టపు వారుగాను, కృష్ణా, గుంటూరు వంటి జిల్లాలలో పల్లెకాపులుగాను, విజయ నగరం, విశాఖపట్నం, శ్రీకాకుళంతీరప్రాంతాల్లో ఉన్న వారిని జాలరిగాను, విజయవాడ, శ్రీశైలం తదితర డ్యామ్‌ల పక్కన ఉన్నవారిని గంగ పుత్రులుగాను, రాయలసీమ జిల్లాలలో బెస్త లుగా పేర్కొంటున్నారు. అదేవిధంగా తమిళ నాడు, పాండిచ్చేరి తదితర సముద్ర తీర గ్రామాల మత్స్యకారులు సైతం కొన్ని వేల మంది ఉన్నారు. వీరంతా సంఘటితమై తమ హక్కులు కాపాడుకునే దిశలో పటిష్టంగా రాజకీయ పార్టీ వ్యవహరిస్తుందని ఎన్ఎంకె పార్టీ అధ్యక్షుడు కు.భారతి స్పష్టం చేశారు.

# సిలిండర్లు పేలి ఐదుగురు సజీవదహనం

**లక్నో, మార్చి 6:** హతా హర్ఝురత్ సాహెబ్ వార్డులోని ఇంట్లో రెండు సిలిండర్లు పేలడంతో ఐదుగురు వ్యక్తులు సజీవ దహనం కాగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కాకోరి పట్టణంలోని హజరత్ సాహెబ్ వార్డులో ఈ ప్రమాదంజరిగింది. ఎసిపి షకీల్ అహ్మద్ మాట్లా డుతూ ఇంట్లో వివాహ వార్షికోత్స వం జరుగుతు న్నదని, ఆదే సమయంలో ఈప్రమాదం జరిగిం దన్నారు. ముషీర్, ఆతనిభార్య హసన్‌భానో, బావమరిది అంజద్, ఇద్దరు కుమార్తెలు ఉమా, హినా, మేనకోడలు రైయా, కుమార్తె బబ్లు మరికొందరు ఆసమయంలో ఇంట్లోనే ఉన్నారన్నారు. విద్యుదా ఘాతం వల్లనే పక్కనే ఉంచిన సిలిండర్లుపేలినట్లు గుర్తించామన్నారు. ఇంటిపైకప్పు సైతం కూలిపో యిందని, మరో నలుగురు తీవ్ర గాయాలపాలయినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక వాహనాలు ఆప్రాంతానికి రప్పించామని, మంటలను ఆర్పివేసినా ఐదుగురు మంటల్లో ఆహుతి అయ్యారని పోలీసులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రజారోగ్య మరియు పురపాలక సాంకేతిక శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.74/MNG-TDPL/AIIMS/WS/2024. తేది:05.03.2024
పని పేరు: మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని AIIMS వాటర్ సప్లై పనులు చేపట్టుట గురించి, అంచనా విలువ: రూ.13.00 లక్షలు. ఆన్‌లైన్ ద్వారా టెండర్లు స్వీకరించుటకు ఆఖరి తేది: 11.03.2024, సా.5గంటలకు. మిగతా వివరాలను www.eprocurement.gov.in లో పొందవచ్చును.
సం/-సాంకేతిక కార్యనిర్వహణాధికారి, ప్రజారోగ్య విభాగము, గుంటూరు.
DIPR.No.13381/CL/Advt/1/1/2022-23 తేది:06.03.2024



## అమేథీ నుంచే లోక్‌సభ బరిలో రాహుల్ గాంధీ!

**ఉత్తరప్రదేశ్, మార్చి 6:** రాబోయే లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో రాజ కీయ పార్టీలన్నీ తమ అభ్యర్థులను ఫైనల్ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే బీజేపీ బిజెపి 195 మందితో కూడిన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయగా. ఇండియా కూటమి సీట్ల విషయంలో చర్చలు జరుపు తోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్ అమేథీ లోక్‌సభ నియోజక వర్గం నుంచి పోటీ చేయడం దాదాపు ఖరా రైంది. అయితే గత కొన్ని రోజులు ఉంచి హాట్ టాపిక్‌గా మారింది. తన కంచుకోట అమేఠీ నుంచి పోటీ చేస్తే కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ కూడా ఆమెథీ నుంచి పోటీ చేస్తుంది. కాగా, ఆమేఠీ స్థానం కాంగ్రెస్‌కు కంచుకోట.1967లో ఆస్థానం ఏర్పడినప్పటి నుంచి 2019దాకా కాంగ్రెస్ అభ్యర్థులే అక్కడ విజయం సాధిస్తూ వచ్చారు. సంజయ్ గాంధీ రెండు సార్లు, రాజీవ్ గాంధీ మూడు సార్లు, సోనియా గాంధీ ఒకసారి పోటీ చేస్తూ గెలిచారు. కానీ 2019 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. అయితే 2014 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ ఓటమి పాలయ్యారు ఇప్పుడు 2024లో రాహుల్ ఇక్కడి నుంచి బరిలోకి దిగితే పోటీ రసవత్తరంగా ఉండబోతోంది.

# నిందితుడి ఆచూకీ చెప్తే రూ. 10 లక్షల రివార్డు: ఎన్ఐఎ

## రామేశ్వరం కెఫే పేలుడు కేసు




**బెంగళూరు, మార్చి 6:** బెంగళూరు కేఫ్ బాంబు పేలుడు కేసులో ఎన్ఐఎ దర్యాప్తు వేగవంతం చేసింది. ఇందులో భాగంగా బుధవారం కీలక ప్రకటన చేసింది. నిందితుడి ఫొటోను విడుదల చేసిన అధికా రులు.. అతడి ఆచూకీ చెప్పిన వారికి రూ.10 లక్షల నగదు రివార్డును ప్రకటించింది. ఈ మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్ట్‌చేసింది. సమాచారం చెప్పినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది.మార్చి 1న బెంగళూరులోని రామేశ్వరం కేఫేలో పేలుడు ఘటన యావత్ దేశాన్ని కలవర పెట్టిన విషయం తెలిసిందే. ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ -ఎన్ఐఎకు అప్ప గిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో నిందితుడు ఆర్‌డీఎక్స్ ఉపయోగించాడని నిపుణులు గుర్తించారు.

నిందితుడు ఏ మార్గంలో కేఫేలోకి వచ్చాడు, బాంబు అమర్చిన తరువాత ఎలా వెళ్లాడు? అనే అంశంపై సిసిటివి దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేస్తున్నారు.

కేఫేలో అనుమాన స్పదంగా తిరుగుతూ రవ్వ ఇడ్లీ తిని తన చేతిలోని పేలుడు పదార్థాలున్న సంచిని అక్కడ పెట్టి హడావుడిగా వెళ్లిన నిందితుడి సిసి కెమెరా చిత్రాలను పోలీసులు విడుదల చేశారు. ఇందు కోసం ఐదు కిలోమీటర్ల పరిధిలోని 300 సిసి కెమెరాల చిత్రాలను విశ్లేషించారు. తెల్లటోపీ ధరించిన వ్యక్తి సంచి ఉంచే వేళ చేతికి గ్లవ్స్ ధరించి ఉన్నట్లుగా గుర్తించారు. వైట్‌ఫీల్ -కుందేనహళ్లి మధ్య బిఎంటిసి బస్సులో ప్రయాణించిన సిఎంఆర్‌టి బస్టాప్‌లో దిగి కేఫేకు వచ్చాడని తేలింది.

# ఢిల్లీ సరిహద్దుల్లోకి తరలివస్తున్న రైతులు

## డిమాండ్ల సాధనకోసం మళ్లీ నిరవధిక ఆందోళన

## భద్రత కట్టుదిట్టం-పారామిలిటరీ దళాల మోహరింపు



**న్యూఢిల్లీ, మార్చి 6:** ఢిల్లీసరిహద్దుల్లో రైతులు తమ ఆందోళనను తీవ్రతరంచేసారు. గిట్టుబాటుధరకు చట్టభద్రత కల్పించడంలోను, ఆందోళనల్లో చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకోవడంలోకానీ, రైతులపై నమోదుచేసిన కేసులను ఎత్తివేయాలన్న డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోవడం, దీక్షలుచేపట్టిన మలివిడత ఆందోళ నల్లో కూడా ఇద్దరు రైతులు చనిపోవడం, ప్రభుత్వంనుంచి కనీస స్పందన రాకపోవడం వంటి అంశాలపై రైతులు నిరవధిక ఆందోళ నకు పూనుకున్నారు. హర్యానా సరిహద్దుల్లోని సింఘు వద్దకు రైతులు పెద్దసంఖ్యలో చేరుకుంటున్నారు. టిక్రి, సింఘు, ఘాజీపూర్ సరిహద్దుల్లో భద్రతను పెంచుతున్న పోలీసులకు రైతుల ఆందోళన సవాల్‌గా మారింది. ప్రయాణీకులకోసం వాహనాలకోసం తాత్కా లికంగా బారికేడ్లను తొలగించామని, అయితే మళ్లీ అక్కడ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉత్పన్నం అవుతున్నదని పేర్కొన్నారు. రైతుల ఆందోళనల దృష్ట్యా సరిహద్దులన్నింటివద్ద కూడా పారామిలిటరీ సిబ్బందిని రప్పించారు. రైళ్లు, బస్సుల్లో కూడా రైతులు అక్కడకు చేరుకుంటుండటంతో పోలీసులకు భద్రత సవాల్‌గా మారింది. ఇప్పటికే ఢిల్లీసరిహద్దుల్లో సెక్షన్ 144ను అమలుచేస్తున్నారు. ఐఎస్‌బిటి, కాశ్మీరీగేట్, ఆనంద్‌విహార్, సారాయ్‌కాలే ఖాన్ గేట్లవద్ద మరింతగా బందోబస్తు ఏర్పాటుచేసారు.

కిసాన్ మజ్దూర్‌సభ, సంయుక్త కిసాన్‌మోర్చా రెండు సంఘాలు కూడా దేశవ్యాప్తంగా కిసాన్ ర్యాలీకి పిలుపునిచ్చాయి. అంతేకాకుండా దేశం లోని రైతులు రైతు సంఘాల నాయకులు ఢిల్లీకి రావాలనికోరారు. రైతునాయకులు సర్వాన్‌సింగ్ పంధేర్; జగ్‌జీత్‌షింగ్ ధల్లేవాల్‌లు ప్రస్తుతం ఈ ఆందోళనను పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 10వ తేదీ రెండు గంటలపాటు రైల్‌రోకో ఉద్యమాన్ని కూడా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. సెక్యూరిటీ సిబ్బందికి, రైతులకు మధ్య జరిగిన ఘర్షణలో 21 ఏళ్ల యువరైతు మరణించాడు. దీనిపై కోపో ద్రిక్తులైన రైతులు భారీ ఎత్తున నిరసనకు దిగారు. పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని కన్నౌరి సరిహద్దుల్లో ఈసంఘటన చోటుచేసుకుంది. ఇపుడు ఛలోఢిల్లీ మార్చ్‌తో రైతులందరూ ఢిల్లీ సరిహద్దుల్లోకి భారీ సంఖ్యలో తరలివస్తున్నారు.

## యూరప్ దేశాలను వణికిస్తున్న పారెట్ ఫీవర్



**డెన్మార్క్, మార్చి 6:** యూరప్ దేశాల్లో నివసించే వారిపై పారెట్ ఫీవర్ తీవ్ర ప్రభావం చూపు తోంది. 2023 ప్రారంభంలో విధ్వంసం సృష్టిం చిన ఈ వ్యాధి, ఇప్పుడు 2024 ప్రారంభంలో ఐదుగురి ప్రాణాలను బలిగొంది. గత యేడాది ఆస్ట్రియాలో 14 పారెట్ ఫీవర్ కేసులు నమోదయ్యాయి. తాజాగా మరో నాలుగు కేసులు నమోదయ్యాయి. ఫిబ్రవరి 27 నాటికి డెన్మార్క్‌లో ఈ అంటువ్యాధికి సంబంధించిన 23 కేసులో నిర్ధారింతమయ్యా యని ప్రపంచ ఆరోగ్య సంస్థవెల్లడించింది. డెన్మార్క్‌లో ఒక వ్యక్తిలో ఈ వ్యాధి కనిపించింది. ఈ యేడాది ఇప్పటికే జర్మనీలో ఐదు కేసులు నమోద య్యాయి. యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపిన వివరాల ప్రకారం పెంపుడు జంతువులు లేదా అడవి పక్షు లతో అనుబంధం కలిగిన వారే అధికంగా ఈ వ్యాధి బారిన పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

# అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తల వేతనాలు పెంపు

## ఎన్నికలముందు మమత కానుక

**కోల్‌కత్తా, మార్చి 6:** రాష్ట్రంలోపనిచేస్తున్న అంగన్‌వాడి, గుర్తింపుపొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్త ఆశా వర్కర్లకు జీతాలను పెంచుతున్నట్లు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. ప్రస్తుతం ఆరువేల రూపాయలు వేతనం పొందుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి మరో 500 రూపాయలు అదనంగా పొందుతారని ప్రకటిం చారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు మమతా బెనర్జీ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమంపై ఫోకస్ పెంచారన దానికి ఈ వేతనాల పెంపు కూడా ఒకటి అని చెప్పాలి.

అలాగే ఆశా అంగన్‌వాడి సామాజిక ఆరోగ్యకార్యకర్తల వేతనాలుకూడా ఏప్రిల్‌నుంచి 750 రూపాయలు పెరుగుతాయనిప్రకటించారు. సమాజంలో ఎంతో విశిష్ట సేవలందిస్తున్న వారి సంక్షేమం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ప్రభు త్వానికి వారు ఎంతో మద్దతిస్తున్నారని మమతా బెనర్జీ వెల్లడించారు.


## ల్యాండింగ్‌లో కూలిపోయిన ట్రైనర్ విమానం

### ట్రైనీ పైలట్‌కు తీవ్ర గాయాలు

**గుణ(ఎంపి), మార్చి 6:** మధ్యప్రదేశ్‌లోని గుణ ప్రాంతంలో ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజన్ లోపంతో కుప్పకూలిపోయింది. దీనితో శిక్షణ పొందుతున్న పైలట్ తీవ్ర గాయాలపాలయింది. నీముచ్‌నుంచి బయలుదేరిన ఈ విమానం గుణప్రాంతంలో కూలిపోయింది. చైమ్స్ ఏవియేషన్ అకాడమి విద్యార్థిని అయిన పైలట్ గుణ ఏరోడ్రోమ్‌లో అత్యవసర ల్యాండింగ్‌కోసం ప్రయత్నించింది.

అయితే ఇంజన్‌లోపం ఉందని తక్షణమే దిగిపోవాల్సిన అవసరం వచ్చిందని కూడా పైలట్ సంకేతలాచ్చింది. ల్యాండింగ్ అవుతున్న సందర్భంలోనే విమానం కూలిపోయిందని అధికారులు తెలిపారు. తీవ్ర గాయాలపాలయిన పైలట్‌ను గుణలోని జిల్లా ఆసుపత్రిలో చికిత్సకు చేర్పించారు.

# 'సూపర్ ట్యూజ్‌డే' ప్రైమరీల్లో బైడెన్, ట్రంప్ హవా



**వాషింగ్టన్, మార్చి 6:** అమెరికాలో రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, జో బైడెన్ మధ్య పోరు దాదాపు ఖాయమైనట్లు కనిపిస్తోంది. ఈ మేరకు తాజాగా జరిగిన ఆయా పార్టీల ప్రైమరీల్లో ఇరువురు భారీ గెలుపును నమోదు చేశారు. 'సూపర్ ట్యూస్‌డే ప్రైమరీల' పేరిట మంగళవారం 15 రాష్ట్రాలు, ఒక టెరిటరీలో ప్రైమరీ లేదా కాకస్ ఎన్నికలు జరిగాయి. రిపబ్లికన్ పార్టీలో డొనాల్డ్ ట్రంప్ ఒక్క వెర్మొంట్ మినహా అన్ని రాష్ట్రాల్లో గెలుపొందారు. వెర్మొంట్‌లో ఆయన ప్రత్యర్థి నిక్కీ హేలీ విజయం సాధించారు. తాజా ఫలితాల నేపథ్యంలో ఆమె పోటీ నుంచి వైదొలగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు డెమోక్రాటిక్ పార్టీలో అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం జరిగిన దాదాపు అన్ని ప్రైమరీల్లో గెలుపొందినట్లు వెల్లడైంది. ఒక్క సమోవా టెరిటరీలో మాత్రం జేసన్ పామర్ చేతిలో ఆయన ఓడిపోయారు. అయితే లాంఛనంగా పార్టీ తరపున నామినేషన్ పొందడానికి ట్రంప్ ఈ నెల 12 వరకు, బైడెన్ 19 వరకు నిరీక్షించాల్సి ఉంది. రిపబ్లికన్ పార్టీలో అధ్యక్ష అభ్యర్థిత్వానికి ఎంపిక కావడానికి 1,215 మంది ప్రతినిధుల మద్దతు కావాల్సి ఉంటుంది.

సూపర్ ట్యూస్‌డేకు ముందు హేలీ ఖాతాలో 43 మంది, ట్రంప్ ఖాతాలో 244 మంది ఉన్నారు. తాజా ఫలితాల తర్వాత తన మద్దతుదారులను ఉద్దేశించి ట్రంప్ మాట్లాడారు. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దేశ సరిహద్దులు భద్రంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. పరోక్షంగా అక్రమ వలసలపై విరుచుకుపడ్డారు. తాను మళ్లీ గెలిస్తే ఇంధన రంగంలో దేశాన్ని స్వయంసమృద్ధిగా మారుస్తానని హామీ ఇచ్చారు.

మరోవైపు బైడెన్ తన హయాంలో జరిగిన అభివృద్ధిని మద్దతుదారులకు వివరించారు. ఉద్యోగాల కల్పన, ద్రవ్యోల్బణం, మాదక ద్రవ్యాల నియంత్రణ, తుపాకీ విష సంస్కృతిని అరికట్టడం వంటి అంశాల్లో గణనీయ పురోగతి సాధించామని చెప్పారు. ట్రంప్ అధికారంలోకి వస్తే దేశ తిరిగి చీకటి రోజుల్లోకి జారుకుంటుందని పేర్కొన్నారు. ఆయన వల్ల అమెరికా ఉనికికి ముప్పు వాటిల్లినందునే నాలుగేళ్ల క్రితం తాను పోటీకి దిగాల్సి వచ్చిందని తెలిపారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(15-03-24) అమలాపురం - మైన్ రోడ్; P5T2GOL5985243, 6286117, 6355034, 6394044, 6403740, 6414314, 6415024, 6424724. అనకపల్లి - భార్గవి ప్లాజా; P570SGL6282534. అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; P567SGL6351171, 6448063, 6470770, 6471490, 6490208, 6498097. భీమవరం - ప్రకాష్ చౌక్; P519SGL6273623, 6367860, 6489650. చీరాల - సంత బజార్; P6R9SGL6334320, 6403817, 6403514, 6479258. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL6092815, 6275156, 6285941, 6290760, 6309281, 6309438, 6343935, 6416531, 6446040, 6446487, 6507889. విజయవాడ - భవానీపురం; PMB1SGL5742757; 5826254, 5825980, 5830306, 5830255, 6006244, 6127275, 6240047, 6392514, 6444531, 6443174, 6473204, 6512141. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL6286599, 6286432, 6286394, 6295521, 6323253, 6346818, 6368121, 6373606, 6401531, 6404238, 6412519, 6415132, 6423619, 6437367. (16-03-24) గూడూర్; P5N7GOL5498224, 5746950, 6414301. గుంటూర్ - అరుండేల్‌పేట్; P443SGL6411931. గుంటూర్ - కొత్తపేట; P73FSGL6435584, 6435730, 6435461, 6491129. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PU29SGL6305668, 6316081, 6332557, 6353443, 6352908, 6358720, 6390565, 6402289, 6411671, 6423308, 6425887, 6423122, 6435874, 6433540, 6437553, 6451893, 6498947, 6508853. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; P469SGL6374276, 6444664, 6489251, 6513221. (18-03-24) నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL6351505, 6366541, 6412412, 6498066, 6507868. నరసారావుపేట - అరుండేల్‌పేట్; P6W7SGL6323105, 6323058, 6361525, 6360362, 6375939, 6375634, 6445573, 6445781. నెల్లూరు; P468SGL6446882. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19IGOL6334145, 6407330, 6433139, 6436316, 6453052, 6453014, 6453259, 6490971. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL6333083, 6332912, 6414721, 6480029, 6498871, 6510429, 6510202, 6510617. వైజాగ్; P408GOL6013875, 6085192, 6139091, 6351753, 6351779, 6351997, 6352098, 6361489, 6360513, 6385814, 6382627, 6393580, 6393061, 6393681, 6393584, 6393705, 6405163, 6427788, 6442644, 6445043, 6470248, 6471233, 6501276, 6501564. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL6188342, 6277150, 6351714, 6378821, 6433833, 6436690. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL6413415. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL6278799, 6336296, 6351259, 6393834, 6428509. (19-03-24) విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL6480297, 6480226. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL5875942, 6402382, 6414380, 6415064, 6492899. విజయవాడ - గురునానక్ కాలోనీ; PA76SGL6368552, 6453452. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL5967298, 6354296, 6359376, 6479830, 6511505. వైజాగ్ - గోపాలపట్నం; PB91GOL5780592, 5782967, 5782609, 5887527, 6094881, 6216149, 6216103, 6282473, 6319123, 6323349, 6323561, 6328120, 6374028, 6373972, 6374098, 6414373, 6435359, 6498851. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58GOL5896193, 6359224, 6425416. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL6318028, 6392402, 6393322, 6416328, 6438894, 6435362, 6442980. (20-03-24) రాజమండ్రి - దేవీ చౌక్; P467SGL6297894, 6305209, 6326554, 6375264, 6383599. రాయచోటి - బంగ్లో రోడ్; P6Y3SGL6383328, 6422645, 6436451. శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్; P525GOL6059510, 6354356, 6443193. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL6385585, 6392679, 6499157, 6509443. శృంగవరపు - కోట; P25WSGL6197322, 6332829, 6366911, 6500093, 6499250. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PT47SGL6336348, 6346330, 6386379, 6404259, 6437267, 6445246, 6491789, 6491628, 6512119. (21-03-24) తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P6F5GOL6314084, 6432675. తణుకు; P6I4SGL6282814, 6325647, 6490585. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL6384781, 6498742. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL6191359, 6375164, 6386214, 6446318, 6446027. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL6158994, 6373906. తిరుపతి - తిలక్ రోడ్; PMB9GOL5515849. (22-03-24) విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; P409GOL5342171, 5556374, 5637523, 5955527, 6052791, 6247314, 6377922, 6451779, 6470384. విజయవాడ - రామవరపాడు; PMB5SGL5896544, 6444465. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL5860471. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL6276935, 6297094, 6317200, 6325324, 6335896, 6358488, 6391719, 6393739, 6394005, 6394151, 6394050, 6404329, 6404230, 6412346, 6426819, 6436931, 6432812, 6452173, 6511322. వైజాగ్ - మధురవాడ; PI93SGL6268268, 6324061, 6448529. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL6358852, 6442659, 6442968, 6480378. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL6296498, 6299689, 6308361, 6385009, 6414408, 6424967, 6424212, 6424748, 6437099. (23-03-24) కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL6305985, 6306236, 6382648. ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; P566SGL6299522, 6306815, 6390699, 6509020. గుడివాడ; P563SGL6282590, 6377653, 6374453, 6392074, 6437222, 6499495, 6499359. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9GOL6413567. కర్నూల్ - గాంధీ నగర్; P482SGL6470168, 6492493, 6502481. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కల్; P6Q8GOL6106320, 6316007, 6326879, 6473121. (25-03-24) తిరుపతి; P442GOL5790638, 6502187. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL5600906, 5954349, 6062026, 6068018, 6247374, 6351544, 6366055, 6365751, 6365689, 6369821, 6435121, 6504431, 6504660, 6504350, 6504568, 6504732. వైజాగ్ - పాత గాజువాక; PB47GOL5253960, 5262573, 6337785, 6337962, 6366383, 6366014, 6368422, 6437883, 6443384, 6498506. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL6121300, 6305391, 6366750, 6376386, 6437510, 6438602, 6489195. వైజాగ్ - పెందుర్తి; PI92GOL5429679, 5447592, 5477039, 5599926, 5789608, 5845294, 5957773, 5964481, 5985812, 6017615, 6028028, 6177739, 6206364, 6237241, 6238001, 6237426, 6284442, 6291402, 6323945, 6335651, 6365627, 6365811, 6374921, 6393137, 6414421, 6418168, 6428206, 6427258, 6422819, 6433260, 6433323, 6443822, 6481587, 6498862, 6510993, 6512128, 6507834. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL6147773; 6177842, 6327551, 6360908, 6393432, 6422861, 6436736, 6470678, 6470853, 6470777, 6490980, 6510698. (26-03-24) ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL6156948, 6295225, 6325909, 6386636, 6445790. పీలేరు - కడప రోడ్; P6U9SGL6472051. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PW04GOL5954210, 6322953, 6368768, 6384261, 6412181, 6470909, 6480773. విజయనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470GOL5683405, 5754598, 5754711, 5831169, 6023099, 6106770, 6242280, 6251307, 6251120, 6274904, 6295497, 6323814, 6325461, 6386607, 6390954, 6402992, 6403131, 6427076, 6446157, 6448267, 6446344, 6472192, 6472332, 6473426, 6490741.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

7-3pg6exHMNWJQE.qxd:7-3pg6exHMNWJQE.qxd 01/01/01 7:14 AM Page 1





రాష్ట్ర సైనిక సంక్షేమ బోర్డు సభ్యులతో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# మాజీ సైనికుల పిల్లలకు స్కాలర్‌షిప్ మొత్తాలు పెంపు

## మాజీ సైనికులకు ప్రయోజనాలు, వారి పిల్లల సంక్షేమంపై అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉంది : గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:**మాజీ సైనికులకు ప్రయోజనాలు,వారి పిల్లల సంక్షేమంపై అత్యంత బాధ్యతయుతంగా వ్యవహరించాల్సి ఉందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేసారు.విజయవాడలో రాజ్‌భవన్‌లో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన రాష్ట్ర సైనిక సంక్షేమ బోర్డు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాజీ సైనికుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు, అంగవైకల్యం గల మాజీ సైనికులకు చెల్లించే గ్రాంట్‌ను నూటికి నూరుశాతం చొప్పు పెంచే ప్రతిపాదనకు ఆమోదముద్ర లభించింది.ఈ పెంపు ప్రతిపాదనల వివరాలను సైనిక సంక్షేమ సంచాలకులు బ్రిగేడియర్ వి.వెంకటరెడ్డి బోర్డు సమావేశంలో వివరించారు.స్కాలర్‌షిప్పులను ఇంటర్‌కు రూ.2250లనుంచి రూ.8వేల వరకు,ప్రొఫిషియల్ కోర్సులకు,డిగ్రీకి రూ.3వేల నుంచి రూ.8వేల వరకు,పీజీ, బిటెక్/ ఎంబీబీఎస్ కోర్సులకు రూ.4వేల నుంచి రూ.ఆరు వేలకు, ఉన్నత చదువుల నిమిత్తం వసతి గృహాల్లో ఉన్న వారికి రూ.5వేల నుంచి రూ.10వేలకు,మాజీ సైనికు కుమార్తెల వివాహాల కోసం ఇచ్చే గ్రాంట్‌ను రూ.4వేల నుంచి రూ.25వేలకు, కులాంతర వివాహం చెసుకుంటే ఇచ్చే సాయాన్ని రూ.10వేల నుంచి రూ.25వేలకు,మాజీ సైనికుని దహన సంస్కారానికి ఇచ్చే గ్రాంట్‌ను రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచారు.ఇవే కాకుండా కొన్ని కొత్త పథకాలను ప్రవేశపెట్టేందుకు నిర్ణయించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి,హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్‌కుమార్ గుప్తా, పాలకమండలి ఉపాధ్యక్షుడు మేజర్ జనరల్ రాకేశ్ మనోచ, ప్రత్యేక ఆహ్వానితులుగా పుణె సదరన్ కమాండ్ బ్రిగేడియర్ రోహిత్ మెహతా, కేంద్రీయ సైనిక్‌బోర్డు సంయుక్త సంచాలకుడు ఏకెధర్, ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి కుంభ ఆదినారాయణ తదితరలు సభ్యుల హోదాలో ఈ సమావేశంలో పాల్గొన్నారు.,ఏపీ నుంచి తెలంగాణా వేరుపడిన తరువాత జరిగిన బోర్డు తొలిసమావేశ:లో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అబ్దుల్ నజీర్ క్లుప్తంగా మాట్లాడుతూ భారత సైనికుల స్ఫూర్తిదాయక సేవలు మరువలేనివన్నారు.వారి సంక్షేమం కీలకమైన అంశం అన్నారు.రాష్ట్ర సైనిక సంక్షేమ బోర్డు ఈ విషయంలో పలు మార్పులు తీసుకుని రావడం సంతోషదాయకమన్నారు.

# సీమ రైల్వే సెక్షన్‌లో గంటకు130 కి.మీ. వేగంతో రైళ్లు

## - రైల్వే భద్రత కమిషనర్ గ్రీన్ సిగ్నల్

**గుంతకల్లు రైల్వే, మార్చి 6 ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, ధర్మవరం-గుత్తి సెక్షన్‌లో తిరిగే రైళ్లను, ఇకపై గంటలకు 130 కిలోమీటర్ల వేగంతో నడిపేందుకు రైల్వే భద్రతా కమిషనర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రైల్వే శాఖ, బెంగుళూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో, ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం-గుత్తి సెక్షన్‌లోని 90.6 కిలోమీటర్ల ఎగువ, దిగువ రైలు మార్గాలను పూర్తి చేయడంతోంపాటు, విద్యుదీకరణను సైతం పూర్తి చేసింది. దీంతో రైల్వే భద్రతా కమిషనర్ ఈ మార్గాన్ని తనిఖీలు నిర్వహించి గంటకు 110 కిలోమీటర్ల మేర రైళ్లను నడిపేందుకు ప్రారంభంలో అనుమతించగా, ఇటీవల ఈ మార్గంలో విస్తృత తనిఖీలు నిర్వహించిన లక్నోలోని రైల్వే పరిశోధన సంస్థ (ఆర్‌డిఎస్‌ఓ) ధర్మవరం-గుత్తిల మధ్య గంటకు 130 కిలోమీటర్ల వేగంతో రైళ్ల నడిపేందుకు రైలు మార్గం అనుకూలంగా ఉన్నందున ఈ మార్గంలో తిరిగే రైళ్ల వేగాన్ని గంటకు 130 కిలోమీటర్ల వేగంతో నడపాలని సూచించడంతో, భద్రతా కమిషనర్ ఈమేరకు అనుమతించారు. దీంతో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో ఇప్పటికే రేణిగుంట-గుంతకల్లు-వాడి సెక్షన్‌తో పాటు తాజాగా ధర్మవరం-గుత్తి సెక్షన్‌లలో గంటకు 130 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తున్నాయి.

# తిరుమల సమాచారం

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి



### - మిజోరం గవర్నర్ హరిబాబు

**తిరుమల, మార్చి 6ప్రభాత వార్తప్రతినిధి:** కలి యుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలతో తెలుగు ప్రజలుతో బాటు మిజోరం రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేదుకున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు తెలిపారు. బుధవారం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన ఆలయం వద్దకు చేరు కున్నారు. మహ ద్వారం వద్ద టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లుచేశారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయనతో బాటు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

## వెంకన్న ఆశీస్సులందుకున్న బాలీవుడ్ నటి జాన్వీకపూర్



**తిరుమల,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** బాలీవుడ్ నటి జాన్వీకపూర్, ఆమె పిన్ని మహేశ్వరితో కలసి అచ్చతెలుగు ఆడపడచులా సంప్రదాయ దుస్తులు ధరించి బుధవారం ఉదయం కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సినీనటి మహేశ్వరి, బాలీవుడ్ నటి జాన్వీకపూర్ ఇద్దరూ ఆలయంలోనికి చేరుకున్నారు.

మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు.

ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. జాన్వీకపూర్‌ను చూడటానికి, సెల్ఫీలకు అభిమానులు, భక్తులు ఉత్సాహం చూపారు. అందరికీ చేయిచూపుతూ ముందుకు నడిచారు.

# అయోధ్య బాలరాముడి దర్శనానికి తిరుపతి నుండి ఆస్తా స్పెషల్ రైలు



**తిరుపతి,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో మరోపుణ్యక్షేత్రం అయోధ్యలో కొలువుదీరిన బాలరాముడి దర్శనానికి వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం దక్షిణమధ్య రైల్వే ఆస్తా స్పెషల్‌రైలు ప్రారంభించింది. బుధవారం మధ్యాహ్నం ఈ రైలు తిరుపతి రైల్వేస్టేషన్ నుండి బయలుదేరింది. 2,440 రూపాయలు ప్యాకేజీ ధరతో రవాణా, భోజన సదుపాయాలను రైల్వేశాఖ కల్పిస్తోంది. బుధవారం మధ్యాహ్నం తిరుపతి నుండి ఈ ప్రత్యేక రైలు 500మంది భక్తులు అయోధ్యకు బయలుదేరారు. ఈ రైలును తిరుపతిలో బిజెపి నాయకులు గుండాల గోపీనాధరెడ్డి, చంద్రప్ప, భానుప్రకాష్‌రెడ్డి, మునిసుబ్రమణ్యం, పెనుబాల చంద్రశేఖర్, వేదవతిరాయల్, ప్రశాంతి, రాజు, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, వీరపనేని పద్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తిరుపతిపై ప్రధాని మోదీకి ప్రత్యేక అభిమానం ఉందని, అందులో భాగంగానే తిరుపతి నుండి అయోధ్యకు ఈ రైలు నడుపుతున్నారన్నారు. ప్రయాణీకులకు బిజెపి నేతలు బిస్కెట్లు, పండ్లు, ఫలహారాలను అందజేశారు.

# మానవహక్కులకు విఘాతం కలిగితే ఆ చర్యలను నియంత్రించవచ్చు

## జాతీయ మానవహక్కుల కమిటీ చైర్మన్ జస్టిస్ అరుణ్ మిశ్రా




జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ జస్టిస్ అరుణ్‌మిశ్రాలకు జ్ఞాపికను అందిస్తున్న ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

**విజయవాడ.మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** మానవ హక్కులకు భంగం వాటిల్లే ఏ పరిస్థితులైన గమనిస్తే ఎవ్వరైనా సరే నిర్భయంగా, నిష్పక్షపాతంగా వాటిని నియంత్రించవచ్చునని జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్ పర్సన్ జస్టిస్ అరుణ్ మిశ్రా స్పష్టం చేసారు.అది చట్టపరిధిలో జరగాలన్నారు.మానసిక స్థితి సరిగ్గా లేని వారికి మానవహక్కులుంటాన్నారు. విజయవాడ బుధవారం హ్యూమన్‌రైట్ అంశాలకు సంబంధించి క్యాంప్‌సిట్టింగ్,ఒపెన్ హియరింగ్ కార్యక్రమంలో భాగంగా జస్టిస్ అరుణ్‌మిశ్రా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి,డీజీపీ కెవి రాజేంద్రనాథ్‌రెడ్డిలతో కీలకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయనను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి,డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి సముచిత రీతిన సత్కరించారు.ప్రభుత్వం పక్షాన వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు.క్యాంప్ సిట్టింగ్ జస్టిస్ అరుణ్ మిశ్రా మానసిక ఆరోగ్యం సరిగ్గాలేని పరిస్థితి కలవారి హక్కు,.వెట్టి చాకిరీ నిర్మూలన,ఆహర భద్రత హక్కు జ్యుడిషియల్-పోలీసు కస్టడీలో ఆత్మహత్యల నివారణ తదితరంశాలపై అధికారులను నివేదికలు సమర్పించాలని కోరారు.వినికిడి లోపం ఉన్నవారు. మానసికంగా ఎదుగుదలలేని వారికి విద్యా అవకాశాలు అందించడంతో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి నియంత్రించాలన్నారు. బాలలను గృహాలో హింసించడం,బాలికల అక్రమ రవాణా,మానవహక్కుల ఉల్లంఘన అంశాలపై అధికారులు స్పందించాలన్నారు.అనంతరం క్యాంప్ సిట్టింగ్‌లో జస్టిస్ అరుణ్ మిశ్రా30 కేసులను విచారించారు.పిర్యాదుదారుల సమక్షంలో కేసులను విచారించి,న్యాయం చేసారు. వైద్య విద్యార్థుల హస్టల్ సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీ చేసారు . ఫించను దారుల ప్రయోజనాల ఆలస్యం చెల్లింపుపై జరిగి నప్పుడు వడ్డీ చెల్లించాలని ఆదేశించారు. సర్పంచిని పోలీసులు అక్రమంగా కస్టడీలో ఉంచిన కేసులో రూ.25వేల నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించారు.17 కేసుల్లో తుది ఉత్తర్వులు జారీ చేసారు. వీటిలో అయిదు అంశాలకు సంబంధించి పరిహారాల చెల్లింపుకు సిఫార్సు చేసారు.లైంగిక నేరాల కేసుల్లో బాలబాలికలకు నష్ట పరిహారం విషయంలో పోస్కో కోర్టు ఉందు ప్రతిపాదనలు ఉంచాలని సూచించారు.ఎస్‌ఎఎల్‌ఎస్‌ఎ రైపొందించిన మార్గదర్శకాలు నిర్ధారించేకోవాలని సూచించారు.

అనంతరం ఆయన మానవ హక్కులు, పౌరసమాజ సంస్థలతోను బేటీ అయ్యారు.ఈ కార్యక్రమానికి అనుసరణగా జస్టిస్ అరుణ్ మిశ్రా క్యాంప్ సిట్టింగ్‌లోని అంశాలను మీడియా సమావేశంలో విచారించారు.

# ఆరోగ్యానికి నైతిక విలువలే ప్రధానం

## రోగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలి

## ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించాలి:

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**నెల్లూరు మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం** ఆరోగ్య సంరక్షణా సాధానికి బలమైన నైతిక విలువలే ప్రధానమని దేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. బుధవారం నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలోని వైద్య కళాశాల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్యఅతిధిగా పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు వైద్య విద్యార్థులకు ఆయన పట్టాలను ప్రధానం చేశారు. సమాజంలో వైద్యుడిగా సేవలు అందించడం అంటే ఒక వృత్తి మాత్రమే కాదని, కరుణ, నైపుణ్యం, శ్రేయస్సు, నిబద్ధతల సంగమంతో విధులను నిర్వర్తించాలన్నాడు. సమాజంలో ప్రతి అడుగులో వైద్యుల ప్రభావం ఎంతగానో కనిపిస్తుందని, ఈ తరుణంలో వారు నైతిక ప్రమాణాలు సమాజపు భవిష్యత్తును నిర్ణయిస్తాయన్నాడు. వైద్య వృత్తిలో ఆదాయాన్ని ఆశించి, సంపాదన కావాలనే ఒత్తిడితో వైద్యరంగానికి ఏ మాత్రం మంచిది కాదని ఆయన తెలిపాడు. మానవీయ విలువలను కోల్పోకుండా వైద్యులు సేవలు అందించాలని ఆయన సూచించారు. సమాజం పట్ల గౌరవం, మానవీయ విలువలే వైద్యవృత్తిలో ఉన్న వారి విలువను మరింత పెంచుతాయని నాయుడు గుర్తుచేశారు. నెల్లూరీయునిగా ఐదు దశాబ్దాల ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్థానాన్ని తాను స్వయం గమనించానని, 67.5ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ సంస్థ వైద్య విద్య, నాణ్యమైన ఆరోగ్య సేవలకు గుర్తుగా మారిందని ఆయన వివరించాడు. నెల్లూరు ప్రజలకు మాత్రమే కాకుండా, పొరుగు జిల్లాల ప్రజలకు కూడా ప్రత్యేక వైద్య సేవలు అందించడంలో సంస్థ ప్రాముఖ్యతను చాటుకుందన్నారు. వైద్య విద్యార్థుల జీవితంలో గ్రాడ్యుయేషన్ డే ప్రాముఖ్యతను ప్రత్యేకంగా వివరించిన ఆయన, వైద్య వృత్తితో పోల్చదగినది ఏదీ లేదన్నాడు. భారతీయ సంస్కృతి సైతం వైద్యులను సాక్షాత్తు భగవంతుని స్వరూపాలుగా భావించి గౌరవించిందని వెంకయ్యనాయుడు గుర్తుచేశారు. ఈ విషయాన్ని వైద్యులు గుర్తుంచుకుని తమ విధులను బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

# విశాఖను పరిపాలనా రాజధానిగా మూడేళ్లుగా ఎందుకు చేయలేపోయావు

## - సిఎం జగన్‌ను ప్రశ్నించిన పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,మార్చి 6,ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలనా రాజధానిలో ఇన్నాళ్ళుగా పాలన మొదలు పెట్టడానికి సీఎం జగన్‌కు ఏం అడ్డొచ్చిందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు.విశాఖ విజన్ పేరిట సీఎం జగన్ చేసిన ప్రకటనపై ఆమె ఎక్స్(ట్వీటరు)వేదికగా స్పందించారు.ఎన్నికల ముందు పదేళ్ళ వ్యూహాల పేరుతో కొత్త నాటకాలు కాదా ? అంటూ సీఎం జగన్‌పై విరుచుకుని పడ్డారు. పరిపాలనా రాజధాని అని చెప్పి విశాఖ ప్రజలను మూడేళ్ళుగా మోసం చేయడం మీ చేతగాని కమిట్‌మెంట్ అన్నారు.ఐటీ హిల్స్ నుంచి దిగ్గజ కంపెనీలు వెళ్ళిపోతున్నా, చూస్తూ ఉండటం మీ రోడ్ మ్యాప్,ఆంధ్రుల తలమానికం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం అమ్మేస్తుంటే ప్రేక్షక పాత్ర వహించడం మీ విజన్ అని ఎద్దేవా చేసారు. రైల్వే జోన్ పట్టాలు ఎక్కకపోయినా మౌనం వహించడం మీకు ప్రాక్టికల్,గుట్టల్ని కొట్టడం,పోర్టులను అమ్మడం,భూములను



మింగడం,ఇదే విశాఖ పై వైకాంగ్రెస్ విజన్ అని షర్మిల వ్యంగ్యంగా పేర్కొన్నారు.పీసీసీ ద్వారా విడుదల చేసిన ప్రకటనలో షర్మిల అధికార పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేయడానికి అధికారం చేపట్టడానికి ప్రయత్నం చేసిందన్నారు.విశాఖ ప్రజలను మోసం చేయడం ద్వారా సీఎం జగన్ అధికారంలోనికి రారన్నారు.

# టిడిపి చుట్టూ ధనవంతుల కోటరీ

## రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు

**శ్రీకాకుళం, మార్చి 6 ప్రభాతవార్త ప్రతినిధి** తెలంగుదేశం-జనసేన నిర్వహించిన జయహో బీసీ సభలో మోసం, మాయ ఉందని రా ష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆరోపించారు. బుధవారం ఆయన శ్రీకాకుళం టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జయహో బీసీ సభలో చంద్రబాబు అండ్ కో చేసిన హామీలు, చెప్పిన మాటలు కేవలం ఎన్నికల్లో గెలిచేందుకు, అధికారం దక్కించుకునేందుకే తప్పించి మరొకటి కాదని విమర్శించారు. అసలు టీడీపీకి-వైసీపీకి పొంతనే లేదని వ్యాఖ్యానించారు. ప్రజల జీవన ప్రమాణాలను ప్రపంచ స్థాయిలో పెంచే దిశగా జగన్ పాలన ఉంటుందన్నారు. కానీ అలాంటి ఆలోచన తెలుగుదేశం పార్టీ భావజాలంలోనే లేదని విమర్శించారు. టీడీపీ చుట్టూ ధనవంతుల కోటరీ ఉంటుందని, బీసీలకు ఒక కత్తి, డొక్కు సైకిల్ తప్ప ఇంకేమీ ఉండదని ఆక్షేపించారు. ఉత్తరాంధ్రాలో రాజధాని ఏర్పాటు చేస్తామంటే ఎందుకు అంగీకరించలేకపోతున్నారని ఆయన ఈ సందర్భంగా టీడీపీని ప్రశ్నించారు. బీసీలకు టీడీపీ పాలనలో ఏం జరిగిందో...వైసీపీ పాలనలో ఏం జరిగిందో అనేదానిపై చర్చించేందుకైనా-వాదించేందుకైనా తాను సిద్ధమని ఆయన చంద్రబాబును సవాల్ చేశారు. బీసీలకు రాజ్యాధికారం ఇవ్వకుండా జయహో బీసీ ఎలా అవుతుందని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు.

# బిసిల ద్రోహి చంద్రబాబు

## ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

**సచివాలయం. మార్చి 6. ప్రభాతవార్త.** బీసీలకు వెన్నుముక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అయితే... వెన్నుపోటు చంద్రబాబు నాయుడని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అన్నారు. బుధవారం వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రవేటు బిల్లు పెట్టించిన నాయకుడు సీఎం జగన్ అన్నారు. ఉద్యోగాలు, పదవులు, పథకాల్లో బీసీలకు అధిక ప్రాధానా ్యత కల్పిస్తున్న నాయకుడు సీఎం జగన్ అన్నారు. స్పీకర్‌గా బీసీకి అవకాశం కల్పించడంతో పాటు క్యాబినెట్‌లో 11 మంది బీసీలకు మంత్రులుగా అవకాశం కల్పించిన ఘనత కూడా సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఐదేళ్ల జగన్ పరిపాలనలో డీబీటీ ద్వారా రూ.2.55 లక్షల కోట్లు పేదల ఖాతాలకు జమ అయ్యాయని, అందులో దాదాపు రూ.1.22 లక్షల కోట్లు కేవలం బీసీలకే అందాయన్నారు. బీసీల ద్రోహి చంద్రబాబు అని విమర్శించారు. గత చంద్రబాబు పాలనలో కనీసం పది శాతం హామీలను కూడా నెరవేర్చలేదన్నారు.

నలుగురు బీసీలను రాజ్యసభకు పంపిన ఘనత సీఎం జగన్‌ది అన్నారు. ఒక్క బీసీ నేతకు కూడా రాజ్యసభకు పంపే అవకాశాన్ని చంద్రబాబు కల్పి ంచలేదన్నారు.

# మిమ్మల్ని చూసినా చెత్తే.. మీ పార్టీని చూసినా చెత్తే!

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతి రాజు

**విజయనగరం, మార్చి 6 ప్రభాతవార్త ప్రతినిధి** వైసీపీ ఐదేళ్ళ పాలనలో అన్నీ విధ్వంసాలు, అన్నీ అప్పులు, అన్నీ తాకట్లు, విపరీతమైన పన్నులు తప్పించి సాధించిందీ, శోధించిందీ ఏమీ లేదని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు విమర్శించారు. బుధవారం తన బంగ్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పైనా, సీఎం జగన్ పైనా, మంత్రులు, ఎమ్మెల్యేల పైనా విమర్శనాస్త్రాలు, ఆరోపణలు గుప్పించారు. వైసీపీ నాయకుల్ని చూసినా చెత్తేనని, ఆ పార్టీని చూసినా చెత్తేనని..ఎప్పుడైనా చెత్త చెత్తేనని ఆయన ఘాటుగా విమర్శించారు. వైసీపీ పాలనలో విధ్వంసాలు, విన్యాసాలను తప్పించి మరొకటి చూడలేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఎక్కడ, ఎలా మాయమయ్యాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో నిరక్షరాస్యతను పెంచింది ఒక్క ఏపీ తప్ప మరొక రాష్ట్రం లేదని దెప్పి పొడిచారు. వైసీపీ ప్రభుత్వం చెప్పేదొకటి..చేసేదొకటని ఆయనన్నారు. ఏపీ కంటే చిన్న రాష్ట్రమైన తెలంగాణాలో ప్రజల ఆస్తులు తాకట్టు పెట్టకుండా తొమ్మిది మెడికల్ కాలేజీలు పెడితే..ఇక్కడ కేవలం ఐదింటిని ఏర్పాటు చేసి సిగ్గు లేకుండా మళ్ళీ తగుదునమ్మా అంటూ ఇదే అభివృద్ధి అంటూ వైసీపీ



ప్రజా ప్రతినిధులు బీరాలు పలుకుతున్నారని అశోక్ గజపతి ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులన్నీ పోయినా ఇంకా సిగ్గు రాలేదని వ్యాఖ్యానిస్తూ దేశంలో తెలుగువాడి స్థానం దొంగది అనే విధంగా మార్చేశారని ఆరోపించారు. ప్రతిపక్ష నేత, మంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబుని ఏసీ లేకుండా జైల్లో 52 రోజులు ఉంచారని విమర్శిస్తూ ఏసీ లేకుండా ఒక్క మంత్రయినా ఉండగలుగుతున్నాడా అన్నారు.

# అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయాలి

## - ఇంటర్‌స్టేట్ బోర్డర్ ఆఫీసర్ల గూగుల్ మీట్‌లో కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 6 ప్రభాతవార్త** సాధారణ ఎన్నికలు-2024 నేపథ్యంలో ఇంటర్‌స్టేట్ అధికారుల మధ్య సమన్వయం వుండాలని అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు సంబంధించి కర్ణాటక ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా ఇంటర్ స్టేట్ బోర్డర్ ఆఫీసర్ల సమావేశం గూగుల్ మీట్ ద్వారా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ నుండి ఈ గూగుల్ మీట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా ఎస్పి కెకెఎన్ అన్బురాజన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనంతపురం, బళ్లారి, తదితర ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు జిల్లాల మధ్య ఇంటర్‌స్టేట్ కనెక్టివిటీ అత్యంత ముఖ్యమైందన్నారు. ఎన్నికల దృష్ట్యా అక్రమ నగదు, మద్యం, డ్రగ్స్, ఆయుధాలు, వస్తువులు, లోహాలు, తదితర వాటి అంతర్‌రాష్ట్ర తరలింపుపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని అంతర్‌రాష్ట్ర సరిహద్దులో స్టాటిక్ చెక్‌పోస్టులు, డైనమిక్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# హంస-యాళీ వాహనంపై అమ్మవార్ల దర్శనం

**శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మూడవరోజు బుధవారం ఉదయం స్వామి, అమ్మవార్లు హంస, యాళీ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు నిరీక్షించారు. సాధారణంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ఆనవాయితీ. ఉదయం స్వామి అమ్మవార్లను ఆలయంలోని అలంకార మండపంలో అలంకార గురుకుల్ స్వామి, అమ్మవార్లతోపాటు పంచమూర్తులను చక్కగా అలంకరించి ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహించారు. ఆలయంలోని ఉత్తర గోపురం నుంచి సన్నిధి వీధిగుండా స్వామి,అమ్మవార్లను వాహనాల మండపం వద్దకు చేరా ్చరు. అక్కడ సోమస్కందమూర్తి అయిన స్వామి వారిని బంగారు హంస వాహనంపై ప్రతిష్టించారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని బంగారు యాళీ వాహనంపై ప్రతిష్టించి ఊరేగించారు.



హంస, యాళీ వాహనాలపై స్వామి,అమ్మవారి దివ్యతేజం

ముందు వినాయకుడు మూషిక వాహనంపై తరువాత సు బ్రమణ్యంస్వామి నెమలి వాహనంపై వెళ్తుండగా స్వామి, అమ్మవార్ల హారతులను భక్తులు అందుకున్నారు. ఊరేగింపులో సాంస్కృతిక బృందాల నాట్యాలు, జానపద కళాబృందాల విన్యాసాలు ఎంతో ఆకర్షణీయంగా సాగాయి. ఊరేగింపు పట్టణంలోని తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, నగరి వీధి, బజారువీధిల గుండా బిక్షాల గోపురం నుంచి జ్ఞానప్రసూనాంబిక గోపురం గుండా లోనికి సాగింది. ఈ ఉత్సవాలను తిలకించడానికి భక్తులు విశేషంగా హాజరయ్యారు. ఉత్సవంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించగా ఉభయదాతలు హాజరయ్యారు. ట్రాఫిక్‌ను రియాజ్‌భాషా వారి సిబ్బంది పర్యవేక్షించారు.

# ఏలూరు కార్పొరేషన్ బడ్జెట్ రూ.243 కోట్లతో ఆమోదం



కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో వాదోపవాదాలు చేసుకుంటున్న అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్లు

## వాడి, వేడిగా సాగిన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం

## అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్ల మధ్య మాటల యుద్ధం

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** ఏలూరు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం ఆద్యంతం రసాభాసగా సాగింది. వివిధ అంశాలపై అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్ల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. నగరంలో స్మశానాల అభివృద్ధికి కేవలం రూ.50 లక్షల మాత్రమే కేటాయించడాన్ని ప్రతిపక్ష కార్పొరేటర్లు తప్పుబట్టారు. నగరంలో అనేక స్మశానాల్లో కనీస సదుపాయాలు లేవని అందు వల్ల స్మశానాల అభివృద్ధికి మూలధనంలో మరింత నిధులు కేటాయించాలన్నారు. అదే విధంగా వివిధ కుల సంఘాలకు కేటాయించే స్థలాలపై తీవ్రస్థాయిలో వాదో పవాదాలు చోటు చేసుకున్నాయి. తంగెళ్ళ మూడిలోని 119/1బి పార్టులో గల రిజర్వుడ్ ఓపెన్ స్పేస్ (పార్కుకు) కేటాయించిన కామన్ స్థలాన్ని కుల సంఘాలకు కేయించడాన్ని టిడిపి కార్పొరేటర్లు తప్పుబట్టారు. దీంతో అధికార పార్టీ డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్. పెదబాబు, మున్నుల జాన్ గురునాథ్లు ఈ స్థలాలు కేటాయింపు సబబే నంటూ వాదనకు దిగారు. అజెండాలో 17వ అం శంగా పొందుపర్చిన కమ్యూనిటీ హాల్ నిర్మా ణానికి కేటాయించే రిజర్వు స్థలాలపై సుప్రీం కోర్టు, హైకోర్టు ఉత్తర్వులు వున్నప్పటికీ ఆ ఆదేశా లను బేఖాతరు చేస్తూ పాలకవర్గం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడం కోర్టు ధిక్కారణ క్రిందకు వస్తుందని టిడిపి కార్పొరేటర్లు కర్రి శ్రీనివాస్, పప్పు ఉమామహేశ్వరరావు, శారదలు వ్యతిరేకించారు. దీంతో కౌన్సిల్ సమావేశంలో అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్ల మధ్య తీవ్ర స్థాయిలో వాదనలు చోటు చేసుకున్నాయి. దీంతో కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్. పెదబాబు కలగ జేసుకుని మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆళ్ళనానికి ఆయా కులాల నేతలు విజ్ఞప్తి చేశారని, తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి స్థలాలు కేటాయించమని కోరడంతో ఆళ్ళనాని సూచనల మేరకు మరో రెండు రోజుల్లో ఆయా గౌడ సంఘం, తూర్పు కాపు, ఆర్యవైశ్యుల సంఘాలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణాల కోసం అజెండాలో పొందుపర్చిన ప్రాంతంలోనే శంఖుస్థాపనలు చేస్తామని, దీనిని ఎవ్వరూ అడ్డుకోలేదని కౌన్సిల్లో ప్రకటించడంతో ఆ అంశాన్ని పాలకవర్గం ఆమోదించింది.

# మాజీ ప్రియుడిపై మహిళ హత్యాయత్నం

## - అప్పారావుపాళెంలో సంచలనం

**ఆత్మకూరు,(నెల్లూరు) మార్చి6,ప్రభాతవార్త:** తాజా ప్రియుడి మోజుతో మాజీ ప్రియుడిపై ఒక మహిళ హత్యాగావించిన సంఘటన బుధవారం నెల్లూరుజిల్లా ఆత్మకూరు మండలం అప్పారావుపాళెంలోచోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అప్పారావుపాళెంకు చెందిన వజ్రమ్మ భర్తకు దూరంగా ఉంటూ 9ఏళ్ళుగా బూదవాడకు చెందిన మస్తాన్‌రెడ్డి వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఇటీవల కొంత కాలంగా ఆమె తమస్వగ్రామానికి చెందిన మరో వ్యక్తితో వివాహేతర సంబంధం కుదుర్చుకొని మస్తాన్‌రెడ్డి నిర్లక్ష్యం చేయడంతో ఆయన తరచూ గొడవలకు దిగుతుండేవాడు. నాలుగు నెలల క్రితం వజ్రమ్మ ఇంటిపై మస్తాన్‌రెడ్డి పెట్రోలు పోసి నిప్పంటించగా ఆమె తప్పించుకుంది. మంగళవారం వజ్రమ్మ శ్రీనివాసులుకు ఫోన్ చేసి శివరాత్రి పండుగకు రావాలని కోరిందని దాంతో ఆయన ఇక్కడకు చేరుకోగా బుధవారం ఉదయం స్నానం చేసి వస్తే టిఫిన్ వడ్డిస్తానని చెప్పడంతో ఆయన బాత్‌రూములోకి వెళ్ళగానే వజ్రమ్మ వెలుపల గడియబిగించి లోపల కు పెట్రోలు చల్లి నిప్పంటించింది. మంటలు రేగడంతో మస్తాన్‌రెడ్డి కేకలు పెడుతూ బలవంతంగా తలుపులు పగులగొట్టుకొని వెలుపలకు వచ్చి కాపాడాలంటూ అక్కడే ఉన్న వజ్రమ్మ కుమార్తె నాగమణిని పట్టుకోవడంతో ఆమెకు కూడా మంటలు అంటుకొని గాయాలయ్యాయి. వెంటనే ఇరువురిని 108అంబులెన్స్‌లో ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నారు.

# యువతరం ఏకం కావాలి వైఎస్సార్సీకి చరమగీతం పాడాలి

## - శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్‌నాయుడు



విద్యార్థి సంఘర్షణ ఆమరణ దీక్షకు సంఘీభావం తెలియజేస్తున్న ఎంపి రామ్మోహన్‌నాయుడు

**అమరావతి, మార్చి6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ తీరుతో నష్టపోయిన ప్రతి యువకుడు తిరుగుబాటు చేయాల్సిన సమయం వచ్చిందని శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.. తమ హక్కుల సాధనకు యువతరం అంతా ఏకం కావాలని, వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపు నిచ్చారు.. రూ.2,750 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగశ్రావణ్ కిలారు విజయవాడలోని టిడిపి కృష్ణాజిల్లా కారా ్యలయంలో ఈనెల 3న ప్రారంభించిన విద్యార్థి సంఘర్షణ ఆమరణ దీక్ష బుధవారం నాటికి 4వ రోజుకుచేరుకుంది.. ఈ సందర్భంగా దీక్షా శిబిరానికి చేరుకున్న రామ్మోహన్‌నాయుడు, శ్రావణ్‌కు సంఘీభావం తెలిపారు.. రాష్ట్ర యువత , విద్యార్థుల కోసం చేస్తున్న దీక్షను అభినందించారు.. ఇంత జరుగుతున్నా, ప్రభుత్వం స్పందించకపోవటం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. పిల్లల ఫీజులు కట్టలేని వాళ్ల విద్యార్థుల భవిష్యత్‌ను ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు.. లక్షలాది మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవటంతో యువత ఆకాంక్షలను చిదిమేయటమేనని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు.. మార్చి 1న విద్యాదీవెన పథకం నిధుల విడుదలకు బటన్ నొక్కారని గుర్తుచేశారు..అయితే ఏ ఒక్కరి ఖాతాల్లో డబ్బులు జమకాలేదని అన్నరు.. శ్రావణ్ చేపట్టిన దీక్షను సూ ్ఫర్తిగా తీసుకుని , ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యువత, విద్యార్థులతో కలిసి అన్ని జిల్లాల్లో ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కోసం పోరాటం చేస్తామని అన్నారు.

# రైతులకు పారదర్శకంగా సాయం

## కరవు, తుఫానుతో నష్టపోయిన 11.56 లక్షల మంది రైతులకు రూ.1,294 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేసిన జగన్



**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులు ఎట్టి పరిస్థితుల్లోను నష్టపోకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఏపీ సీఎం జగన్ అన్నారు.ఎన్ని ఇబ్బందులైన ఎదుర్కొని రైతు ఆత్మవిశ్వాసం వ్యవసాయరంగంలో ముందడుగులు వేసేందుకు ప్రభుత్వం ఎంత వ్యయమైన చేస్తుందని స్పష్టం చేసారు.మన ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమన్నారు.అవినీతికి ,వివక్షకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా రైతులకు సహాయక కార్యక్రమాలను అందిస్తోందన్నారు .రైతులకు ప్రకృతి వైపరీత్యాల కారణంగా 2023- 24 ఖరీఫ్,రబీ సీజన్‌లో దెబ్బతిన్న పంటల నష్ట పరిహారాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రభుత్వం ఏ వ్యవసాయ సీజన్ నష్టం జరిగినా అదే సీజన్‌లో రైతులకు నష్ట పరిహారాన్ని తక్షణం అందించే దిశలో గత అయిదేళ్ళగా కార్యచరణను అమలు చేస్తుంది.అందులో భాగంనే ఇన్‌పుట్ సబ్సీడీ పంపిణీ కార్యక్రమాన్ని సీఎం జగన్ బుధవారం సాయంత్రం తన మజిలీ కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి 11.59లక్షల మంది రైతు ఖరీఫ్, రబీల్లో సీజన్‌లో నష్టపరిహారం రూ.1,294.58కోట్లును ప్రభుత్వం రైతులకు ఇన్‌పుట్ సబ్సీడిగా వారి ఖాతాల్లో డిబిటీ విధానంలో జమచేసారు.ఈ మొత్తానికిగాను భారీ నకలు చెక్కును ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముందు సీఎం జగన్ వర్చువల్‌గా వివిధ జిల్లాల కలెక్టర్లు,వ్యవసాయశాఖ ఉన్నత యంత్రాంగం.ప్రజా ప్రతినిధులతో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటనష్టపోయిన రైతులకు అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సీడీ అందిస్తోందని ఏపీ సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు.మొత్తం తమ ప్రభుత్వ 58 నెలల కాలంలో ఇన్‌పుట్ సబ్సీడి ద్వారా 22.85 లక్షల మంది రైతులకు రూ.1,976 కోట్లు ఇన్‌పుట్ సబ్సీడిని అందించినట్లు వివరించారు.తాజాగా 11.59 లక్షల మంది రైతులకు 2023-24 సీజన్‌లో కరువు,మిచాంగ్ తుఫానుతో దెబ్బతిన్న పంటలకుగాను నష్టపరిహారంగా రూ.1,294.58కోట్లు పెట్టుబడి రాయితీని అందించనున్నట్లు తెలిపారు.దీంతో మొత్తం 34.44లక్షల మంది రైతులకు రూ.3,271 కోట్లు పంటనష్ట పరిహారం అందించినట్లు అవుతుందని వివరించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ తరుణంలో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు కరువు భారీన పడ్డాయి.2023-24 రబీ సీజన్ ఆరంభంలో మిచౌంగ్ తుఫానుతో భారీగా కొన్ని జిల్లాల్లో పంట నష్టం జరిగింది.ఈ రెండు ప్రకృతి విపత్తుల కారణంగా 11.59లక్షల మంది రైతులకు ఆర్దికంగా తీరని నష్టం జరిగింది,వారికి ప్రభుత్వం ఆ తరుణంలోనే నష్టపరిహారం అందిస్తోంది. అధికారుల లెక్కలు నివేదికలను అనుసరించి ఇదే విషయాన్ని సీఎం జగన్ రైతులకు వివరిస్తూ ప్రకృతి వైపరీత్యాల వేళ పంటలు కోల్పోయిన రైతులకు గత ప్రభుత్వాలు నష్ట పరిహారం అందించడంలో తీవ్ర జాప్యం చేసాయన్నారు.తమ ప్రభుత్వం రైతుకు అదే సీజన్‌లో పంట నష్ట పరిహారం అందిస్తోందన్నారు.వర్షాభావంతో గత ఏడాది ఖరీఫ్‌లో 84,95 లక్షల ఎకాలకుగాను 63.46లక్షల ఎకరాల్లో పంటలు సాగు అయినట్లు గుర్తించామన్నారు.కేంద్రమార్గ దర్శకాలను అనుసరించి వర్షపాతం,పంట విస్తీర్ణం,ఉపగ్రహ ఆధారిత పంటల పరిస్థితి, జలప్రవాహం, భూగర్భజలాలు,జలాశయాల స్థాయిల ఆధారంగా ఏడు జిల్లాలో 103 మండలాలు కరువుబారిన పడినట్లు గుర్తించినట్లు తెలిపారు.బెట్ట పరిస్థితుల్లో 14,22,995.5 ఎకరాల్లో 33శాతం కన్నా ఎక్కువశాతం పంట నష్టపోయినట్లు గుర్తించారు.క్షేత్రస్థాయి పరిశీలన తరువాత 6.96లక్షల మంది రైతులకు రూ.847.22 కోట్లు పెట్టుబడి రాయితీ చెల్లించాలని లెక్క తేలినట్లు వివరించారు.మిచౌంగ్ తుఫాన్ వలన 22 జిల్లాల్లో 6,65,380 ఎకరాల్లో 33శాతం కన్నా ఎక్కువ శాతం దెబ్బతిన్నట్లు గుర్తించారు. 4.61లక్షల మంది రైతులకు రూ.442 .36 కోట్లు పెట్టుబడి రాయితీ చెల్లించాలని అంచనా వేసారు. 20,93,377 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న 11,59,126 మంది రైతులకు రూ.1,294.58 కోట్లు పరిహారం చెల్లించాలని లెక్క తేల్చారు.కేంద్రం నిర్ణయించిన దానికంటే ఎక్కువ సాయం అందించాలన్న లక్ష్యంతో గతంలో ఎన్నడులేని విధంగా పెట్టుబడి రాయితీని ప్రభుత్వం పెంచింది.వ్యవసాయ భూముల్లో మట్టి,ఇసుక మేటలు తొలిగించేందుకు గతంలో హెకార్టుకు రూ.12వేలు ఇవ్వగా దాన్ని రూ.18వేలు పెంచింది.దెబ్బతిన్న వర్షాధార పంటలకు హెక్టార్‌కు రూ.6800ల చొప్పున ఇస్తున్న పరిహారాన్ని రూ,8500లకు పెంచారు.నీటి పారుదల భూములైతే గతంలో రూ.13,500 చొప్పున చెల్లించిన పరిహారాన్ని రూ.17వేలకు పెంచారు.

# వైఎస్సార్సీకి మళ్లీ పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధం

## రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

**నెల్లూరు రూరల్,మార్చి6,ప్రభాతవార్త** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ పట్టం కట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.నెల్లూరు పర్యటనలో భాగంగా తన క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన రానున్న ఎన్నికల విజయ అవకాశాలపై పలు వ్యాఖ్యలు చేశారు.ప్రజలకు ఇచ్చిన 99శాతం హామీలను వైసీపీ సర్కార్ అమలు చేస్తుందన్నారు.ఎవరి హయంలో బాగా అభివృద్ధి జరిగిందో తెలుసని,అభివృద్ధిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్ధరహితమన్నారు. మరింత మెరుగైన పరిపాలన అందించేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని,సిద్ధం సభలో సీఎం మేనిఫెస్టో ప్రకటిస్తారన్నారు.మూడు సిద్ధం మహాసభలు చరిత్రలో నిలిచిపోయే శ్రేణులు హాజరైయ్యారని తెలిపారు.జగన్ ఆదేశం మేరకు నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా తఆను బరిలో దిగుతున్నారు.పార్లమెంట్ పరిధిలో 7అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులు ఖరారయ్యారు. పుట్టి పెరిగిన గడ్డపై పోటీ చేసి గెలిచి ప్రజలకు సేవ చేసేందుకు తాను సిద్ధమన్నారు.ప్రశాంత్ కిషోర్‌చెప్పిన మాటల్లో విశ్వసనీయత లేదని,ఆ మాటల వెనుక దురుద్దేశం ఉందన్నారు.విపిఆర్ తనకు మంచి మిత్రుడని,రాజకీయం వేరు,స్నేహం వేరని అభివర్ణించారు.జిల్లా పై తనకు పూర్తి అవగాహన ఉందని,రాజ్యసభ సభ్యునిగా ఉంటూ జిల్లాను అభివృద్ధి చేశానన్నారు.పార్టీకి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని,టికెట్ రాలేదని మంత్రి జయరాం టిడిపిలో చేరారన్నారు.ఆయన పదవికి రాజీనామా చేసి టిడిపి కండువా కప్పుకుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు.

# బిసిలకు డిక్లరేషన్ రాష్ట్రంలోనే చరిత్రాత్మకం

## రాష్ట్రాన్ని సిఎం జగన్ సామంతరాజులకు పంచారు..

## బిసిలకు న్యాయం టిడిపితోనే : ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మార్చి 6 ప్రభాతవార్త** తెదేపా అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లు గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా బిసిలకు డిక్లరేషన్ ప్రకటించడం రాష్ట్ర చరిత్రలోనే చారిత్రాత్మకమని ఎమ్మెల్సీ,సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బిసిలకు రాజ్యాధికారం ఇచ్చింది తెలుగుదేశం పార్టీయేనన్నారు. తెదేపా అధినేత చం ద్రబాబునాయుడు ప్రోత్సాహంతో బిసిలు తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాల్లో గొప్ప నేతలుగా ఎదిగారన్నారు. 2014-19మధ్య రాష్ట్రంలోని తొమ్మిది యూనివర్సిటీల్లో బిసి ఉపకులపతులను చంద్రబాబు నియమించారన్నారు. బిసిల సాధికారత గురించి మాట్లాడే సిఎం జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని పెద్దిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి అనే సామంత రాజులకు పంచేసి వారు దోచుకునేలా చేశారని విమర్శించారు. సొంత కులానికి చెందిన వారికే ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. అసలు బిసి మంత్రుల పేర్లు, ఫోటోలు ఎంతమందికి తెలుసని ప్రశ్నించారు. బిసి మంత్రుల ఫోటోలు కూడా పత్రికా ప్రకటనల్లో వేయని సిఎం జగన్‌రెడ్డి బిసిలకు తాము న్యాయం చేశామని మాట్లాడడం దారుణమన్నారు. మాచర్లలో బిసి అయిన చంద్రయ్యను, విద్యార్థి అయిన అమర్‌నాథ్ గౌడ్‌లను వైఎస్సార్సీ పాలనలో దారుణంగా హతమార్చారని పేర్కొన్నారు. ఏకంగా ఈ ఐదేళ్లలో ఐదువేలమంది బిసిలపై కేసులు నమోదు చేశారన్నారు. బిసిలకు న్యాయం జరిగేది తెలుగుదేశం పార్టీతోననేన్నారు. వచ్చే ఎన్నికల్లో తొంభైశాతం మంది బిసిలు తెదేపా, జనసేన కూటమికి సహకారం అందిస్తారన్నారు.ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ బిసి డిక్లరేషన్ ప్రకటనతో బిసిల్లో గతంలో లేని ఆత్మవిశ్వాసం, ధైర్యం ఏర్పడిందన్నారు. 50ఏళ్లకే బిసిలకు పెన్షన్ ప్రకటన గొప్ప విషయమన్నారు.బిసి కార్పొరేషన్లకు 1.50లక్షల కోట్లు ప్రకటించడం హర్షణీయమన్నారు. బిసిలకు ప్రత్యేక రక్షణ తెస్తామని ప్రకటించడం బిసిల పట్ల తెదేపాకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ సిఎం జగన్ బిసిలను పెంపుడు కుక్కలకంటే హీనంగా చూశారన్నారు. మున్ముందు వైఎస్సార్సీకి తాళాలు పడినట్లేనని, వైఎస్సార్సీ నేతలు ఓట్లు అడిగే స్థితి లేదన్నారు. సమావేశంలో రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు,గోపీనాథ్, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, నేతలు రాజ్‌కుమార్, సత్యేంద్రశేఖర్, డా॥ వెంకటేష్, కన్నన్, మంజు, మణి, ఆర్ఆర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వరునికి గణనాధుని పట్టువస్త్రాల సమర్పణ

**కాణిపాకం, మార్చి 6 ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా మహానంది శ్రీమహానందీశ్వర స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం తరపున స్వామి, అమ్మవార్లకు బుధవారం పట్టువస్త్రాలను సమర్పించారు. ప్రతిఏటా బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం దేవస్థానం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు కాణిపాకం ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, దంపతులు, ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు, మహానందికి చేరుకుని స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. పట్టువస్త్రాలను సమర్పించేందుకు శ్రీమహానంది దేవస్థానంకు చేరుకున్న వీరికి ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ మాజీ ఛైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు మంగళవాయిద్యాల నడుమ నూతన పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్ళి ఆలయంలో అందజేశారు. వాటిని స్వామి, అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహానంది దేవస్థానం ఏఈఓలు మధు, వెంకటేశ్వర్లు



కాణిపాకం దేవస్థానం తరపున పట్టు వస్త్రసాలను సమర్పించేందుకు మహానందిలో ఊరేగింపుగా తీసుకెళుతున్న ఆలయ ఛైర్మన్, ఈఓ,

కాణిపాకం ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్, పణిస్వామి, గణేష్ గురుకుల్, ఐరాల మండల వైకాపా కన్వీనర్ బుజ్జిరెడ్డిలతో పాటు వేదపండితులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## రాష్ట్ర మున్సిపల్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వర రావు డిమాండ్

**గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త** గూడూరులోని సిఐటియు కార్యాలయంలో గురువారం గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వర రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీ అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్, క్లాప్ డ్రైవర్లు, పర్మనెంట్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి పోరాటం కొనసాగిస్తున్నామని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని అలా చేయని పక్షంలో దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధమవుతామని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు 16 రోజులు పోరాటాలు చేసి రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి విజయం సాధించడం జరిగిందని, శానిటేషన్ విభాగంలో 36 వేల మందికి 15 వేల నుండి 21 వేలకి, 18500 నుండి 24500 రూపాయిలకు జీతాలు పెంచడం జరిగిందని, ఇది కార్మికుల పోరాట విజయం అని ఆయన తెలియజేసారు. ఎక్స్ గ్రేషియా సాధారణ విజయం అని ఆయన తెలియజేసారు. ఎక్స్‌గ్రేషియా సాధారణ మృతికి 2 లక్షల రూపాయిలు, ప్రమాద మృతికి 7 లక్షలు పెంచడం జరిగిందని, దహన సంస్కారాలకు 15000 రూపాయిలు నుండి 20 వేల రూపా యిలకు పెంచడం జరిగిం దని, ఇవి కాకుండా మొట్ట మొదటిసారిగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 సంవత్సరాలు దాటితే 75 వేల రూపాయిలు ఇచ్చేటువంటి సౌకర్యం కల్పించబడిందని, ఆపై బడి రిటైర్మెంట్ అయితే ఏడాదికి 2000 రూపాయిలు అదనంగా ఇచ్చే సౌకర్యాన్ని సాధించుకోవడం జరిగిందని ఆయన తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, గూడూరు సిపిఎం పట్టణ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, జిల్లా మున్సిపల్ అధ్యక్షులు జి. రాజుగోపాల్, కార్యదర్శి బి. గోపినాథ్, గూడూరు సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య కార్యదర్శి ఎస్. సురేష్, గూడూరు మున్సిపల్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు, బి. రమేష్, దార కోటేశ్వరరావు, శ్రామిక మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, బి. ప్రభావతి, ఎం. సంపూణమ్మ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఏపి మున్సిపల్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వర రావు

# విఆర్‌వోలు రాష్ట్రవ్యాప్తంగా అప్రమత్తంగా ఉండాలి

**విజయవాడ, మార్చి 6, ప్రభాత'వార్త' :** విఆర్‌ఓ పేరిట ఫోర్జరీ సంతకాలు చేసి ఆరు సెంట్ల భూమిని పెనుగొండ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ఉదంతం పట్ల రాష్ట్ర గ్రామ రెవెన్యూ సంఘం రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు వెంటనే స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా విఆర్‌ఓలందరూ అప్రమత్తంగా వుండాలని హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలంలో బట్ట ముగుటూరు గ్రామంలో జరిగిన ఈ ఉదంతంలో సదరు భూమిని కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. కబ్జా చేసిన స్థలంలో భవన నిర్మాణం జరుగుతుంటే స్థానికులు ఆభూమిపై ఫిర్యాదు చేయగా, విఆర్‌ఓ సర్టిఫికెట్ ఫోర్జరీ చేశారని తెలుసుకుని ఆగ్రామ రెవెన్యూ అధికారి పెనుమంట్ర మండల తహసీల్దార్, పెనుమంట్ర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఇంతవరకు పోలీసులు రాజకీయ వత్తిళ్ళతో కేసు నమోదు చేయలేదని, ఈ విషయంపై పెనుమంట్ర మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా రాష్ట్ర గ్రామ రెవెన్యూ సంఘం దృష్టికి తీసుకురావడంతో, దానిపై భూపతిరాజు వెంటనే ఫోర్జరీ చేసి కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీ అనంతబాబును బర్తరఫ్ చేయాలి

## - డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు సిబిఐకి అప్పగించాలి:సమతా సైనిక్‌దళ్ నేతలు

**విజయవాడ, మార్చి 6, ప్రభాత'వార్త' :** తనవద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుని దారుణంగా కొట్టి హత్య చేసిన వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబును వెంటనే బర్తరఫ్ చేసి కేసును సిబిఐకి అప్పగించాలని సమతా సైనిక్‌దళ్ నేతలు పాలేటి ఉమామహేశ్వరరావు, పిల్లి సురేంద్రబాబులు డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలోని తమ కార్యాలయంలో ఈ మేరకు మీడియాతో వారు మాట్లాడుతూ మే 19 2022 న హత్య ఉదంతం జరిగినప్పటికి వైసిపి ప్రభుత్వం సదరు ఎమ్మెల్సీ అనంతబాబుకు సహకరిస్తూ కేసులో ఉదాసీనంగా వ్యవహరించడంతో బెయిలు వచ్చిందని ఆరోపించారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బిసిలు అని చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సదరు ఎమ్మెల్సీ అనంతబాబుకు అండగా వున్నారంటూ ఆ నేతలు ఆరోపించారు. తమకు న్యాయం చేయడానికి దళిత సంఆలు, ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు మద్దతు కోసం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తో కలిపి సంయుక్తంగా ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తున్నామన్నారు.

# నిజం గెలవాలి-ఓటు అనే ఆయుధంతో గెలిపించాలి: నారా భువనేశ్వరి

**అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో** కళ్యాణదుర్గం నియోకవర్గంలో టిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం నిజం గెలవాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో నారా భువనేశ్వరి పర్యటనకు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కళ్యాణదుర్గం ప్రాంతంలో పర్యట నకు విచ్చేసిన నారా భువనేశ్వరికి మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు అక్రమ అరెస్టు తట్టుకోలేక గుండె ఆగిపోయిన కుటుంబాలను పరామరి ్శంచారు. ముందుగా క ళ్యాణదుర్గం మండలం, ఎం.కొండాపురం గ్రామంలో మృతి చెందిన కార్యకర్త నారాయణప్ప కుటుంబాన్ని పరామర్శించి, ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, మూడు లక్షల చెక్కు అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తరువాత ముద్దినాయనపల్లి గ్రామంలో మృతిచెందెఇన తలారి శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించారు.

# నారా లో కేష్ పుట్టపర్తికి రాక

**అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో** శంఖారావం కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌బాబుకు పుట్టపర్తి ఎయిర్‌పోర్టులో టిడిపి జిల్లా నేతలు స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి,

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ముగ్గురు పేసర్లతో ధర్మశాల టెస్ట్‌కు
# టీమిండియా రెడీ!



**ధర్మశాల:** ఇంగ్లండ్ భారత్ జట్లమధ్య జరగనున్న చివరి టెస్టుమ్యాచ్‌కోసం భారత జట్టు సిద్ధం అయింది. కర్ణాటక బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్ టెస్టుజట్టులోకి ఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది. తొలి టెస్టుతర్వాత కెఎల్‌రాహుల్ స్థానంలో రజత్‌పటిదార్‌ను జట్టులోకి తీసుకున్నారు. వరుసగా మూడు టెస్టుల్లో ఛాన్స్ వచ్చినా పాటిదార్ ఆకట్టుకోలేకపోయాడు. దీనితో ఆతడిని తప్పించి పడిక్కల్‌ను జట్టులోకి తీసుకుంటారన్న ప్రచారం జరుగుతోంది. చివరిటెస్టులో పడిక్కల్ ఆడితే ఈసిరీస్‌ద్వారా అరంగేట్రంచేసిన ఐదో భారతక్రికెట్ అవుతాడు. ఇప్పటికే రజత్ పాటిదార్, సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్‌జురేల్ ఆకాశ్‌దీప్ ఈ సిరీస్‌ద్వారా టీమిండియాలో అడుగుపెట్టారు. నాలుగో టెస్టులో బుమ్రాకు విశ్రాంతి కల్పించడంతో బెంగాల్‌పేసర్ ఈు చివరి టెస్టులో పక్కనపెట్టే అవకాశం ఉంద.ఇముగ్గురుపేసర్లతో ఆడాలనిచూస్తే మాత్రంక ఉల్దీప్ యాదవ్‌స్థానంలో బుమ్రా బరిలోకి వస్తాడు. సూపర్‌ఫామ్‌లో ఉన్న యశస్విజైస్వాల్ నాలుగు టెస్టుల్లో 93.57 సగటుతో 655 పరుగులుచేసాడు.కెప్టెన్ రోహిత్ చివరి టెస్టులోనూ ఓపెనర్లుగా బరిలోకి దిగడం ఖాయమే. హైదరాబాద్ టెస్టులో విఫలం అయినా విశాఖ టెస్టులో శతకంతో ఫామ్‌లోకి వచ్చిన శుభ్‌మన్‌గిల్ నాలుగో టెస్టు చివరివరకూ క్రీజ్‌లో ఉండి జట్టును గెలిపించాడు. ఈసిరీస్‌లో 48.85సగటుతో 342 పరుగులు చేసిన గిల్ చివరిటెస్టులోనూ మూడోస్థానంలో రావచ్చు. నాలుగోప్లేస్‌లో మాత్రం దేవ్‌దత్ పడిక్కల్ ఆడవచ్చని చెపుతున్నారు. రంజీట్రోఫీలో కర్ణాటక తరపున ఆరు ఇన్నింగ్స్‌లో 556 పరుగులుచేసాడు. ఐదో స్థానంలో సర్ఫరాజ్‌ఖాన్ బరిలోకి దిగుతాడు. ప్రస్తుత సిరీస్‌లో 217 పరుగులుచేయడంతోపాటు 17 వికెట్లుతీసిన రవీంద్రజడేజా ఆరోప్లేస్‌లో వస్తాడు. 8వ ప్లేస్‌లో రవిచంద్రన్ అశ్విన్, 9వ స్థానంలో కుల్దీప్‌యాదవ్ లేదా ఆకాశ్‌దీప్ పదో స్థానంలో మహ్మద్‌షిరాజ్, పదకొడో ప్లేస్‌లో బుమ్రాలు బరిలోకి వస్తారు. పేస్‌కు అనుకూలించే ధర్మసాల పిచ్‌పై బుమ్రా, సిరాజ్‌ల బౌలింగ్ ఇపుడు కీలకం.




## హెల్త్ ఎమర్జెన్సీవల్లనే
# అశ్విన్ ఇంటికి వచ్చాడు..
### -సతీమణి ప్రీతి వివరణ

**చెన్నై:** టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రాజ్‌కోట్ టెస్టుమధ్యలోనే ఇంటికి పోవడం వెనుక ఆయన తల్లి ఒక్కసారిగా అనారోగ్యం పాలుకావడమే. ఫ్యామిలీ ఎమర్జెన్సీయే ఆతడిని వెంటనే ఇంటికి రప్పించింది. వందో టెస్టు ఆడుతున్న క్రమంలో అశ్విన్ సతీమణి ప్రీతి తొలిసారి స్పందించారు. రాజ్‌కోట్ టెస్టు జరుగుతోందని, అశ్విన్ 500 వికెట్ల ఘనత సాధించాడని, కాసేపటికే మా పిల్లలు స్కూలునుంచి తిరిగి వచ్చారని, మేమంతా అశ్విన్‌కుఅ భినందనలు చెపుతూ కాల్‌చేస్తున్నవారికి సమాధానాలిస్తున్నామని, ఆసమయంలో మా అత్తయ్య ఒక్కసారిగా కుప్పకూలిపోయారని, వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లామని, ఆసమయంలో అశ్విన్‌కు వెంటనే చెప్పకూడదని భావించి ఛతేశ్వర్ పుజారాకు కాల్‌చేసి వివరించానని ప్రీతి చెప్పింది. పుజారా కుటుంబం మాకు గొప్పసాయం చేసింది. స్కానింగ్ రిపోర్టులుచూసాక అశ్విన్ తలివద్దనే ఉంటే బాగుంటుందని వైద్యులు చెప్పారని, వెంటనే అశ్విన్‌కు కాల్‌చేసామని వివరించింది. అశ్విన్ వెంటనే బయలుదేరేందుకు సాయంచేసిన కెప్టెన్ రోహిత్‌శర్మ, కోచ్ రాహుల్‌ద్రవిడ్, బిసిసిఐకి ధన్యవాదాలు ఆఇతడు ఇంటికి చేరుకోడానికి అన్ని ఏర్పాట్లుచేసారని, ఆరోజు రాత్రి పొద్దుపోయాక అశ్విన్ ఇంటికి వచ్చాడని ప్రీతి చెప్పింది. నేరుగా ఆసుపత్రికి చేరుకుని ఐసియులోని తల్లినిచూసాడని, భావోద్వేగానికి లోనయ్యాడనిఆతని భార్య వివరించింది. కోలుకున్న తర్వాత జట్టులో చేరాలని కోరామని, గేమ్‌ను మధ్యలోనే వదలడం ఆతడి వ్యక్తిత్వం కాదని, తన జట్టును గెలిపించలేకపోతే గిల్టీగా ఉంటాడని, అందువల్లనే వెంటనేమళ్లీ జట్టులో చేరాడని ప్రీతి వివరించారు.

## ముంబయిలో గల్లీక్రికెట్
# టోర్నీ షురూ!
### టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ నటుల చేతుల్లో టీమ్‌లు
### టెన్నిస్‌బాల్‌క్రికెట్ టి10కు భారీ పాపులారిటీ

**ముంబయి:** ఇండియన్‌స్ట్రీట్ ప్రీమియర్‌లీగ్ 2024 అరంగేట్ర సీజన్‌కు రంగం సిద్ధంచేసారు. టెన్నిస్ బాల్‌తో జరిగే ఈ టి10 క్రికెట్ లీగ్‌లో భారత స్టార్ హీరోలు భాగమయ్యారు. ఆరునుంచి 15వరకూ ఈ గల్లి క్రికెట్‌టోర్నీ జరుగుతుంది. మహారాష్ట్ర దాదోజి కొండదేవ్ స్టేడియంలో ఈసీజన్ మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం ఆరుజట్లు తలపడుతున్నాయి. మాజీ ముంబై, శ్రీనర్ కెవీర్, ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్, చెన్నై సింగమ్స్, బెంగళూరు స్ట్రైకర్స్, టైగర్స్ ఆఫ్ కోల్‌కత్తా జట్లు ఈటోర్నీటైటిల్ కోసం పోటీపడుతున్నాయి. ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్ ఝట్టును టాలివుడ్ స్టార్ రామ్‌చరణ్ కొనుగోలుచేసాడు.మాజీ ముంబై ఫ్రాంచైజీని అమితాబ్ బచ్చన్,చెన్నై సింగమ్స్‌ను సూర్యశివకుమార్, బెంగళూరుస్ట్రైకర్స్ హృతిక్‌రోషన్, టైగర్స్ ఆఫ్ కోల్‌కత్తా జట్టును సైఫ్ ఆలీఖాన్ కరీనా కపూర్‌లు కొనుగోలు చేసారు. టోర్నీకి మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి చీఫ్ మెంటార్‌గా ఉన్నారు. మాజీ క్రికెటర్లుప్రవీణ్ ఆమ్రే, జతిన్ పరాంజపేలు సెలక్షన్ కమిటీ సభ్యులుగా ఉన్నారు. తొలిమ్యాచ్‌లో శ్రీనగర్‌కెవీర్ వర్సెస్ మాజీ ముంబయి జట్లు తలపడుతున్నాయి. ఫాల్కన్‌రైజర్స్ హైదరాబాద్ శుక్రవారం బెంగళూరు స్ట్రైకర్స్‌తో తలపడుతుంది.



## జలపాతాల్లో ఇంగ్లిష్ క్రికెటర్ల జలకాలు!

**ధర్మశాల:** ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌కోసం భారత్‌లో ఉన్న ఇంగ్లండ్‌క్రికెట్ జట్టు చివరి టెస్టుమ్యాచ్‌కోసం ధర్మశాల చేరుకుంది. మ్యాచ్‌కుముందు లభించిన విరామ సమయాన్ని ఇంగ్లండ్‌క్రికెటర్లు వినియోగించుకుంటున్నారు. ప్రకృతి ఒడిలోసేద తీరుతూ విరామసమయం ఆస్వాదిస్తున్నారు. ఇంగ్లండ్ వెటరన్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ సహచర క్రికెటర్లతోకలిసి స్థానిక జలపాతంలో రీఫ్రెష్ అయ్యాడు. ఇక్కడి వాతావరణం వారికి బాగాకనెక్ట్ అయింది. హిమాచల్‌ప్రదేశ్ శీతల రాజధాని అయిన ధర్మశాల ఇంగ్లండ్ వాతావరణానికి చాలా దగ్గరగా ఉంటుంది. ఈ ప్రాంతంప్రకృతి సౌందర్యానికి పెట్టిందిపేరు. ఇక్కడ జలపాతాలు, ఎత్తయినమంచుకొండలు, భూతల స్వర్గాన్ని తలపిస్తాయి. అందుకే ఈప్రాంతానికి చేరినవెంటనే ఇంగ్లీష్‌క్రికెటర్లు జలపాతంలో జలకాలాడుతూ సేదతీరారు. ధర్మశాలపరిసరాల్లోని జలపాతాలు, ఎత్తయినమంచుకొండలు భూతల స్వర్గాన్ని తలపిస్తుంటాయి. అందుకేనేమో ఇంగ్లీషు క్రికెటర్లకు ఈప్రాంతం బాగా నచ్చేసింది.

## అక్షయ్ బౌలింగ్‌లో సిక్సర్ బాదిన క్రికెట్ దిగ్గజం సచిన్!

**ముంబయి:** లోకల్ ట్యాలెంట్‌ను వెలికితీసే లక్ష్యంతో ఆవిర్భవించిన ఇండియన్‌స్ట్రీట్ ప్రీమియర్ టి10 లీగ్ తొలిరోజు క్రికెట్, సినీరంగ దిగ్గజాల సమక్షంలో ప్రారంభం అయింది. లాంఛనంగాప్రారంభించేందుకు అక్షయ్‌కుమార్ వేసిన బౌలింగ్‌లో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ సిక్సర్ బాదేశాడు. తొలిరోజు టోర్నీకి సచిన్‌తోపాటు తమిళనటుడు సూర్య, అక్షయ్‌కుమార్, టాలీవుడ్ యువ నటుడు రామ్‌చరణ్‌లు పాల్గొన్నారు. టోర్నీ ప్రారంభానికి ముందు వీరందరితో ట్రిపుల్ ఆర్ సినిమాలోని నాటునాటు పాటకు స్టెప్పులు వేసారు. సచిన్ సారథ్యంలోని టీమ్ మాస్టర్స్ ఎలివెన్ జట్టు అక్షయ్‌కుమార్ నేతృత్వంలోని టీమ్ ఖిలాడీతో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్‌లో సచిన్ అమిర్‌హుసేన్ అనే దివ్యాంగ క్రికెటర్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించాడు. అక్షయ్‌కుమార్‌వేసిన తొలి ఓవర్‌లోనే సచిన్ భారీ సిక్సర్ బాదాడు.



# పాకిస్థాన్ క్రికెటర్ల ఫిట్‌నెస్‌కు ఆర్మీశిక్షణ
### సిక్సర్లకోసం పిసిబి చీఫ్ పాట్లు



**కరాచి:** పాకిస్థాన్‌క్రికెటర్లు ఫిట్‌నెస్ పరంగా ఇతరవిదేశీ క్రికెటర్లకు సరితూగడంలేదని పాకిస్తాన్‌క్రికెట్‌బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. పిఎస్‌ఎల్ సీజన్‌ముగిసిన వెంటనే జాతీయజట్టు సభ్యులందరికీ పాక్ సైన్యంలో శిక్షణ ఇప్పించాలని నిర్ణయించింది. సైన్యంలో శిక్షణతో ఆటగాళ్ల ఫిట్‌నెస్ మెరుగుపడు తుందని భావిస్తోంది. విదేశా ఆటగాళ్ల తరహాలో పాకిస్థాన్ ఆటగాళ్లు ఫిట్‌గా లేకపోవడం, తరచూ గాయాలబారిన పడుతుండటం సిక్సర్లు కొట్టలేకపోవడంతో పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ఈనిర్ణయం తీసుకుంది. విదేశీ ఆటగాళ్లలా ఫిట్‌గా ఉండాలంటే పిక్‌క్రికెటర్లకు ఆర్మీ శిక్షణ అవసరమని పిసిబి భావిస్తోంది. ఇదే సమాచారం క్రికెటర్లు చెప్పామని పీసీబీ ఛైర్మన్ మొహిసిన్ నక్వీ తెలిపారు. పిఎస్‌ఎల్‌ముగిసిన వెంటనే పాకిస్థాన్ ఆర్మీతో పదిరోజుల శిక్షణశిబిరం ఉంటుందన్నారు. ఆటగాళ్లు సిక్స్‌లు బాదడంలో ఇబ్బంది పడుతుండటంతో ఈనిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లాహోర్‌లో తానుచూసిన కొన్ని మ్యాచ్‌ల్లో పాకిస్థాన్ బ్యాటర్లు ఎవరూ కూడా సిక్స్‌లు కొట్టలేకపోయారు. బంతిని స్టాండ్స్‌లోకి పంపించలేకపోయారు. విదేశీక్రికెటర్లు సులువుగా సిక్సర్లు బాదేస్తున్నారని, పిఎస్‌ఎల్‌ముగిసిన వెంటనే న్యూజిలాండ్, ఐర్లాండ్, ఇంగ్లండ్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లున్నాయని, జూన్‌లో టి20 ప్రపంచకప్ ఉందని, ఫిట్‌నెస్ శిబిరం నిర్వహించేందుకు తగినంత సమయం కూడా లేదని నక్వీ అన్నారు. కాకుల్‌మిలిటరీ అకాడమీలో మార్చి 25నుంచి ఏప్రిల్ 8వరకూ ఆర్మీ శిక్షణశిబిరం నిర్వహిస్తామని పాక్‌సైనిక అధికారులు క్రికెటర్లకు సాయం అందిస్తారన్నారు. విదేశీ టీమ్స్ అనుసరించే ఫిట్‌నెస్‌ప్రమాణాలు పాటించాలని,యోయోటెస్ట్‌తో ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను తరచూ చెక్‌చేయాలనిసూచనలు అందుతున్నాయి.





**MARUTI SUZUKI AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9848074447. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9100776888. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **MITHRA AUTO:** CALL: 8297174444. **SANTOSH:** CALL: 9209094999. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Terms & Conditions apply. Offers applicable on selected models. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14